PRAJASAKTI Regd.No. 15795/68
సిటీ
ప్రజాశక్తి
ప్రతి అక్షరం ప్రజల పక్షం
Published from Vijayawada, Visakhapatnam, Kurnool, Tirupathi, Rajahmundry, Srikakulam, Ongole and Ananthapuramu
సంపుటి : 42 సంచిక : 172 | విజయవాడ, మంగళవారం 24 జనవరి 2023 | 10 + 8 పేజీలు వెల : 5.50
Vol No | Vijayawada, Tuesday 24 January 2023 | Rs

తక్షణమే కౌలు చెల్లించండి
- సిఆర్‌డిఎ ప్రధాన కార్యాలయం వద్ద రాజధాని దళితులు, పేదల ధర్నా

లోపలి పేజీలో..

నావికాదళంలోకి ఐఎన్‌ఎస్ వగీర్

లోపలి పేజీలో..

సమానత్వం కోసం పోరాటం

క్యూబా సంఘీభావ సభలో అలైదా గువేరా • మార్మోగిన అమెరికా సామ్రాజ్యవాద వ్యతిరేక నినాదాలు

సభలో ప్రసంగిస్తున్న డాక్టర్ అలైదా గువేరా, వేదికపై ఆమె కుమార్తె ఎస్తిఫినా, వివిధ పార్టీల నాయకులు

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

నిరంతరం పోరాటం చేయడం ద్వారానే సమానత్వాన్ని సాధించుకోగలమని ప్రపంచ విప్లవ యోధుడు చే గువేరా కుమార్తె డాక్టర్ అలైదా గువేరా అన్నారు. సోమవారం సాయంత్రం విజయవాడ ఎంబివికెలో జరిగిన క్యూబా సంఘీభావ సభలో కుమార్తె ఎస్తిఫినా గువేరాతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమెకు ఘనస్వాగతం లభించింది. నగర ప్రముఖులు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు అలైదా, ఎస్తిఫినాలను సత్కరించారు. సంఘీభావ సభ నిర్వహణ కమిటీ కన్వీనర్ బుడ్డిగ జమిందార్ వక్తలను వేదిక మీదకు ఆహ్వానించగా మరో కన్వీనర్ సుంకర రాజేంద్రప్రసాద్ అధ్యక్షత వహించారు.

సభలో సిపిఎం, సిపిఐ, రాష్ట్ర కార్యదర్శులు, సిపిఐఎంఎల్ న్యూడెమొక్రసీ, ఎంసిపిఐ, ఎస్‌యుసిఐసి, ఆర్‌ఎస్‌పి, ఫార్వార్డ్‌బ్లాక్, సిపిఐఎంఎల్, కాంగ్రెస్, టిడిపి, వైసిపి నాయకులు హాజరయ్యారు. సభకు వచ్చిన ప్రతినిధులందరూ లేచి నిలబడి అలైదా, ఎస్తిఫినాలను గౌరవించారు. సభ ఆసాంతం వక్తలు మాట్లాడుతున్నంతసేపు అమెరికా సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా నినాదాలు మారుమోగాయి.

ఈ సందర్భంగా అలైదా గువేరా మాట్లాడుతూ పోరాటం ద్వారానే అన్ని రకాల వివక్షలను, అసమానతలను అధిగమించగలమని చెప్పారు. పోరాటం ద్వారానే ప్రజల మధ్య సంఘీభావం కూడా వస్తుందని, ఒకరి కోసం మరొకరు పనిచేస్తారని చెప్పారు.తాను వివిధ దేశాల్లో తిరిగే సమయాల్లో అనేక విషయాలు తెలుసుకున్నానని చెప్పారు. పిల్లల వైద్యురాలిగా అంగోలాలో పనిచేసే సమయంలో అక్కడ పిల్లలు లక్షల సంఖ్యలో చనిపోయేవారని, దాన్ని చూడలేకపోయానని పేర్కొన్నారు. క్యూబాలో ఒక్క మరణం జరగాలంటే అనారోగ్యపరమైన, లేదా ప్రమాదం కారణంగా ఉండాలనీ, కానీ అంగోలాలో ఏ కారణం లేకుండానే పిల్లలు చనిపోవడం కలిచివేసిందని తెలిపారు. అక్కడ జరుగుతున్న పరిస్థితులను అర్థం చేసుకోడం ద్వారా సంఘీభావ అవసరాన్ని తెలుసుకున్నానని చెప్పారు. అలాగే యుద్ధాల వల్ల ప్రజల

మిగతా 2లో

టీ షర్టులో... జెండాల్లో కాదు

చే గువేరా పట్ల ఇక్కడి ప్రజల్లో ఉన్న ఆదరణను తాను గుర్తించానని చెప్పారు. తన తన తండ్రి ఫొటోలను, మాటలను టీషర్టుల మీద, జెండాల మీద ముద్రించడాన్ని గమనించానని చెప్పారు. అది మాత్రమే చాలదని, చే చూపిన మార్గాన్ని ఆచరించడమే ఆయనకు నిజమైన నివాళని చెప్పారు. ఈ సందర్భంగా ' నా మరణం తరువాత నా గురించి ఏడవవద్దు... నేను చేసిన దాన్ని మీరు చేయండి. చేస్తూనే ఉండండి, అప్పుడు నేను ఎప్పుడూ జీవిస్తూనే ఉంటాను' అన్న అర్జెంటీనా పాటను ఆమె పాడారు. అలా చేయడం ద్వారానే చేగువేరా ప్రజల్లో నిలిచిపోతారని తెలిపారు. సౌభ్రాతృత్వం కోసం ఒకరికి చేయి అందించి కలిసికట్టుగా పోరాడాలని కోరారు. విప్లవం గురించి నిరంతరం మాట్లాటం ద్వారానే అది అమలు చేయగలమని తెలిపారు.

సిపిఎస్ కోసం కేంద్రం ఒత్తిడి

- రాష్ట్రానికి కేంద్రం లేఖ

ప్రజాశక్తి ప్రత్యేక ప్రతినిధి - అమరావతి

ఒకవైపు రాష్ట్రంలో సిపిఎస్ రద్దుకు ఉద్యమం జరుగుతుంటే... మరోవైపు దాని అమలుకోసం కేంద్ర ప్రభుత్వం ఒత్తిడి చేస్తోంది. దీనిలో భాగంగా ఈ పథకంలో ఉన్న ఉద్యోగుల వివరాలను సేకరిస్తోంది. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వానికి కేంద్రం నుండి లేఖఅందింది. నిర్దిష్ట ప్రొఫార్మాను జత చేసి అందుకు అనుగుణంగా వివరాలు అందించాలని నిర్దేశించింది. ఈ పథకానికి సంబంధించి కేంద్రానికి రాష్ట్రం ఇచ్చిన వాటా నిధుల వివరాలు సమర్పించాలని కోరింది. అలాగే పథకం పరిధిలో ఎంత మంది ఉద్యోగులు ఉన్నారు, వారి వివరాలు ఏమిటన్నది కూడా ఇవ్వాలని పేర్కొంది. అలాగే ఈ పథకంలో పరిధిలో కొనసాగుతూ పదవీ విరమణ చేసిన ఉద్యోగుల వివరాలు, వారిలో పింఛను పొందుతున్న వారి వివరాలు కూడా సమర్పించాలని కేంద్రం కోరింది. ఈ వివరాలను వీలయినంత త్వరగా అందించాలని లేఖలో పేర్కొంది.

ఎల్‌డిఎఫ్‌తో ప్రగతి... సాధికారత

- కేరళ బడ్జెట్ సమావేశాలు ప్రారంభం
- విధాన ప్రసంగం చేసిన గవర్నర్ మహ్మద్

లోపలి పేజీలో..

మే 15 నుంచి ఎంసెట్

- సెట్ల తాత్కాలిక షెడ్యూల్ విడుదల

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

ఇంజనీరింగ్, అగ్రికల్చర్, ఫార్మా కోర్సుల్లో ప్రవేశాలకు నిర్వహించే ఉమ్మడి ప్రవేశ పరీక్ష ఇఎపిసెట్(ఎంసెట్)-2023 మే 15వ తేదీ నుంచి జరగనుంది. ఇఎపిసెట్‌తో పాటు పలు ఉమ్మడి ప్రవేశ పరీక్ష(సెట్)ల తాత్కాలిక షెడ్యూల్‌ను ఉన్నత విద్యామండలి సోమవారం వెల్లడించింది. ఈ పరీక్షను ఇంజనీరింగ్ విభాగం విద్యార్థులకు మే 15 నుంచి 22వ తేదీ వరకు నిర్వహిస్తామని మండలి కార్యదర్శి నజీర్ అహ్మద్ ఒక ప్రకటనలో తెలిపారు. బైపిసి విభాగం విద్యార్థులకు మే 23 నుంచి 25వ తేది వరకు నిర్వహించనున్నారు. డిప్లొమా, డిగ్రీ విద్యార్థులు బిటెక్, బి ఫార్మాసి కోర్సుల్లో ప్రవేశం పొందేందుకు నిర్వహించే ఈసెట్‌ను మే 5వ తేదీ, పిజిఇసెట్ మే 28 నుంచి 30 వరకు జరుగనుంది. ఎంబిఎ, ఎంసిఎ కోర్సుల ప్రవేశాలకు నిర్వహించే ఐసెట్ మే 25, 26 తేదీల్లో జరగనుంది. లా విభాగం కోర్సులకు నిర్వహించే లాసెట్, బిఇడి కోర్సుల ప్రవేశాలకు నిర్వహించే ఎడ్‌సెట్‌ను మే20న నిర్వహించనున్నారు. పిజి కోర్సుల ప్రవేశాలకు సంబంధించిన పిజిసెట్‌ను జూన్ 6 నుంచి 10వ తేది వరకు జరగనుంది. పిహెచ్‌డి ప్రవేశానికి నిర్వహించే ఆర్‌సెట్‌ను జూన్ 12 నుంచి 14వ తేది వరకు నిర్వహిస్తారు. ఫిజికల్ ఎడ్యుకేషన్ కోర్సులకు సంబంధించిన పిఇసెట్, ఆర్ట్ అండ్ డిజైనింగ్ కోర్సుల ప్రవేశాలకు సంబంధించిన ఎడిసెట్ తేదీలను ప్రకటించాల్సి ఉంది.

సిఐడి చీఫ్ సునీల్‌కుమార్ బదిలీ

- కొత్త చీఫ్ నడిగట్టు సంజయ్

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

రాష్ట్ర సిఐడి చీఫ్ పివి సునీల్‌కుమార్‌ను ప్రభుత్వం బదిలీ చేసింది. రాష్ట్ర కొత్త సిఐడి చీఫ్‌గా నడిగట్టు సంజయ్‌ను నియమిస్తూ రాష్ట్ర ప్రభుత్వ ప్రధానకార్యదర్శి డాక్టర్ కెఎస్ జవహర్‌రెడ్డి సోమవారం నాడు ఉత్తర్వులు జారీ చేశారు. 1996 బ్యాచ్‌కు చెందిన నడిగట్టు సంజయ్ ప్రస్తుతం ఎపి స్టేట్ డిజాస్టర్ రెస్పాన్స్ అండ్ ఫైర్ సర్వీసెస్‌కు డెరక్టర్ జనరల్‌గా వున్నారు. సిఐడి నుండి బదిలీ అయిన పివి సునీల్ కుమార్‌ను జిఎడిలో రిపోర్ట్ చేయాలని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. అధికార పార్టీకి అనుకూలంగా వుంటూ విపక్షాల పట్ల కక్షపూరితంగా వ్యవహరిస్తున్నారని సునీల్‌పై ఆరోపణలున్నాయి. ఆయనపై వివిధ కోర్టుల్లో కొన్ని ప్రైవేట్ కేసులు కూడా విచారణలో ఉన్నాయి. సునీల్‌కు ఇటీవలే డైరక్టర్ జనరల్ హోదా కల్పించిన ప్రభుత్వం ఇంతలోనే వున్నఫలంగా బదిలీ చేయడంతో చర్చనీయాంశమైంది.

ఉద్యోగ భద్రత కల్పించాల్సిందే

- కనీస వేతనాలు అమలు చేయాలి
- 108 ఉద్యోగుల నిరసన దీక్షలు

లోపలి పేజీలో..

ఫిర్యాదు వచ్చిన 60 రోజుల్లో మరమ్మతులు

- రోడ్లపై సమీక్షలో సిఎం జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశం

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

రాష్ట్రంలో పట్టణ ప్రాంతాలు, నగరాల్లో రోడ్లు దెబ్బతిన్నాయని ప్రజల నుండి ఫిర్యాదు వస్తే 60 రోజుల్లో మరమ్మతులు చేయాలని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశించారు. క్యాంపు కార్యాలయంలో సోమవారం నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడుతూ కొత్త రోడ్ల నిర్మాణంలో ఎక్కడా రాజీ పడవద్దని చెప్పారు. ఈ సందర్భంగా రోడ్ల రిపేర్లకు ఉద్దేశించిన ఎపిసిఎం ఎంఎస్ యాప్‌ను సిఎం ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ స్థానిక ప్రజా ప్రతినిధులు, పౌరులు ఎవరైనా ఈ యాప్ ద్వారా రోడ్ల గురించి ఫిర్యాదు చేయవచ్చన్నారు. యాప్ పనితీరు, అందులో వస్తున్న ఫిర్యాదుల పరిష్కారంపై నిరంతరం సమీక్ష, పర్యవేక్షణ వుండాలన్నారు. రోడ్ల మరమ్మతులపై అధికారులంతా ప్రత్యేక దష్టిపెట్టాలని, కేవలం మరమ్మతుల మీదేకాదు నాణ్యత మీదా ప్రత్యేక దష్టి సారించాలన్నారు. రోడ్ల రిపేర్ పనులు దీర్ఘకాలం వుండేలా టెక్నాలజీ సాయం తీసుకోవాలని సూచించారు.కొత్త రోడ్లు కనీసం ఏడేళ్లైనా పాడవ్వకుండా ఉండేలా చూసుకోవాలన్నారు. కొత్త రోడ్లకు సంబంధించి నియోజకవర్గాన్ని ఒక యూనిట్‌గా తీసుకుని ముందు ప్రధానమైన రోడ్లన్నింటినీ పూర్తిచేయాలని అన్నారు. ఉభయ గోదావరి జిల్లాలతో పాటు కృష్ణా, గుంటూరు జిల్లాల్లో నేల స్వభావం రీత్యా రోడ్లు త్వరగా పాడైపోతున్నాయని ఇలాంటి చోట్ల ఫుల్ డెప్త్ రిక్లమేషన్ (ఎఫ్‌డిఆర్) టెక్నాలజీని వాడితే ప్రయోజనం ఉంటుందని అధికారులు ప్రతిపాదించగా ముఖ్యమంత్రి గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. మొదటి దశలో వేయి కిలోమీటర్ల మేర ఎఫ్‌డిఆర్ టెక్నాలజీతో రోడ్ల నిర్మాణం చేపట్టాలని ఆదేశించారు. వచ్చే జూన్, జులైకల్లా ఈ పద్ధతిలో నిర్దేశించుకున్న రోడ్లు వేయాలని, అలాగే అసంపూర్తిగా ఉన్న బ్రిడ్జిలను కూడా పూర్తిచేయాలన్నారు. ఈ సమావేశంలో ఉపముఖ్యమంత్రులు బూడి ముత్యాల నాయుడు, పీడిక రాజన్న దొర, ఆర్‌అండ్‌బి శాఖ మంత్రి దాడిశెట్టి రాజా, మున్సిపల్ శాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరి వై శ్రీలక్ష్మి, పంచాయతీ రాజ్ శాఖ ముఖ్యకార్యదర్శి గోపాలకృష్ణ ద్వివేది, రవాణాశాఖ కార్యదర్శి ప్రద్యుమ్న తదితరులు పాల్గొన్నారు.

జిఓ1 విచారణ నేటికి వాయిదా

- స్టే కొనసాగింపునకు నిరాకరణ

ప్రజాశక్తి - అమరావతి

సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు హైకోర్టు చీఫ్ జస్టిస్ నేతృత్వంలోని ద్విసభ్య ధర్మాసనం ముందు జిఒ నెంబర్ ఒకటిపై ప్రారంభమైన విచారణ మంగళవారానికి వాయిదా పడింది. జిఒ నెం. 1 అమలుపై వేకేషన్ బెంచ్ సోమవారం వరకు స్టే ఇచ్చిన సంగతి తెలిసిందే. దీనిని పొడిగించాలన్న పిటిషనర్ విజ్ఞప్తిని చీఫ్‌జస్టిస్ నేతృత్వంలోని ధర్మాసనం తిరస్కరించింది. దీంతో మంగళవారం నుండి రాష్ట్ర వ్యాప్తంగా రహదారులపై సభలు, ప్రదర్శనలను నిషేధిస్తూ రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన ఉత్తర్వులు అమలులోకి రానున్నాయి. సిజె విచారణ చేయాల్సిన ప్రజాహిత వాజ్యాన్ని వెకేషన్ కోర్టు జడ్జిలు విచారణ చేయడాన్ని కూడా ధర్మాసనం తప్పు పట్టింది. ఈ సందర్భంగా వెకేషన్ బెంచ్ నుద్దేశించి చీఫ్ జస్టిస్ పలు వ్యాఖ్యలు చేశారు. ఈ కేసును సెలవుల్లో తీసుకోవాల్సిన అత్యవసరం ఏముందని, ఈ నాలుగైదు రోజుల్లో పిటిషనర్ ఏమైనా ధర్నాలు చేశారా అని ప్రశ్నించారు. లంచ్‌మోషన్‌తో దాఖలైన ఈ కేసును స్వీకరించడం ద్వారా వెకేషన్ బెంచ్ తన పరిధి దాటి వ్యవహరించిందన్నారు. ఈ పద్ధతి అనుమతిస్తే ప్రతి వేకేషన్ బెంచ్ డీ ఫ్యాక్టో చీఫ్ జస్టిస్ బెంచ్ మాదిరి వ్యవహరిస్తాయన్నారు. అదే జరిగితే హైకోర్టు ప్రతిష్ట ఏం కావాలన్నారు. ప్రజా రక్షణకు సంబంధించి ప్రభుత్వానిదే పూర్తి అధికారం అంటూ సుప్రీంకోర్టు చెప్పిన విషయాన్ని హైకోర్టు సిజె గుర్తు చేశారు. ఈ సందర్భంగా పిటిషనర్ తరపు న్యాయవాది సుప్రీంకోర్టు సీనియర్ అడ్వకేట్ రాజు రామచంద్రన్ ప్రజల ప్రాథమిక హక్కులను భంగం కలిగించేలా జిఓనెం. 1 ఉందని ధర్మాసనం దృష్టికి తీసుకువచ్చారు. ఇటువంటి సందర్భాల్లో వివిధ ప్రజాసంఘాలు, రాజకీయ పార్టీలు ప్రాథమిక హక్కుల పరిరక్షణ కోసం కోర్టును ఆశ్రయించడం అత్యంత సహజమని చెప్పారు. పౌరుల హక్కులకు భంగం కలిగినప్పుడు విచారణ చేసే విస్తృతాధికారం వేకేషన్‌కోర్టుకు ఉందన్నారు. ప్రభుత్వం తరపున వాదించిన అడ్వకేట్ జనరల్ ఎస్. శ్రీరామ్ పిటిషన్‌ను అత్యవసరంగా వేకేషన్ బెంచ్ ముందుకు తేవడాన్ని వ్యతిరేకించినట్లు తెలిపారు. సరైన కారణం లేకుండా చీఫ్ జస్టిస్ రూపొందించిన రోస్టర్‌ను మార్చడం సుప్రీంకోర్టు నియమావళికి విరుద్ధమైనప్పటికీ వెకేషన్ బెంచ్ ఆ పని చేసిందన్నారు. కందుకూరు, గుంటూరుల్లో ప్రతిపక్ష నేత నిర్వహించిన సభల్లో తొక్కిసలాట జరిగి అమాయకుల ప్రాణాలు పోయాయని, అటువంటి ఘటనలు జరగకుండా చూడాలనే జిఓ జారీ చేసినట్లు చెప్పారు. జిఓ 1ని సవాల్ చేస్తూ తెలుగుదేశంపార్టీ, బిజెపి, కాంగ్రెస్‌లు వేసిన ఇంప్లీడ్ పిటిషన్‌లను కూడా ధర్మాసనం మంగళవారం విచారించనుంది.

తిరుమలలో యాంటీ డ్రోన్ టెక్నాలజీ

- టిటిడి ఇఒ ధర్మారెడ్డి

ప్రజాశక్తి- తిరుమల

చిన్నపాటి మైక్రో డ్రోన్లను తక్షణమే గుర్తించి వాటిని పనిచేయకుండా చేసే నేవల్ యాంటీ డ్రోన్ సిస్టం (ఎన్‌ఎడిఎస్)ను తిరుమలలో త్వరలో ఏర్పాటు చేయనున్నట్టు టిటిడి ఇఒ ఎవి.ధర్మారెడ్డి తెలిపారు. తిరుమల అన్నమయ్య భవనంలో మీడియాతో సోమవారం ఆయన మాట్లాడుతూ యాంటీ డ్రోన్ సిస్టం కొనుగోలుపై భారత్ ఎలక్ట్రానిక్స్ లిమిటెడ్ (భెల్)తో చర్చలు కొనసాగుతున్నాయని చెప్పారు. భక్తులు డిపాజిట్ చేసిన లగేజిని సురక్షితంగా భద్రపరిచి తిరిగి అప్పగించేందుకు విమానాశ్రయాల తరహాలో స్టేట్ ఆఫ్ ఆర్ట్ వ్యవస్థను ప్రవేశపెట్టనున్నామని తెలిపారు. ఇందుకోసం ఆర్‌ఎఫ్‌ఐడి ట్యాగులు వినియోగిస్తామని, ప్రత్యేకంగా సాఫ్ట్‌వేర్ రూపొందిస్తున్నామని చెప్పారు. ఈ ఏడాది ఏప్రిల్ చివరి నాటికి ఈ వ్యవస్థ అమల్లోకి రానుందని తెలిపారు. టాటా సంస్థ అందించిన రూ.150 కోట్ల విరాళంతో తిరుమలలో ప్రపంచ స్థాయి మ్యూజియం ఏర్పాటు డిసెంబర్ నాటికి పూర్తి చేస్తామని చెప్పారు.

విజయవాడలోని ఎంబివికెలో జరిగిన క్యూబా సంఘీభావ సభలో వామపక్షాలు, ప్రజాసంఘాల నాయకులతో కలిసి అభివాదం చేస్తున్న చే కుమార్తె అలైదా గువేరా, మనుమరాలు ఎస్తిఫినా గువేరా

అలైదా గువేరా, ఎస్తిఫినా గువేరాకు జ్ఞాపిక అందజేస్తున్న ఆహ్వాన కమిటీ నాయకులు సుంకర రాజేంద్రప్రసాద్, వై వెంకటేశ్వరరావు, బుడ్డిగ జమీందార్, కెఎస్ లక్ష్మణరావు

సమానత్వం కోసం పోరాటం

మొదటి పేజీ తరువాయి

జీవితాన్ని కోల్పోతున్నారని, ప్రజలు కలిసి కట్టుగా జీవించడం అనేది తగ్గిపోయిందని వివరించారు. ప్రతి దేశంలోనూ ప్రజారోగ్యం, విద్య కోసం నిరంతరం పోరాడాలని కోరారు. ప్రజల అవసరాలు ఏమిటో నిరంతరం తెలుసుకుంటూ ఉండాలని, నేను అనే పదాన్ని మర్చిపోయి మేము అనే పదాన్ని వాడటం మొదలుపెట్టాలని సూచించారు. దీనిల్ల ప్రజల మధ్య దూరం తగ్గిపోయి గౌరవం పెరుగుతుందని పేర్కొన్నారు. తాను నికరాగువా, ఈక్వెడార్‌లో పనిచేసే సమయంలో అక్కడి ప్రజలు పుస్తకాల్లో లేని అనేక విషయాలు నేర్పించారని తెలిపారు. నిరంతరం ప్రజలు చెప్పేది వినాలని, ప్రతి మనిషి ప్రతి ఒక్కరికీ ఏదోఒకటి నేర్పించగలరని తెలిపారు. మత విశ్వాసా ఆధారంగా ప్రజలను ఎప్పుడూ చూడకూడదని పేర్కొన్నారు. భారతదేశ ప్రజల నుండి విశేష ప్రేమ ఆదరణ, గౌరవం లభించిందని, ఇది తన తండ్రి వల్ల వచ్చిందని మరువలేనని వివరించారు.

మొక్కవోని ధైర్యంతో ముందుకు వెళుతున్న క్యూబా

సభావేదికపై అలైదా, ఎస్తిఫినాతో అరుణ్ కుమార్

క్యూబా సంఘీభావ కమిటీ జాతీయ నాయకులు ఆర్.అరుణ్‌కుమార్ మాట్లాడుతూ అమెరికా సామ్రాజ్యవాద కింద నిలిగిపోతున్న క్యూబా ప్రజలు సోషలిజం స్ఫూర్తితో మొక్కవోని ధైర్యంగా ముందుకు వెళుతున్నారని తెలిపారు . అక్కడి ప్రజలు ఆరోగ్యంగా బతుకుతున్నారని, ఉచిత విద్య అందిస్తోందని చెప్పారు. కష్టానికి ప్రతిఫలం అందించే దేశంగా నేడు ప్రపంచంలో నిలిచిందని, కరోనా సమయంలోనూ వేలమంది వైద్యులను ప్రపంచదేశాలకు పంపించిందని చెప్పారు, ఆర్థిక అవసరాలను తీర్చేందుకు ప్రజలు ఏమి కావాలో తెలుసుకునేందుకు 1.13 కోట్ల మంది ఉన్న దేశంలో 83 లక్షలమంది ప్రజల అభిప్రాయం తీసుకున్నారని, అంతకంటే ప్రజాస్వామ్యం ఏముంటుందని ప్రశ్నించారు. అతిపెద్ద ప్రజాస్వామ్య దేశమని చెప్పుకునే భారతదేశంలో ఒక్క చట్టం కూడా ప్రజలను అడిగి చేయలేదని, వద్దంటున్నా నూతన ఆర్థిక విధానాలు, నూతన విద్యావిధానం, కార్మికచట్టాలు, రైతాంగ వ్యతిరేక చట్టాలు చేశారని పేర్కొన్నారు.

పోరాటంలో ప్రపంచానికి స్ఫూర్తి క్యూబా

సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు మాట్లాడుతూ 1991లో సోవియట్ యూనియన్ కుప్పకూలిపోయిందని, ఆ సమయంలో క్యూబా అధ్యక్షుడు ఫైడల్ కాస్ట్రో మాట్లాడుతూ చావనైనా చస్తాంగానీ, సోషలిజాన్ని వదులుకోమని శపథం చేశారని, ఇప్పటికీ ఆ దేశ ప్రజలు స్ఫూర్తి దాయకంగా నిలబడ్డారని వివరించారు. క్యూబా విప్లవ పోరాట తరువాత చేగువేరా తొలిసారి ఇండియాను సందర్శించారని వివరించారు. అప్పటి ప్రధాని నెహ్రూ ఆయనకు స్వాగతం పలికారన్నారు. క్యాస్ట్రో కలిసి చేపట్టిన అలీనోద్యమం ప్రపంచంలోనే భారతదేశం ఒక శక్తిగా రూపొందించేందుకు ఉపయోగపడిందని తెలిపారు. . విశాఖ ఉక్కును సోవియట్ సాయంతో నిర్మించారని తెలిపారు. ఆనాడే సామ్రాజ్యవాద తొత్తులుగా మారిన నేటి ప్రభుత్వాలు వాటిని అమ్మేస్తున్నారని తెలిపారు. సోషలిజం సాయంతోనే మనదేశం ఆర్థికంగా నిలదొక్కుకుందని చెప్పారు. ఐక్యరాజ్యసమితిలోనూ క్యూబాపై ఆంక్షలు విధించే సమయంలో ప్రపంచదేశాల నుండి వ్యతిరేకత వచ్చినా అమెరికా సిగ్గులేకుండా ఆంక్షలు విధించిందని మండిపడ్డారు. ఆయిల్ దిగుమతి విషయంలో అమెరికా ఆంక్షలు పెడుతోందని వివరించారు. చైనా స్నేహంగా సరుకులు ఎగుమతి చేస్తుంటే దాన్ని కూడా అడ్డుకునే ప్రయత్నం చేస్తోందని వివరించారు. ఈ నేపథ్యంలో సంఘీభావం తెలపడం ద్వారా సోషలిస్టు వ్యవస్థలను నిలబెట్టుకునే ప్రయత్నం చేయాలని కోరారు.

ప్రపంచ మానవులు సుఖంగా ఉండాలని కోరుకున్నారు

సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె రామకృష్ణ మాట్లాడుతూ సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా జరిగిన పోరాటంలో చేగువేరా అమరజీవి అయ్యారన్నారు. ప్రపంచ మానవుడు సుఖంగా ఉండాలని కోరుకున్నారని, అందువల్లే ఆయనను ప్రపంచ ప్రజలు గుర్తుపెట్టుకున్నారని తెలిపారు. ఆరు దశాబ్దాలుగా ఒక్క అడుగు వెనక్కు వేయకుండా ధైర్యంగా నిలబడి క్యూబా ప్రజలు పోరాడుతున్నారని వివరించారు. క్యాస్ట్రోను చంపాలని వందలసార్లు ప్రయత్నించిందని, ఆయినా ధైర్యంగా అమెరికాను ఎదిరించిన దేశంగా నిలిచిందని తెలిపారు.

క్యూబాలో నిజమైన స్వతంత్రం

వైసిపి నాయకులు పి.గౌతంరెడ్డి మాట్లాడుతూ అర్ధరాత్రి మహిళ స్వేచ్ఛగా తిరగ గలిగితే నిజమైన స్వాతంత్ర్యం అన్నారని, అది క్యూబాలో అమలు జరుగుతోందని తెలిపారు. ఇప్పటికీ పాశ్చాత్యదేశాల ఆర్థిక విధానాలను అక్కడకు రానీయరని పేర్కొన్నారు.

విప్లవానికి ప్రతీక చేగువేరా

తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి గురజాల మాల్యాద్రి మాట్లాడుతూ విప్లవ పోరాటం అనంతరం చేగువేరా అన్ని పదవులను త్యజించి కాంగో పోరాటంలో పాల్గొన్నారని, బొలీవియాలో సిఐఏ ప్రతినిధులు హత్య చేశారని తెలిపారు. వారి తనయ అలైదా గువేరా విప్లవానికి చిహ్నంగా నిలిచారని తెలిపారు.

ఆయన జీవితం స్ఫూర్తిదాయకం

పిసిసి అధ్యక్షులు గిడుగు రుద్రరాజు మాట్లాడుతూ విప్లవ పోరాటంలో వైద్యుడు భరితెత్తిన చేగువేరా జీవితం ఎంతో స్ఫూర్తి దాయకమన్నారు. పోరాట నాయకుడిగా, వైద్యుడిగా, ప్రజాప్రతినిధిగా ఈ శతాబ్దంలోనే బలమైన ముద్రవేశారని ఆయన స్ఫూర్తితో పనిచేయాలని కోరారు.

అంతర్జాతీయ పోరాట చిహ్నం

సభకు అధ్యక్షత వహించిన క్యూబా సంఘీభావ సభ కన్వీనర్ సుంకర రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ ప్రపంచంలో అత్యంత ప్రమాదకరమైన అమెరికాను ధైర్యంగా ఎదుర్కొని నిలబడింది క్యూబా అన్నారు. అంతర్జాతీయంగా పోరాటాల చిహ్నం చేగువేరా అన్నారు. న్యూడెమొక్రసీ నాయకులు ప్రసాదు మాట్లాడుతూ విప్లవ పోరాటం అనంతరం క్యూబాలో సోషలిజం నిర్మాణానికి క్యాస్ట్రో పనిచేస్తే ప్రపంచ సోషలిజం కోసం చేగువేరా వెళ్లారని తెలిపారు. ఎమ్మెల్సీ కె.ఎస్.లక్ష్మణరావు మాట్లాడుతూ క్యూబా ప్రజలకు ప్రపంచదేశాల నుండి పెద్దఎత్తున సంఘీభావం వస్తోందని తెలిపారు. ప్రపంచీకరణ ప్రారంభమైన తరువాత ఇప్పుడు ఎక్కువమంది సోషలిజం వైపు చూస్తున్నారని తెలిపారు. సిపిఐఎంఎల్ లిబరేషన్ నాయకులు మూర్తి, న్యూడెమొక్రసీ నాయకులు రామకృష్ణ, ఆర్ఎస్‌పి నాయకులు జానకిరామయ్య, సిపిఐఎంఎల్ నాయకులు జాస్తి కిషోర్‌బాబు, ఎస్‌యుసిఐ నాయకులు అమర్‌నాథ్, ఎంసిపిఐ నాయకులు ఖాదర్‌భాషా, సుందరరామరాజు మాట్లాడుతూ చేగువేరా చనిపోయి 50 సంవత్సరాలు దాటిపోతున్నా ఆయన పోరాట స్ఫూర్తి ఇప్పటికీ కొనసాగుతోందని తెలిపారు. రమాదేవి, వనజ, దుర్గాభవాని మాట్లాడారు. క్యూబా సంఘీభావ సభ నిర్వాహణ కమిటీ నాయకులు వై.వెంకటేశ్వరరావు వందన సమర్పణ చేశారు. సభలో నాగార్జున యూనివర్శిటీ ఆచార్యులు అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

గన్నవరం విమానశ్రయంలో అలైదా గువేరాకు, ఎస్తిఫినా గువేరాకు స్వాగతం పలుకుతున్న వి శ్రీనివాసరావు, ఎమ్మెల్సీ లక్ష్మణరావు, బుడ్డిగ జమీందార్

డివైఎఫ్ఐ కేలండర్‌ను, ఎస్ఎఫ్ఐ డైరీని ఆవిష్కరిస్తున్న అలైదా, ఎస్తిఫినా

మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి

- ఎస్తిఫినా గువేరా

ప్రజాశక్తి- విజయవాడ అర్బన్

క్యూబాలో అందరికీ సమాన హక్కులకు అవకాశం ఉంటుందని, ముఖ్యంగా మహిళలు అన్ని రంగాల్లో రాణిస్తున్నారని చే గువేరా మనమరాలు ఎస్తిఫినా గువేరా తెలిపారు. విజయవాడ ఎంబి విజ్ఞాన కేంద్రంలో జరిగిన క్యూబా సంఘీభావం సభలో పాల్గొనేందుకు చేగువేరా కుమార్తె అలైదా గువేరా, మనుమరాలు ఎస్తిఫినా గువేరా సోమవారం ఇక్కడికి వచ్చారు. ఈ సందర్భంగా విజయవాడ లబ్బీపేటలోని శ్రీ దుర్గా మల్లేశ్వర సిద్ధార్థ మహిళా కళాశాలలో ఏర్పాటు చేసిన సదస్సులో ఎస్తిఫినా గువేరా మాట్లాడుతూ మహిళలు ఒకే రంగానికే పరిమితం కాకుండా సాంకేతిక విద్యా రంగం, నిర్మాణ రంగంపాటు ఎన్నో క్లిష్టమైన రంగాల్లోనూ విజయం సాధిస్తున్నారని తెలిపారు. ప్రతి మహిళా తన హక్కులను తెలుసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. చిన్ననాటి నుండి మన హక్కుల కోసం ఎలా పోరాడాలో నేర్చుకోవాలని సూచించారు. అలైదా గువేరా మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాల్లో రాణిస్తున్నారని, అయినా నేటికీ కొన్ని ప్రాంతాల్లో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. వాటిని అధిగమించడానికి కృషి చేయాలన్నారు. అంతకుముందు పలువురు విద్యార్థినుల ప్రశ్నలకు వారు సమాధానాలిచ్చారు. ఈ కార్యక్రమానికి కళాశాల డైరెక్టర్ డాక్టర్ టి.విజయలక్ష్మి అధ్యక్షత వహించారు. కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కల్పన, ఉమెన్ ఎంపవర్‌మెంట్ సెల్ కన్వీనర్ ఎస్.సుధావాణి, ఐద్వా నాయకులు కె.స్వరూపరాణి, సేఫ్ ఆర్గనైజేషన్ అధ్యక్షులు జి.జ్యోత్స్న, మహిళా సమాఖ్య రాష్ట్ర నాయకులు అక్కినేని వనజ, దుర్గాంబ తదితరులు పాల్గొన్నారు.

సిద్ధార్థ మహిళా కళాశాలలో జరిగిన సదస్సులో ప్రసంగిస్తున్న ఎస్తిఫినా గువేరా, వేదికపై అలైదా గువేరా, నిర్వాహకులు

స్థానిక సంస్థల హక్కులను పరిరక్షించుకోవాలి

- అఖిలపక్ష పార్టీల రౌండ్‌టేబుల్ సమావేశం

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

రాష్ట్రంలో జిల్లా పరిషత్‌లు, మండల పరిషత్‌లో, పంచాయతీలకు నిధులను ఇవ్వకుండా రాష్ట్ర ప్రభుత్వం వ్యవహరిస్తున్న తీరుపై కేంద్ర ప్రభుత్వానికి ఫిర్యాదు చేయాలని అఖిలపక్ష పార్టీల రౌండ్‌టేబుల్ సమావేశం పేర్కొంది. స్థానిక సంస్థల హక్కులను కాపాడుకునేందుకు రాజకీయాలకు అతీతంగా ఏకం కావాలని తెలిపింది. సోమవారం విజయవాడలోని బాలోత్సవ్ భవన్‌లో ఆంధ్రప్రదేశ్ పంచాయతీరాజ్ ఛాంబర్ అధ్యక్షులు వైవిబి రాజేంద్రప్రసాద్, రాష్ట్ర సర్పంచుల సంఘం అధ్యక్షులు వానపల్లి లక్ష్మి ముత్యాలరావు అధ్యక్షతన సర్పంచ్‌లు మరియు గ్రామాల సమస్యలపై రౌండ్ టేబుల్ సమావేశం జరిగింది.

రాష్ట్రంలో 14, 15వ ఆర్థిక సంఘం ద్వారా 12918 గ్రామాలకు వచ్చిన నిధులను సర్పంచ్‌ల ఖాతాల్లో జమ చేయాలని, గ్రామ సచివాలయాలను సర్పంచ్‌ల నిర్వహణలోకి తీసుకోవాలని, సర్పంచ్‌లకు, ఎంపిటిసిలకు రూ.15 వేలు, ఎంపిపి, జడ్‌పిటిసిలకు రూ.30 వేల చొప్పున గౌరవవేతనం ఇవ్వాలని, పాత పద్ధతిలో ఉపాధి హామీ నిధులను సర్పంచ్‌లకు ఇవ్వాలని, మూడున్నరేళ్లుగా వున్న బకాయిలను చెల్లించాలని రౌండ్ టేబుల్ ఈ సమావేశం తీర్మానించింది. ఈ సమావేశంలో టిడిపి పొలిట్‌బ్యూరో సభ్యులు వర్ల రామయ్య, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె రామకృష్ణ, జై భీమ్ పార్టీ నాయకులు జడ శ్రావణ్‌కుమార్, బిజెపి రాష్ట్ర అధ్యక్షులు సోమువీర్రాజు, జనసేన నాయకులు బండ్రెడ్డి రాము తదితరులు మాట్లాడారు.

బిజెపితో వేదిక పంచుకోం : సిపిఎం

విధులు, నిధులు లేక నిర్వీర్యమవుతున్న స్థానిక సంస్థలను రాజ్యాంగ బద్ధంగా బలపర్చాలని సర్పంచ్‌లు సాగిస్తున్న ఆందోళన న్యాయబద్ధమైందని, దీనికి పూర్తి మద్దతునిస్తున్నామని సిపిఎం రాష్ట్ర కమిటీ తెలిపింది. ఈ మేరకు సర్పంచుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు వై.వి.బి.రాజేంద్రప్రసాదుకు పార్టీ రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు సోమవారం లేఖ రాశారు. రాష్ట్ర సర్పంచుల సంఘం సదస్సుకు హాజరు కాలేకపోతున్నందుకు విచారిస్తున్నట్లు తెలిపారు. రాష్ట్రానికి ద్రోహం చేసి, స్థానిక సంస్థల అధికారాలను హరిస్తున్న బిజెపితో వేదిక పంచుకోవడం తమకు సాధ్యం కాదని తెలిపారు. తక్షణం స్థానిక సంస్థలకు నిధులు విడుదల చేయాలని సిపిఎం తరుపున డిమాండ్ చేశారు. సదస్సు జయప్రదం కావాలని ఆకాంక్షించారు. ఆందోళనకు సంఘీభావం తెలిపారు.

ఉత్తర కోస్తాలో గోధుమ పిండి పంపిణీ

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

రాష్ట్ర వ్యాప్తంగా త్వరలోనే సబ్సిడీ ధరతో రేషన్ దుకాణాల ద్వారా బియ్యంకార్డు లబ్దిదారులకు గోధుమ పిండి అందజేయనున్నట్లు పౌరసరఫరాల శాఖ కమిషనరు అరుణ్‌కుమార్ తెలిపారు. ఈ మేరకు సోమవారం ఒక ప్రకటన విడుదల చేశారు. పైలట్ ప్రాజెక్టుగా ఉత్తర కోస్తాలోని 16 మునిసిపాలిటీల పరిధిలో ఫిబ్రవరి నుంచి గోధుమ పిండి సరఫరా చేయనున్నట్లు తెలిపారు. కిలో రూ.16 రాయితీ ధరతో కార్డుకు రెండు కిలోలు చొప్పున పంపిణీ చేస్తామన్నారు. దీనిద్వారా 7 లక్షల బియ్యం కార్డు దారులకు లబ్ధి చేకూరుతుందని, ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని ఆయన కోరారు. రాష్ట్ర వ్యాప్తంగా మిగిలిన జిల్లాల్లోనూ త్వరలోనే గోధుమ పిండి పంపిణీకి ఏర్పాట్లు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. పైలట్ ప్రాజెక్టులో భాగంగా పంపిణీ చేసే పురపాలక సంస్థలు ఇవే : విజయనగరం జిల్లాలోని విజయనగరం, బొబ్బిలి, నెలిమర్ల, రాజాం, మన్యం జిల్లాలో పార్వతీపురం, పాలకొండ, సాలూరు, అనకాపల్లి జిల్లాలో అనకాపల్లి, నర్సీపట్నం, యలమంచిలి, విశాఖపట్నం జిల్లాలో భీమినిపట్నం, సర్కిల్-1, సర్కిల్-2, సర్కిల్-3, శ్రీకాకుళం జిల్లాలో ఆముదాలవలస, ఇచ్ఛాపురం, పలాస, శ్రీకాకుళం మునిసిపాలిటీలు ఉన్నాయి.

త్వరలో జయహో ముస్లిం సభ : సజ్జల

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

రాష్ట్రంలో ముస్లిం మైనార్టీలకు రిజర్వేషన్లు ఇవ్వడంతో పాటు వారి సంక్షేమం కోసం వైఎస్ రాజశేఖర్‌రెడ్డి ఎంతో కృషి చేశారని ఆదే స్ఫూర్తితో ఇపుడు జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం కూడా మైనార్టీల అభివృద్ధికి అత్యధిక ప్రాధాన్యతను ఇస్తోందని రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డి అన్నారు. త్వరలో వైసిపి ఆధ్వర్యంలో భారీగా జయహో ముస్లిం సభను నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు. సోమవారం తాడేపల్లిలోని వైసిపి కేంద్ర కార్యాలయంలో ముస్లిం మైనార్టీ ప్రజాప్రతినిధులు, ముఖ్య నాయకులతో సజ్జల సమావేశమయ్యారు. సామాజికంగా, రాజకీయంగా, ఆర్థికంగా ముస్లిం మైనార్టీల కోసం చేపట్టిన కార్యక్రమాలను వివరించేందుకు త్వరలో జయహో ముస్లిం సభను భారీగా నిర్వహించాల్సిందిగా ముఖ్యమంత్రి జగన్ సూచించారని ఆయన తెలిపారు. రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి అంజాద్ భాషా మాట్లాడుతూ జగన్ ప్రభుత్వం ముస్లింల కోసం రూ.20 వేల కోట్లను ఖర్చు చేసిందని తెలిపారు. నలుగిరికి ఎమ్మెల్యేగా, మరో నలుగురికి ఎమ్మెల్సీలుగా అవకాశం కల్పించారన్నారు. టిడిపి మైనార్టీలను పూర్తిగా విస్మరించిందని విమర్శించారు. ఈ సమావేశంలో వైసిపి కేంద్ర కార్యాలయ కార్యదర్శి లేళ్ల అప్పిరెడ్డి, ఎమ్మెల్యేలు హఫీజ్‌ఖాన్, ఎమ్మెల్సీలు ఇక్బాల్ హుస్సేన్, ఇషాక్‌భాషా పాల్గొన్నారు.

यूनियन बैंक ऑफ़ इंडिया Union Bank of India — Andhra — Corporation

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

ఋణ వసూలు శాఖ (79170), 4వ అంతస్థు, ఆంధ్రా బ్యాంక్ బిల్డింగ్, ఆర్.ఆర్.అప్పారావు వీధి, విజయవాడ, ఆంధ్రప్రదేశ్-520001. ఇ-మెయిల్ : arb.vijayawada@unionbankofindia.bank

ఇ-వేలం అమ్మకం ప్రకటన (స్థిరాస్తుల అమ్మకం కొరకు)

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్సు 2002లోని రూల్ 8(6) తో చదువబడే సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 ప్రకారం స్థిరాస్తుల అమ్మకం కొరకు ఈ వేలం అమ్మకం నోటీసు

ఇందుమూలముగా "ఋణగ్రహీత(లు) / హామీదారు(లు)"లకు మరియు ప్రత్యేకంగా సాధారణ ప్రజానీకానికి నోటీసు జారీచేస్తూ తెలియజేయునది ఏమనగా, సెక్యూర్డు క్రెడిటార్ తనఖాలో / ఛార్జీలో ఉన్న దిగువ తెలిపిన స్థిరాస్తులు **యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా,** (సెక్యూర్డ్ క్రెడిటార్) అధీకృత అధికారిచే స్వాధీనం తీసుకొనబడి వాటిని **"ఎక్కడ ఉన్నది అలాగే" "ఏది ఉంటే అది & అక్కడ ఏది ఉన్నా అలాగే"** పద్ధతిలో వెబ్‌సైట్ **www.mstcecommerce.com** ద్వారా **యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, ఋణ వసూలు శాఖ, విజయవాడ,** సెక్యూర్డ్ క్రెడిటార్ కి (ప్రస్తుతం ఈ దిగువ తెలిపిన ఖాతా ఋణ వసూలు శాఖ, విజయవాడ వారికి బదిలీ చేయబడినది) చెల్లించవలసిన బకాయి సొమ్ము దిగువ తెలిపిన మొత్తము + వడ్డీ & ఇతర ఖర్చులతో సహా దిగువ తెలిపిన ఋణగ్రహీతలు & హామీదారుల నుండి రాబట్టుకొనుటకు **తేది.09-02-2023** న ఆన్‌లైన్ ఈ-వేలం ద్వారా అమ్మకం చేయుటకు నిర్ణయించినారు. ధరావత్తు & రిజర్వు ధర దిగువ తెలుపబడినవి.

1) **ఋణగ్రహీత, సహ-ఋణగ్రహీత మరియు హామీదారు పేరు మరియు చిరునామా : 1) మెస్సర్స్ ఆంధ్రా కాటన్ ట్రేడర్స్, ప్రొప్రయిటర్‌గా ప్రాతినిధ్యం వహిస్తున్న వారు శ్రీమతి చిలుకూరి దాక్షాయమ్మ, భర్త : శ్రీనివాస రావు,** డి.నెం.4-4-173/1, 7వ లైన్, 2వ క్రాస్ రోడ్డు, చంద్రమౌళినగర్, గుంటూరు-522007. **హామీదారు : 2. శ్రీమతి అన్నే హేమ సుధారాణి, భర్త : ఎ.నరేంద్రకుమార్,** ఫ్లాటు నెం.501, ఎమ్‌జీ మానోర్, డి.నెం.63 కొరిటేపాడు, వార్డు నెం.11, 5వ లైన్, 2వ క్రాస్ రోడ్డు, సదాశివ నగర్, విద్యానగర్ 3వ లైన్ / 10 లైన్, ఎక్స్‌టెన్షన్ గుంటూరు-522007. **3. శ్రీ సిహెచ్ శ్రీనివాస రావు,** డి.నెం.4-4-173/1, 7వ లేన్, 2వ క్రాస్ రోడ్డు, చంద్రమౌళినగర్, గుంటూరు-522007.
బకాయి మొత్తం : తేది.30.06.2022 నాటికి రూ.2,21,08,811/- (అక్షరాల రెండు కోట్ల ఇరవై ఒక్క లక్షల ఎనిమిది వేల ఎనిమిది వందల పదకొండు రూపాయలు మాత్రమే) + ఒప్పంద రేటు ప్రకారం తదుపరి వడ్డీతో పాటు ఇతర ఖర్చులు **యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా** వారికి చెల్లించాల్సి ఉంది.
స్థిరాస్తుల యొక్క సంక్షిప్త వివరములు : గుంటూరు, విద్యానగర్, సదాశివ నగర్, 3వ లేన్/10వ లేన్ కొనసాగింపు, వార్డు నెం.11, 5వ లేన్, 2వ క్రాస్ రోడ్, కొరిటిపాడు యొక్క డి.నెం.63, ఎమ్‌జీ మానోర్, రెసిడెన్షియల్ ఫ్లాట్ నెం.501, 5వ ఫ్లోర్ యావత్తు ఆస్తి నకు **హద్దులు : తూర్పు** : గ్రౌండ్ యొక్క ఓపెన్ ఏరియా, **పడమర** : కామన్ లిఫ్ట్ మరియు ఈ ఫ్లాట్ కి మరియు ఫ్లాట్ నెం.502 మధ్య గల ఓపెన్ టు స్కై. **ఉత్తరం** : ఈ ఫ్లాట్‌కి మరియు ఫ్లాట్ నెం.503కి మధ్యగల కామన్ కారిడార్, **దక్షిణం** : మైదానానికి ఆనుకుని ఉన్న రోడ్డులో బహిరంగ ప్రదేశం.
రిజర్వు ధర : రూ.94,00,000/- ధరావత్తు : రూ.9,40,000/- బిడ్ పెంపుదల మొత్తం : రూ.20,000/-

2) **ఋణగ్రహీత, సహ-ఋణగ్రహీత మరియు హామీదారు పేరు మరియు చిరునామా : 1) శ్రీ మాలెంపాటి రత్నగిరి,** ఫ్లాట్ నెం.113, వెంకటాద్రి బ్లాక్, స్వామిజీ అపార్ట్‌మెంట్, 6/2 చంద్రమౌళి నగర్, గుంటూరు జిల్లా-522007. **2) శ్రీ యెండ్లూరి బ్రమ్మేశ్వర రావు, తండ్రి : వీరయ్య,** డి.నెం.2-203, లింగం గుంట్ల, పెదకూరపాడు, గుంటూరు-522402.
బకాయి మొత్తం : తేది.11.03.2022 నాటికి రూ.37,22,166/- (అక్షరాల ముప్పై ఏడు లక్షల ఇరవై రెండు వేల నూట పదహారు రూపాయలు మాత్రమే) + ఒప్పంద రేటు ప్రకారం తదుపరి వడ్డీతో పాటు ఇతర ఖర్చులు **యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా** వారికి చెల్లించాల్సి ఉంది.
స్థిరాస్తుల యొక్క సంక్షిప్త వివరములు : గుంటూరు జిల్లా-522307, తెనాలి మండలం, నందివెలుగు గ్రామం, గుంటూరు రోడ్డు, పెట్రోల్ బంక్ ప్రక్కన, డి.నెం.-11/3 వద్ద రాధా రెసిడెన్సి అపార్ట్‌మెంట్ నందు 54.60 చ.గ.లు అవిభాజ్యపు వాటా భూమితో మూడవ అంతస్థులోని 1100 చ.అ.లు ప్లింత్ ఏరియా (కామన్ ఏరియాతో కలిపి), గల రెసిడెన్షియల్ ఫ్లాట్ నెం.405 నకు **హద్దులు: మొత్తం స్థలమునకు హద్దులు : తూర్పు** : కట్టా గాంగాధర తిలక్ గారికి చెందిన ఆస్థి, **పడమర** : అరిశెట్టి వెంకటరావు గారికి చెందిన ఆస్థి, **ఉత్తరం** : అరిశెట్టి రాధారాణి గారి మిగిలిన ఆస్థి (భూమి యజమాని), **దక్షిణం** : హనుమాన్ పాలెం రోడ్డు.
ఫ్లాటునకు హద్దులు : తూర్పు : కామన్ కారిడార్, **పడమర** : ఓపెన్ టు స్కై, **ఉత్తరం** : ఓపెన్ టు స్కై, **దక్షిణం** : ఓపెన్ టు స్కై.
రిజర్వు ధర : రూ.34,14,000/- ధరావత్తు రూ.3,41,400/- బిడ్ పెంపుదల మొత్తం : రూ.10,000/-

3) **ఋణగ్రహీత, సహ-ఋణగ్రహీత మరియు హామీదారు పేరు మరియు చిరునామా : 1) మెస్సర్స్ మిత్రా సీడ్స్, ప్రొప్రైటర్ : ఎమ్. నరసింహారావు, కేరాఫ్ : కె.ఎస్.ఆర్ సీడ్స్,** డి.నెం.3-29-7/31, ఎన్.టి.ఆర్ స్టేడియం వెనుక, మెయిన్ రోడ్, కృష్ణా నగర్, గుంటూరు-522006. **2) శ్రీ మోదేపల్లి నరసింహా రావు, తండ్రి : ఎమ్. అచ్చయ్య (ప్రొప్రైటర్),** డి.నెం.9-96, ఎన్ఆర్ఐ హాస్పటల్ దగ్గర, పెద పరిమి గ్రామం, తాళ్ళూరు మండలం, తాడికొండ, గుంటూరు-522236. **హామీదారు : 3. శ్రీమతి వేలమ అరుణ, భర్త : వి.వి. నరసింహారావు,** నెం.బి-101, నాగార్జున పార్క్ స్క్వేర్, ఉమా మహేశ్వరి కాలనీ, పట్టాభిపురం, గుంటూరు-522006. **4.శ్రీ కె. శ్రీనివాస రావు, తండ్రి : కె. చినరాజా రావు, చిరునామా** : ఫ్లాట్ నెం.401, ఎస్‌విఆర్ మైసోనిట్టె, 1/2వ లేన్, చంద్రమౌళి నగర్, గుంటూరు-522007. **5. శ్రీమతి కె. శివ కుమారి, భర్త : కె. శ్రీనివాస రావు,** ఫ్లాట్ నెం.401, ఎస్‌విఆర్ మైసోనిట్టె, 1/2వ లేన్, చంద్రమౌళి నగర్, గుంటూరు-522007. **6. మెస్సర్స్ కెవిఎస్ఆర్ సీడ్స్, ప్రాతినిధ్యం వహిస్తున్న మేనేజింగ్ పార్టనర్ : శ్రీ కొండవీటి శ్రీనివాస రావు, తండ్రి : చినరాజా రావు,** డి.నెం.3-29-7/31, ఎన్‌టిఆర్ స్టేడియం వెనుక, మెయిన్ రోడ్, కృష్ణా నగర్, గుంటూరు-522006.
బకాయి మొత్తం : తేది.30.09.2021 నాటికి రూ.9,16,39,946.15/- (అక్షరాల తొమ్మిది కోట్ల పదహారు లక్షల ముప్పై తొమ్మిది వేల తొమ్మిది వందల నలభై ఆరు రూపాయల పదిహేను పైసలు మాత్రమే) + ఒప్పంద రేటు ప్రకారం తదుపరి వడ్డీతో పాటు ఇతర ఖర్చులు **యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా** వారికి చెల్లించాల్సి ఉంది.
స్థిరాస్తుల యొక్క సంక్షిప్త వివరములు : 1) (గుంటూరు, నాజ్ సెంటర్ దగ్గర) గుంటూరు జిల్లా, నాజ్ సెంటర్, రాజాగారి తోట మెయిన్ రోడ్డు, టి.యస్.నెం.649, వార్డు నెం.11, డి.నెం.11-4-168 (క్రొత్త డోర్ నెం.48-5-233) వద్ద గల కమర్షియల్ ఆస్థి అయిన భూమి మరియు భవనము. స్థలము విస్తీర్ణం : 52.6 చ.గ.లు (రోడ్డు వెడల్పు ఏరియా తరువాత వాస్తవంగా ఉన్న విస్తీర్ణం 52.60- 14.81 = 37.79 చ.గ.లు) మెస్సర్స్ కెయస్ఆర్ సీడ్స్ (మేనేజింగ్ పార్టనర్‌గా ప్రాతినిధ్యం వహిస్తున్నవారు శ్రీ కె.శ్రీనివాస రావు మరియు శ్రీమతి కె.శివకుమారి) (రిజిష్టర్డు దస్తావేజు డాక్యుమెంట్ నెం.5767/2012, తేది.10-05-2012 ప్రకారం) పేరున గల మొత్తం ఆస్థి నకు **హద్దులు : తూర్పు** : మిట్టపల్లి విజయ్ ఆనంద్ గారికి చెందిన ఆస్థి, **దక్షిణం** : మిట్టపల్లి విజయ్‌ఆనంద్ గారికి చెందిన ఆస్థి, **పడమర** : మున్సిపల్ రోడ్డు, **ఉత్తరం** : పుల్లగంటి సీతమ్మ గారికి చెందిన ఆస్థి.
రిజర్వు ధర : రూ.57,92,000/- ధరావత్తు : రూ.5,79,200/- బిడ్ పెంపుదల మొత్తం : రూ.20,000/-
2) (గుంటూరు, కొరెటిపాడు) గుంటూరు జిల్లా, గుంటూరు మున్సిపల్ కార్పోరేషన్ ఏరియా, జయరాజు రోడ్డు, 5వ లైన్, వినాయక్‌నగర్, డి.నెం.201, కొరెటిపాడు, డోర్ నెం.4-6-40/2 సమీపంలో 301.2 చ.గ.లు విస్తీర్ణం గల రెసిడెన్షియల్ ఖాళీ భూమి (మొత్తం ఏరియా 300 చ.గ.లు వాల్యూయేషన్ కొరకు పరిశీలించబడినది) శ్రీ ఎమ్.నరసింహరావు గారికి (రిజిష్టర్డు అమ్మకం దస్తావేజు నెం.4878, తేది.28-10-2013 ప్రకారం) చెందిన ఆస్థి నకు **హద్దులు : తూర్పు** : వై.శ్రీనివాసరెడ్డి గారికి చెందిన ప్రహారీ గోడ, **దక్షిణం** : అడపా ప్రసాదరెడ్డి మరియు ఇతరులకు చెందిన ఆస్థి, **పడమర** : షేక్ సలామ్ గారికి చెందిన ఆస్థి మరియు మున్సిపల్ రోడ్డు, **ఉత్తరం** : కె.కృష్ణారెడ్డి మరియు ఇతరులకు చెందిన ఆస్థి.
రిజర్వు ధర : రూ.93,33,000/- ధరావత్తు రూ.9,33,300/- బిడ్ పెంపుదల మొత్తం : రూ.20,000/-
3) (విజయవాడ, గుణదల సెంటర్, గాంధీ బొమ్మ రోడ్డు) : కృష్ణా జిల్లా, విజయవాడ, గుణదల, గుణదల సెంటర్, గాంధీబొమ్మ రోడ్డు, డి.నెం.45-1-2/2 వద్ద అసెస్‌మెంట్ నెం.1073143992, పాత : 284871, ఎమ్. వార్డు నెం.33/2, ఆర్.యస్.నెం.245/1, 461.58 చ.గ.లు / 385.92 చ.మీ.లు (420.5 చ.గ.లు భౌతికంగా గల ఏరియా) విస్తీర్ణం గల భూమి & భవనము శ్రీ కె.శ్రీనివాస రావు గారికి (రిజిష్టర్డు అమ్మకం దస్తావేజు నెం.2232/2015, తేది.20-04-2015 ప్రకారం) చెందిన మొత్తం ఆస్థి నకు **హద్దులు : తూర్పు** : మున్సిపల్ కార్పోరేషన్ రోడ్డు, **దక్షిణం** : పాంచాంగుల శ్రీరాములు గారి ఆస్థి, **పడమర** : ధర్మారావు వెంకన్న గారి ఆస్థి, **ఉత్తరం** : తోట సుబ్బారావు ఆస్థి.
రిజర్వు ధర : రూ.2,38,15,000/- ధరావత్తు రూ.23,81,500/- బిడ్ పెంపుదల మొత్తం : రూ.50,000/-

4) **ఋణగ్రహీత, సహ-ఋణగ్రహీత మరియు హామీదారు పేరు మరియు చిరునామా : మెస్సర్స్ శారద దేవి కాటన్ ఎంటర్ ప్రైజస్, ప్రాతినిధ్యం వహిస్తున్న ప్రొప్రైటర్ : శ్రీ మునమ లక్ష్మినారాయణ, తండ్రి : బిక్షాలు,** రిజిస్టర్ ఆఫీసు : డి.నెం.62/1, మహాలక్ష్మీపురం, ఏటుకూరు రోడ్, సింహపురి ఎస్టేట్, గుంటూరు-522003. **2) శ్రీ నక్కా విద్యా సాగర్ రెడ్డి, తండ్రి : పోతిరెడ్డి,** డి.నెం. 26-45-16/75, 2వ లేన్, సంతోష్ నగర్, ఎన్‌జిఓ కాలనీ దగ్గర, గుంటూరు. **3) శ్రీ మునమ లక్ష్మినారాయణ,** డి.నెం.3-29-147, ఫ్లాట్ నెం. 303, స్వాతి సాయి క్లాసిక్ అపార్ట్‌మెంట్, రామానుజకూటం, కృష్ణా నగర్, 1వ లేన్, గుంటూరు.
బకాయి మొత్తం : తేది.31.05.2020 నాటికి రూ.1,43,33,703.15 పై. (అక్షరాల ఒక కోటి నలభై మూడు లక్షల ముప్పై మూడు వేల ఏడు వందల మూడు రూపాయల పదిహేను పైసలు మాత్రమే) + ఒప్పంద రేటు ప్రకారం తదుపరి వడ్డీతో పాటు ఇతర ఖర్చులు **యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా** వారికి చెల్లించాల్సి ఉంది.
స్థిరాస్తుల యొక్క సంక్షిప్త వివరములు : 1) గుంటూరు, పెదపలకలూరు, ఎస్‌విఎన్ కాలనీ, తారకరామ నగర్, 8వ లేన్, సమీప డి.నెం.9-292, డి.నెం.270/ఎ, 270/బి వద్ద ఉన్న 292.50 చ॥గ॥లు యావత్తు ఆస్తి శ్రీ మునమ లక్ష్మి నారాయణ గారి పేరున ఉన్నది. **హద్దులు : తూర్పు** : 30 అ॥ల॥ వెడల్పు గల రోడ్, **దక్షిణం** : గింజుపల్లి ఆచార్య చౌదరి గారికి చెందిన ఆస్తి, **పడమర** : 20 అ॥ల వెడల్పు గల రోడ్, **ఉత్తరం** : గార్లపాటి సామ్రాజ్యం గారికి చెందిన ఆస్తి.
రిజర్వు ధర : రూ.49,64,000/- ధరావత్తు రూ.4,96,400/- బిడ్ పెంపుదల మొత్తం : రూ.20,000/-
2) గుంటూరు, పలకలూరు రోడ్, రత్తయ్య గొడౌన్ వెనుక, హెచ్‌పి పెట్రోల్ పంప్ ప్రక్కన, పెదపలకలూరు, డి.నెం.379 వద్ద ఉన్న 378 చ॥గ॥ల ఖాళీ స్థలం యావత్తు ఆస్తినకు **హద్దులు : తూర్పు** : మాదాల రామయ్య గారికి చెందిన ఆస్తి, **దక్షిణం** : 33 అ॥ల వెడల్పు గల రోడ్, **పడమర** : షేక్ సుభాని గారికి చెందిన ఆస్తి, **ఉత్తరం** : పలకలూరి సీతారామయ్య గారికి చెందిన ఆస్తి.
రిజర్వు ధర : రూ.45,36,000/- ధరావత్తు రూ.4,53,600/- బిడ్ పెంపుదల మొత్తం : రూ.20,000/-

ఇ-వేలం తేది మరియు సమయం: 09.02.2023 ఉ॥ 11.00 గం.నుండి సా॥ 5.00 గం.వరకు
(10 నిముషాల అపరిమిత కాల పొడిగింపుతో)
ధరావత్తు సమర్పణ : ఇ-వేలం ప్రారంభానికి ముందు వరకు

వేలం అమ్మకం యొక్క వివరణాత్మక నిబంధనలు మరియు షరతులు కొరకు **https://www.ibapi.in, www.mstcecommerce.com** మరియు **యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా** వెబ్‌సైట్ : **www.unionbankofindia.co.in** నందు చూడగలరు. అధీకృత అధికారి గారికి తెలిపిన సమాచారం ప్రకారం స్థిరాస్తుల పై ఎటువంటి ఋణఖాతాలు లేవు, ఆసక్తి గల బిడ్డర్లు **అధీకృత అధికారి / చీఫ్ మేనేజర్ శ్రీ షేక్ మహమ్మద్ రిజ్వాన్ గారిని** వేలం యొక్క వివరాలకు కొరకు సంప్రదించగలరు. **మొబైల్ నెం.9177760229, ఇ-మెయిల్ : arb.vijayawada@unionbankofindia.bank** వద్ద సంప్రదించవచ్చు.

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 లోని రూల్ 8(6) / రూల్ 9(1) అనుసరించి చట్టబద్ధమైన 15 రోజుల అమ్మకం నోటీసు
ఈ నోటీసు ప్రకటన పై లోనులకు సంబంధించిన ఋణగ్రహీత(ల)కు, హామీదారు(ల)కు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 లోని రూల్ 8(6) రూల్ 9(1) ల క్రింద పైన తెలిపిన తేదీన వేలం ద్వారా అమ్మకం జరుపబడునని తెలియజేస్తూ ఇచ్చిన ప్రకటనగా కూడా పరిగణించవలెను.

తేది : 18.01.2023
ప్రదేశం : విజయవాడ

సం/- అధీకృత అధికారి, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, ఋణ వసూలు శాఖ, 4వ అంతస్థు, ఆంధ్రా బ్యాంక్ బిల్డింగ్, ఆర్.ఆర్.అప్పారావు వీధి, విజయవాడ

నేతాజీకి గవర్నర్, సిఎం నివాళి

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

నేతాజీ సుభాష్ చంద్రబోస్ సాహసాన్ని ఆదర్శంగా తీసుకుని ఆయన అడుగుజాడల్లో యువత నడవాలని గవర్నర్ విశ్వభూషణ్ హరిచందన్ పేర్కొన్నారు. నేతాజీకి దేశం పట్ల ఉన్న ప్రేమ, దేశ చరిత్రలో సువర్ణాక్షరాలతో లిఖించదగిందన్నారు. రాజ్‌భవన్ దర్బార్‌హాల్‌లో సోమవారం నేతాజీ 126వ జయంతి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి గవర్నరు నివాళులు అర్పించారు. **కాగా** స్వాతంత్ర్యం కోసం జీవితాన్నే త్యాగం చేసిన నేతాజీ సుభాష్‌చంద్రబోస్ జయంతి సందర్భంగా ఆ మహనీయునికి ఘనమైన నివాళి అంటూ సిఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సోమవారం ట్విట్టర్‌లో పోస్టు చేశారు. **కాంగ్రెస్ రాష్ట్ర కార్యాలయమైన** విజయవాడ ఆంధ్రరత్న భవన్‌లో సోమవారం పిసిసి అధ్యక్షుడు గిడుగు రుద్రరాజు ఆధ్వర్యంలో నేతాజీకి ఘన నివాళులర్పించారు. నేతాజీ చిత్రపటానికి పూలదండ వేసి నివాళులర్పించారు.

FORM NO.14
{See Regulation 33(2)}

OFFICE OF THE RECOVERY OFFICER-II
DEBTS RECOVERY TRIBUNAL
(Department of Financial Services, Ministry of Finance, Government of India)
Ground & 1st Floor, 31-31-21, Sri Narayana Bhawan,
Sai Baba Street, Dabagardens, Visakhapatnam-530020.

DEMAND NOTICE

(NOTICE UNDER SECTIONS 25 TO 28 OF THE RECOVERY OF DEBTS & BANKRUPTCY ACT, 1993 AND RULE 2 OF SECOND SCHEDULE TO THE INCOME TAX ACT, 1961)

RC/738/2019 **30-11-2022**

Canara Bank, Machilipatnam Branch, Machilipatnam, Krishna District
Versus
Syed Baaji (died) & Others

To
(CD-1) Syed Baaji (died), S/o Ghani, 5/250, Fatullahbad, Machilipatnam, Bandar Mandal, Krishna District.
(CD-2) Syed Khamurinnisa, W/o Baaji, 5/250, Fatullahbad, Machilipatnam, Bandar Mandal, Krishna District .
(CD-3) Syed Khaja, S/o Baaji, 5/251-1, Fatullahbad, Machilipatnam, Bandar Mandal, Krishna District.
(CD-4) Syed Moulaali, S/o Baaji, 5/250, Fatullahbad, Machilipatnam, Bandar Mandal, Krishna District.
(CD-5) Syed Mahaboob Basha, S/o Baaji, 5/250, Fatullahbad, Machilipatnam, Bandar Mandal, Krishna District.
(CD-6) Syed Hazi, S/o Baaji, 5/250, Fatullahbad, Machilipatnam, Bandar Mandal, Krishna District.

This is to notify that as per the Recovery Certificate issued in pursuance of orders passed by the Presiding Officer, Debts Recovery Tribunal Vishakhapatnam in **OA/48/2017** an amount of **Rs.59,41,355.00 ps** (Rupees Fifty Nine Lakhs Forty One Thousands Three Hundred Fifty Five Only) along with pendentellite and future interest @ 14.25 % p.a. compound yearly rests from 05/01/2017 till realization and costs has become due against you (Jointly and severally/ Fully/Limited).
2. You are hereby directed to pay the above sum within 15 days of the receipts of the notice, failing which the recovery shall be made in accordance with the Recovery of Debts Due to Banks and Financial Institutions Act, 1993 and Rules there under.
3. You are hereby ordered to declare on an affidavit the particulars of yours assets on or before the next date of hearing.
4. You are hereby ordered to appear before the undersigned on **08/02/2023 at 10:30 a.m**. for further proceedings.
5. In addition to the sum aforesaid you will be liable to pay,
(a) such interest as is payable for the period commencing immediately after this notice of the execution proceedings;
(b) all costs, charges and expenses incurred in respect of the service of this notice and other process that may be taken place for recovering the certificate amount.

Given under my hand and the seal of the Tribunal, on this date: 30/11/2022
(B.N.S.V.S.K. Bangarraju) Recovery Officer-II

షెడ్యూల్ 2
ఫారం - బి
బహిరంగ ప్రకటన
[రెగ్యులేషన్ 12 ఆఫ్ ది ఇన్‌సాల్వెన్సీ అండ్ బ్యాంక్రప్టసీ (లిక్విడేషన్ ప్రాసెస్) రెగ్యులేషన్స్, 2016]
(మెసర్స్. సుప్ర పెట్రో కెమికల్స్ ప్రైవేట్ లిమిటెడ్) యొక్క స్టాక్‌హోల్డర్స్ యొక్క జాగ్రత్త కొరకు

క్ర. సం	వివరాలు	వివరణలు
1.	కార్పోరేట్ రుణగ్రస్తుని పేరు	మెసెర్స్. సుప్ర పెట్రో కెమికల్స్ ప్రైవేట్ లిమిటెడ్
2.	కార్పోరేట్ రుణగ్రస్తుని యొక్క విలీనం తేది	18/05/1995
3.	అధికారం కార్పోరేట్ రుణగ్రస్తుడు క్రింద విలీనం/ నమోదు చేయబడింది	ఆర్ఓసి, అమరావతి
4.	కార్పోరేట్ రుణగ్రస్తుని యొక్క కార్పోరేట్ ఐడెంటిటీ నంబర్/లిమిటెడ్ లయబిలిటీ ఐడెంటిఫికేషన్	U23209AP1995PTC020385
5.	కార్పోరేట్ రుణగ్రస్తుని యొక్క నమోదిత కార్యాలయం మరియు ప్రధాన కార్యాలయం (ఏదైనా) యొక్క చిరునామా	జెగురుపాడు గ్రామం కడియం మండలం కడియం గుంటూరు ఎపి-533126 లో
6.	దివాలా తీర్మానం ప్రక్రియ ముగింపు తేది	18-01-2023
7.	కార్పోరేట్ రుణగ్రస్తుని యొక్క లిక్విడేషన్ ప్రారంభ తేది	జడ్జిమెంట్ తేది 18.01.2023 మరియు అందుకున్నది 23.01.2023 న
8.	లిక్విడేటర్‌గా వ్యవహరించే ఇన్‌సాల్వెన్సీ ప్రొఫెషనల్ యొక్క పేరు, చిరునామా, టెలిఫోన్ నంబర్ మరియు నమోదు సంఖ్య	నెత్తి మల్లికార్జున శెట్టి, మెసెర్స్. సుప్ర పెట్రో కెమికల్స్ ప్రైవేట్ లిమిటెడ్ యొక్క లిక్విడేటర్ యూనిట్ 113, మంజీర త్రినిటీ కార్పొరేట్, కెపిహెచ్‌బి ఫేస్-3, కూకట్‌పల్లి, హైదరాబాద్-500072. Email: ip.spcpl@gmail.com Mobile No. 9963606444 Regn No IBBI/IPA-001/IP-P01251/2018-19/11958
9.	క్లయిమ్‌ల సమర్పణకు చివరి తేది	**23-02-2023**

ఇందుమూలంగా నేషనల్ కంపెనీ లా ట్రిబ్యునల్, అమరావతి బెంచ్, వారు నోటీసు ఇవ్వడమేమనగా మెసెర్స్ సుప్ర పెట్రో కెమికల్స్ ప్రైవేట్ లిమిటెడ్ యొక్క జడ్జిమెంట్ తేదీ 18.01.2023 మరియు స్వీకరించబడిన తేది 23.01.2023 లిక్విడేషన్‌ని ప్రారంభించమని ఆదేశించడం జరిగింది.
మెసెర్స్ సుప్ర పెట్రో కెమికల్స్ ప్రైవేట్ లిమిటెడ్ యొక్క వాటాదారులు తమ క్లయిమ్‌ల రుజువు/కార్పొరేట్ దివాలా తీర్మానం సమయంలో సమర్పించిన వారి క్లయిమ్‌లను లిక్విడేషన్ ప్రక్రియ ప్రారంభ తేది 23.02.2023 నాటికి లేదా అంతకంటే ముందు అంశం నెం. 8కి వ్యతిరేకంగా పేర్కొన్న చిరునామాలో ఉన్న లిక్విడేటర్‌కు రుజువుతో సమర్పించాలని దీన ద్వారా పిలుపునిచ్చారు.
ఆర్థిక రుణదాతలు తమ క్లయిమ్‌లను కేవలం ఎలక్ట్రానిక్ మార్గాల ద్వారా దావాల రుజువు దాఖలు చేయాలి. అన్నీ ఇతర వాటా హోల్డర్లు వ్యక్తిగతంగా, పోస్టు ద్వారా లేదా ఎలక్ట్రానిక్ మార్గాల ద్వారా క్లయిమ్‌ల రుజువును సమర్పించవచ్చు.
ఫారం-సి: కార్మికులు మరియు ఉద్యోగులు మినహా కార్యాచరణ రుణదాతల ద్వారా దావా రుజువు
ఫారం-డి: ఫైనాన్షియల్ క్రెడిటార్స్ ద్వారా దావా రుజువు
ఫారం-ఇ: కార్మికులు లేదా ఉద్యోగి దావా రుజువు
ఫారం-ఎఫ్: కార్మికులు లేదా ఉద్యోగి యొక్క ఆధీకృత ప్రతినిధి ద్వారా దావా రుజువు
ఫారం-జి: ఏదైనా ఇతర వాటాదారు ద్వారా దావా రుజువు
గమనిక: పై ఫారంలను ఐబిబిఐ వెబ్ పేజీ https://ibbi.gov.in/home/downloads
క్లయిమ్‌ల యొక్క తప్పుడు లేదా తప్పుదారి పట్టించే రుజువును దాఖలు చేస్తే జరిమానాలను విధించబడతాయి.

ప్రదేశం: హైదరాబాద్
తేది: 24.02.2023.

నేతి మల్లికార్జున శెట్టి,
IBBI/IPA-001/IP-P01251/2018-19/11958
AFA No: AA1/11958/02/271023/104674

यूनियन बैंक ऑफ इंडिया యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (భారత ప్రభుత్వ రంగ సంస్థ)
భारत सरकार का उपक्रम A Government of India Undertaking
आन्ध्रा Andhra / कार्पोरेशन Corporation

కంకిపాడు బ్రాంచి (10262):
8-55, పంచాయితీ ఆఫీస్ ఎదురు, లాక్ రోడ్డు,
కంకిపాడు - 521151, కృష్ణా జిల్లా, ఎపి.

అమ్మకం గురించి ఋణగ్రహీతకు తెలియపరచు ప్రకటన (30 రోజుల ప్రకటన)

ఋణగ్రహీత (లు) / కో అప్లికెంట్ (లు) / తనఖాదారు (లు) : 1) శ్రీ మారీదు శివరామకృష్ణ, ఫ్లాట్ నెం. 8, షాలం రెసిడెన్సీ, 6వ లైన్, దేవి నగర్, విజయవాడ, ఎన్‌టిఆర్ జిల్లా, ఎపి-520003. **2) శ్రీమతి మారీదు అశ్విని,** భర్త : శివరామకృష్ణ, ఫ్లాట్ నెం. 8, షాలం రెసిడెన్సీ, 6వ లైన్, దేవి నగర్, విజయవాడ, ఎన్‌టిఆర్ జిల్లా, ఎపి-520003. **3) శ్రీ పామర్తి సాంబశివరావు,** తండ్రి : నాగేశ్వరరావు, డి.నెం. 3-79, కొత్తూరు తాడేపల్లి, విజయవాడ రూరల్, ఎన్‌టిఆర్ జిల్లా, ఎపి - 521001

విషయం: సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ & ఎన్ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, (యాక్టు 54 యొక్క 2002) (ఇకనుండి SARFAESI చట్టం 8 (6) - హెచ్చరిక నోటీసుగా పిలువబడును) ప్రకారం యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, కంకిపాడు బ్రాంచి బకాయి వసూలు కొరకు మీకు చెందిన ఆస్తి అమ్మకం.

SARFAESI చట్టం 13(2) విభాగం పరిధిలో నేను / బ్యాంక్ డిమాండ్ నోటీసు **తేది. 02-03-2020** ద్వారా మీకు డిమాండ్ పంపినప్పటికీ మీరు బ్యాంకుకు చెల్లించవలసిన బకాయి మొత్తం చెల్లించుటలో మీరు విఫలమైనారు.

పైన చెప్పిన చట్టం పరిధిలో సంక్రమించిన అధికారాలతో ఈ దిగువ తెలిపిన ఆస్తిని **తేది. 09-04-2021**న అధీకృత అధికారి స్వాధీన పరచుకున్నారు.

ఆస్తిని స్వాధీన పరచుకున్న తర్వాత కూడా, మీరు యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా కు చెల్లించవలసిన బకాయి మొత్తమును మీరు చెల్లించలేదు. అందువలన, ఈ నోటీసు తేదీ నుండి 30 దినములు తర్వాత దిగువ తెలిపిన ఆస్తిని ఇ-వేలం ద్వారా విక్రయించవలసిన అవసరం ఏర్పడినది. దిగువ ఆస్తి అమ్మకంనకు నిర్ణయించిన రిజర్వు ధర **రూ. 15,80,000/- (అక్షరాల పదిహేను లక్షల ఎనభై వేల రూపాయలు మాత్రమే).** సదరు చెప్పిన ఆస్తిని కొనుగోలు చేయుటకు బిడ్డరు ఎవ్వరూ ముందుకురాని పక్షంలో, మా బ్యాంక్ వారి రికవరీ విధాన మార్గదర్శకముల ప్రకారం, ఇ-వేలం యొక్క ప్రతిసారి రిజర్వు ధర తగ్గించబడునని దయచేసి గమనించగలరు.

విడిగా జారీచేయబడు అమ్మకం ప్రకటన ద్వారా, వేలం తేదీ మరియు సమయం మరియు సర్వీసు ప్రొవైడర్ వివరములు తెలియచేయ బడతాయి మరియు హెచ్చు ధర ఆఫర్ చేసిన వ్యక్తికి ఆస్తి విక్రయించబడుతుంది.

(ఎ) ఇదేతరహా సెక్యూర్డ్ ఆస్తుల లావాదేవీలు చేస్తున్న లేదా ఇతరాత్ర ఇట్టి ఆస్తులు కొనుగోలు పట్ల ఆసక్తి గల వ్యక్తులు నుండి కొటేషన్లు పొందుట లేదా (బి) పబ్లిక్ నుండి టెండర్లు కోరుట ద్వారా లేదా (సి) బహిరంగ వేలం నిర్వహించుట ద్వారా లేదా (డి) ప్రైవేటు ఒప్పందం ద్వారా కూడా ఆస్తి విక్రయించవచ్చును.

ఇ-వేలం ప్రకటన ప్రచురణ తేదీన లేదా ఆలోగా బ్యాంక్ డిమాండ్ నోటీసు **తేది. 02-03-2020** నందు సూచించిన పూర్తి మొత్తంతో పాటు చెల్లించు తేదీ వరకు అందుపై తదుపరి వడ్డీ మరియు అప్పటివరకు సంభవించిన ఖర్చులు మరియు వ్యయాలు చెల్లించి ఆస్తిని విడిపించుకోవచ్చునని దయచేసి మీరు గమనించగలరు. ఇట్టి విషయంలో షెడ్యూలులో తెలిపిన ఆస్తి అమ్మకానికి తదుపరి వేలం ఉండదు. (**SARFAESI** చట్టం, 2002, 13(8) పరిధిలో విడిపించుకునే హక్కు లభిస్తుంది). అట్లుచేయనిచో, పైన సూచించిన ప్రకారం ఇ-వేలం ద్వారా ఆస్తి విక్రయం చేయుటకు బ్యాంక్ తదుపరి పక్రియ కొనసాగిస్తుంది.

షెడ్యూల్ ఆస్తి

శ్రీ మారీదు శివరామకృష్ణ, తండ్రి : గోవిందరాజులు గారి పేరిట కృష్ణా జిల్లా, హనుమాన్ జంక్షన్, బాపులపాడు గ్రామం & మండలం, హనుమ నగర్, నందూరి కుటుంబరావు వీధి, ఆర్.ఎస్.నెం. 169/1, డి.నెం. 8-95 వద్ద అవిభక్త వాటా 30.00 చ॥గ॥లతో కలిపి మొత్తం 302.00 చ॥గ॥లలో 618 చ॥అ॥ల ప్లింత్ ఏరియాతో యం హౌస్ బిల్డింగ్ నందు గ్రౌండ్ ఫ్లోర్‌లోని నివాస ఫ్లాట్ నెం. జిఎఫ్-1. **హద్దులు : ఉత్తరం :** కామన్ ఏరియా, **దక్షిణం :** శూన్యాకాశము, **తూర్పు :** పార్కింగ్ ప్లేస్, **పడమర :** ఫ్లాట్ నెం. జిఎఫ్-2.

తేది : 29-12-2022
ప్రదేశం : కంకిపాడు

సం/- అధీకృత అధికారి
యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

Piramal Capital & Housing Financ

పిరమల్ క్యాపిటల్ & హౌజింగ్ ఫైనాన్స్ లిమిటెడ్

నమోదిత కార్యాలయం: యూనిట్ నం.601, 6వ అంతస్తు పిరామల్ అమితీ భవనం, పిరామల్ ఆగస్త్య కార్పోరేట్ పార్క్, కామని జంక్షన్, ఫైర్ స్టేషన్ ఎదురుగా, ఎల్‌బిఎస్ మార్గ్ (వెస్ట్), ముంబాయి-400 070.
CIN: L65910MH1984PLC032639 Web Side: www piramalfinance com
శాఖ చిరునామా: దీరజ్ భాగ్, భవనం "ఎ" దిగువ & 1వ అంతస్తు, యాక్సిస్ బ్యాంక్ పక్కన, మొనాలిసా భవనం ఎదురుగా, ఆగ్రా రోడ్, హరినివాస్ సర్కిల్, నౌపద, థానె (వెస్ట్) 400602.

డిమాండ్ నోటీసు

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) నియమాలు, 2002 యొక్క రూల్ 3(1)తో చదువుతూ సెక్యూరిటిజేషన్ అండ్ రికన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సేట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ అక్ట్, 2002 యొక్క సెక్షన్ 13 (2) క్రింద దిగువ సంతకందారుడు పిరామిల్ క్యాపిటల్ అండ్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ (పిసిహెచ్ఎఫ్ఎల్) [ఇంతకుమునుపు దివాన్ హౌజింగ్ ఫైనాన్స్ కార్పోరేషన్ లిమిటెడ్‌గా పిలువబడింది (డిహెచ్ఎఫ్ఎల్)] అధీకృత అధికారి సెక్యూరిటిజైషన్ అండ్ రికన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సేట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 (సదరు చట్టం) క్రింద. సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 రూల్ 3తో చదువుతు చెప్పిన చట్టం యొక్క సెక్షన్ 13(12) క్రింద సదరు అధికారాలను వినియోగించుకుంటూ అధీకృత అధికారి చెప్పిన చట్టం సెక్షన్ 13(2) క్రింద డిమాండ్ నోటిసులు జారీ చేయడమైనది, క్రింది రుణగ్రహీత/లు "సదరు రుణగ్రహీత"), ఇక్కడ పేర్కొనబడిన మొత్తాన్ని చెల్లించుటకు పిలుస్తూ డిమాండ్ నోటీసు/లు జారీ చేయడమైనది వారిని దిగువ చూపించడమైనది. పై దానికి అనుసంధానంగా, ఈ నోటీసు ప్రచురణ వెలువడిన 60 రోజులలోగా పిసిహెచ్ఎఫ్ఎల్‌కు చెల్లించవలెనని రుణగ్రహీతకు చెప్తూ మరొక సారి నోటీసు ఇక్కడ ఇవ్వడమైనది, మొత్తం రూపాయలు దిగువ పేర్కొనబడినవి, చెల్లించాల్సిన తేది వరకు తేదిలు దిగువ పేర్కొనబడినవి మరియు/లేదా రుణగ్రహీతలు చెప్పిన అన్నింటిని అమలు చేయుటకు ఇతర డాక్యుమెంట్‌లు/వ్రాతలతో చదువుతూ లోను అగ్రిమెంట్ క్రింద చెల్లించవలెనని, అంగీకరించడమైనది. లోను తిరిగి చెల్లించుటకు సెక్యూరిటీగా పెట్టినవి, సదరు రుణగ్రహీత(లు) పిసిహెచ్ఎఫ్ఎల్‌కు తాకట్టుపెట్టిన ఆస్తులు దిగువ ఇవ్వడమైనది.

రుణగ్రహీత(లు)/హామీదారు(లు) పేరు	డిమాండ్ నోటీసు తేది మరియు ఎన్‌పిఎ తేదితో మొత్తం	సెక్యూర్డ్ అస్సెట్ వివరణ (స్థిరాస్తి)
(గుంటూరు శాఖ యొక్క ఎలోసి నెం 10600000106) కిరణ్‌కుమార్ బక్క (రుణగ్రహీత), విజయలక్ష్మి మద్దూరి (సహ-రుణగ్రహీత1)	27.12.2022 / రూ.9,07,129/- (తొమ్మిది లక్షల ఏడు వేల ఒక వందా ఇరవై తొమ్మిది రూపాయలు మాత్రమే) ఎన్‌పిఎ (08.11.2022)	డో.నం.26-20-337 ఎదురు, బ్లాక్ నం.2, టి.ఎస్.నం.45, 47, పాత వార్డు నం.17 నగరంపాలెం పాత వార్డు నం.17, గుంటూరు, గుంటూరు, ఆంధ్రప్రదేశ్-522403.
(విజయవాడ శాఖ యొక్క ఎలోసి నెం 02400003641) సత్యనారాయణ కుడిపుడి (రుణగ్రహీత), వినజ కిరణ్మయి కుడిపుడి (సహ-రుణగ్రహీత1)	27.12.2022 / రూ.11,12,923/- (పదకొండు లక్షల పన్నెండు వేల తొమ్మిది వందల ఇరవై మూడు రూపాయలు మాత్రమే) ఎన్‌పిఎ (08.11.2022)	డో.నం.13-266/5ఎ, కనకదుర్గ వారి 2వ వీధి, నిజాంపేట, శక్తి గుడి వద్ద, మచిలీపట్నం, మచిలీపట్నం కృష్ణ (పాత) ఆంధ్రప్రదేశ్-521001.
(గుంటూరు శాఖ యొక్క ఎలోసి నెం 10600000482) వినోద్ కుమార్ గుడిసేవ (రుణగ్రహీత), రమాదేవి గుడిసేవ (సహ-రుణగ్రహీత1)	27.12.2022 / రూ.5,99,526/- (ఐదు లక్షల తొంభై తొమ్మిది వేల ఐదు వందల ఇరవై ఆరు రూపాయలు మాత్రమే) ఎన్‌పిఎ (08.11.2022)	డో.నం.3-79/ఎ, డో.నం.140/2 వైష్ణాలయం ఎదురు, చౌదాయపాలెం గ్రామం, రేపల్లె మండలం, గుంటూరు, ఆంధ్రప్రదేశ్-522264.
(విజయవాడ శాఖ యొక్క ఎలోసి నెం 02400004454) వీర వెంకట సత్యనారాయణ దొంటభక్తుని (రుణగ్రహీత), రోజా కుమారి దొంటభక్తుని (సహ-రుణగ్రహీత1)	27.12.2022 / రూ.6,53,131/- (ఆరు లక్షల యాభై మూడు వేల ఒక వందా ముప్పై ఒక రూపాయలు మాత్రమే) ఎన్‌పిఎ (09.10.2022)	1వ అంతస్తు, ఫ్లాట్ నం.ఎఫ్ఎఫ్-2, ఎస్ ఎస్ ఎస్ టవర్స్ ప్రసాదంపాడు, సాయిబాబా గుడి వద్ద, విజయవాడ రూరల్, ప్రసాదంపాడు కృష్ణ (పాత), ఆంధ్రప్రదేశ్-521108.
(విజయవాడ శాఖ యొక్క ఎలోసి నెం 02400005195) వెంకటరత్నారావు ధనాల (రుణగ్రహీత), లక్ష్మి ధనాల (సహ-రుణగ్రహీత1)	27.12.2022 / రూ.21,75,416/- (ఇరవై ఒక లక్షల డెభై ఐదు వేల నాలుగు వందల పదహారు రూపాయలు మాత్రమే) ఎన్‌పిఎ (09.10.2022)	ప్లాట్ నం.1, కుచ్చికాయల/పొలిమెట్ల రోడ్డు, రోడ్ నం.7, డ్రీమ్ సిటీలో, గాంధీ ఆశ్రమం చెక్‌పోస్టు వద్ద, కొమర్యోలు (గ్రా) పామర్రు మండలం, కృష్ణ, ఆంధ్రప్రదేశ్-521301.
(హైదరాబాద్ మెట్రో శాఖ యొక్క ఎలోసినెం 08500004495) శ్రీకాంత్ పోలవరపు (రుణగ్రహీత), సుధారాణి కాట్రగడ్డ (సహ-రుణగ్రహీత1) పద్మావతి కాట్రగడ్డ (సహ-రుణగ్రహీత 2)	27.12.2022 / రూ.13,94,607/- (పదమూడు లక్షల తొంభై నాలుగు వేల ఆరు వందల ఏడు రూపాయలు మాత్రమే) ఎన్‌పిఎ (30.10.2022)	డో.నం.3-87, ఫ్లాట్ నం.2, ఎస్వై నం.385/3పి, 6పి, 7పి, 9పి, 447/2పి, 496/1, 2, 3పి, సాయి ప్రియ గార్డెన్స్ ఈడుపుగల్లు వి, కంకిపాడు మండలం కృష్ణాజిల్లా, ఎ పి, కృష్ణ, ఆంధ్రప్రదేశ్-521151.
(గుంటూరు శాఖ యొక్క ఎలోసి నెం 10600000800) నాగేశ్వరరావు వాకపల్లి (రుణగ్రహీత), రాజు వాకపల్లి (సహ-రుణగ్రహీత1) సాంబమూర్తి పురిమెట్ల (సహ-రుణగ్రహీత 2) భూపతిరావు మాతంగి (హామీదారులు 1)	27.12.2022 / రూ.22,75,901/- (ఇరవై రెండు లక్షల డెభై ఐదు వేల తొమ్మిది వందల ఒక రూపాయలు మాత్రమే) ఎన్‌పిఎ (29.09.2022)	డో.నం.3-212/1, మూల్యాంకనం నం.1020008590, డో.నం.131/బి, కృష్ణవేణి స్కూల్ వద్ద, పండరీపురం 7వ లైన్, ఎన్ఆర్‌టి రోడ్డు వద్ద, చిలకలూరిపేట, గుంటూరు జిల్లా, గుంటూరు, ఆంధ్రప్రదేశ్-522616.

సదరు రుణగ్రహీతలు పిసిహెచ్ఎఫ్ఎల్‌కు మొత్తాన్ని చెల్లించలేకపోతే, పిసిహెచ్ఎఫ్ఎల్ వారు సెక్షన్ 13(4) చట్టం క్రింద పై సెక్యూర్డ్ ఎస్సేట్స్ వ్యతిరేకంగా చర్యలు తీసుకొనబడుతాయి మరియు వర్తింపబడు నియమాలు, సంబంధిత చెప్పిన రుణగ్రహీతలు ఖర్చులు మరియు పర్యావసనాలకు బాధ్యత వహించాల్సి ఉంటుంది. సదరు రుణగ్రహీతలు చట్టం క్రింద సదరు ఆస్తులను, అమ్మడంగాని, లీజుకు గాని లేదా పిసిహెచ్ఎఫ్ఎల్‌కు ముందుగా తెలియకుండా బదిలి చేయుట నిషిద్ధం. ఎవరైన వ్యక్తి చెప్పిన తయారు చేయబడిన చట్టం లేదా నియామాలు క్రింద నేరానికి పాల్పడిన లేదా ఉల్లంఘించిన వారికి చట్టబద్ధంగా జైలు శిక్ష మరియు/లేదా జరిమానా విధించబడుతుంది.

తేది: 24.01.2023,
ప్రదేశం: విజయవాడ.

సం/- (ఆధీకృత అధికారి)
పిరమల్ క్యాపిటల్ అండ్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము
స్పెషల్ కలక్టరు (భూసేకరణ) వారి కార్యాలయము, పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు, రాజమహేంద్రవరం

Ref No. C1/203/2021 **ఫారం నెం. VII** **ది.19-01-2023**

(2013వ సంవత్సరం 30వ చట్టం వలన భూసేకరణ, పునరావాసం, పున:స్థాపనలో న్యాయపరమైన నష్టపరిహారం పొందే హక్కు పారదర్శకత చట్టంలో సెక్షన్ 19(1) మరియు ఆంధ్రప్రదేశ్ నియమావళి 2014లో రూల్ 25, సబ్ రూల్(1) ననుసరించి)

రూఢీ ప్రకటన

ఈ క్రింది షెడ్యూలులో నిర్దిష్టపరిచిన **పశ్చిమగోదావరి జిల్లా, వేలేరుపాడు మండలం, నార్లవరం** గ్రామము నందలి ప్రజా ప్రయోజనమునకై అనగా కాంటూర్ + 41.15 పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు ముంపునకు గురయ్యే ఇల్లు మరియు చెట్లు, కట్టడములు, తదితరములను సేకరించవలెనని స్పెషల్ కలెక్టర్ (భూసేకరణ), పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు, రాజమహేంద్రవరం వారు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము భావించినందున, 2013వ సంవత్సరము, 30వ చట్టంలోని 15వ విభాగం ననుసరించి సంబంధిత వ్యక్తుల నుంచి వచ్చిన అభ్యంతరములపై విచారణ జరిపిన పిమ్మట స్పెషల్ కలెక్టర్ (భూసేకరణ), పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు, రాజమహేంద్రవరం వారు సంతృప్తి చెంది ఈ దిగువ షెడ్యూలు దాఖలా ఇళ్లు తదితరములను ప్రజా ప్రయోజనాల నిమిత్తం భూసేకరణ గావించుటకు నిర్ణయించినారు. మరియు భూసేకరణ కోరిన సంస్థ వారు అవసరమగు బడ్జెట్ నిధులను ఆర్థిక సంవత్సరం 2017-18 నకు సమకూర్చినారు. ఈ క్రింది రూఢీ ప్రకటన 2013వ సంవత్సరం 30వ చట్టంలోని 19(1) విభాగం ననుసరించి చేయబడినది.

రూఢీ ప్రకటన

స్పెషల్ కలెక్టర్ (భూసేకరణ), పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు, రాజమహేంద్రవరం వారు 2013వ సంవత్సరం 30వ చట్టంలోని 19(1) విభాగం ననుసరించి ఈ దిగువ నుదహరించిన షెడ్యూలు దాఖలా కట్టడములు, చెట్లు తదితరములను ప్రజా ప్రయోజనమునకై అనగా పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు కొరకు అవసరమైనవని ఇందుమూలంగా ప్రకటన చేసియున్నారు.

షెడ్యూలు

గ్రామం: నార్లవరం **మండలం: వేలేరుపాడు**

వరుస సంఖ్య	రి.సర్వే.నెం.	రైతు పేరు తండ్రి/భర్త పేరు	భూమి తరగతి	డోర్ నెం.	స్క్వేర్ ఫీట్	అందుగల కట్టడము	అందుగల చెట్ల వివరములు
1	గ్రామ కంఠం	కంకరాజుల శ్రీను తండ్రి పుల్లయ్య	మెరక	1-67	555.853	తాటాకు ఇల్లు , తాటాకు గోడలు ,ఎక్ట్సర్నల్ ఫ్లోరింగ్ , తాటాకు వంట షెడ్ , గోడలు , తాటాకు పశువుల పాక , తాటాకు పందిరి .	సీతాఫలం-3, వేప -1
2	గ్రామ కంఠం	కంకరాజులు మల్లిఖార్జున రావు తండ్రి శ్రీను	మెరక	1-68	497.297	రేకుల షెడ్ ఇల్లు	జామ -1, సీతాఫలం -3
3	గ్రామ కంఠం	కంకరాజుల సాంబశివ రావు తండ్రి శ్రీను	మెరక	4-82	452.088	రేకుల షెడ్ ఇల్లు	మామిడి-2, సీతాఫలం -2, జామ -1
4	గ్రామ కంఠం	అల్లి నాగ శ్రీనివాసరావు తండ్రి వెంకన్న	మెరక	4-82	453.81	తాటాకు ఇల్లు , సిసి ఫ్లోరింగ్ , తాటాకు పశువుల పాక	జామ -2, సీతాఫలం -2, సేరేడు -1, వేప -2
5	గ్రామ కంఠం	బుగ్గ నాగయ్య తండ్రి రాములు	మెరక	4-85	403.865	తాటాకు ఇల్లు , సిసి ఫ్లోరింగ్ , రేకుల షెడ్ వరండా , గోడలు , మట్టి ఫ్లోర్ , తాటాకు పందిరి .	మామిడి -1, బత్తాయి -1, కొబ్బరి -2
6	గ్రామ కంఠం	బుగ్గ సత్యనారాయణ తండ్రి వెంకన్న	మెరక	1-12	413.429	తాటాకు ఇల్లు , సిసి ఫ్లోరింగ్ , గ్రైన్ స్టోరేజ్ , తాటాకు పందిరి .	వేప -1
7	గ్రామ కంఠం	బుగ్గ పున్నమ్మ భర్త పోతరాజు	మెరక	4-77	317.323	తాటాకు ఇల్లు , గోడలు , అట్టక, తాటాకు పందిరి	చింత-1
8	గ్రామ కంఠం	బుగ్గ నాగయ్య తండ్రి చిన్నయ్య	మెరక	---	503.648	తాటాకు ఇల్లు , సిసి ఫ్లోరింగ్ , గోడలు , తాటాకు పశువుల పాక	బత్తాయి-1
9	గ్రామ కంఠం	బుగ్గ నాగు తండ్రి చిన్నయ్య	మెరక	1-50	551.224	తాటాకు ఇల్లు , గోడలు , అట్టక , తాటాకు వంట షెడ్, తాటాకు పశువుల పాక , తాటాకు పందిరి .	జామ-10
10	గ్రామ కంఠం	బుగ్గ పెంటమ్మ భర్త చిన్నయ్య	మెరక	1-48	----	No House	జామ-1
11	గ్రామ కంఠం	బుగ్గ శ్రీను తండ్రి వెంకన్న	మెరక	1-14	548.32	తాటాకు ఇల్లు ,గోడలు , అటక , తాటాకు పెనాకా , తాటాకు పందిరి .	చింత -2, జామ -1
12	గ్రామ కంఠం	బుగ్గ కళ్యాణి భర్త శ్రీ బాబు (లేటు)	మెరక	4-78	525.7	రేకుల షెడ్ ఇల్లు , ఎక్టర్నల్ ఫ్లోరింగ్ , రేకుల షెడ్ , గోడలు, మట్టి ఫ్లోర్, రేకుల షెడ్ , తాటాకు పశువుల పాక, సిమెంట్ గోడలు, సిమెంట్ ఫ్లోరింగ్, బాత్ రూమ్	బొప్పాయి-1
13	గ్రామ కంఠం	బుగ్గ క్రిష్ కుమారి భర్త పెద పెంటయ్య	మెరక	4-78	309.79	తాటాకు ఇల్లు , గోడలు , తాటాకు పశువుల పాక	----
14	గ్రామ కంఠం	బుగ్గ శేఖర్ తండ్రి ముత్తయ్య	మెరక	1-54	189.77	తాటాకు ఇల్లు , గోడలు	బొప్పాయి-1
15	గ్రామ కంఠం	బుగ్గ ముత్తయ్య తండ్రి నరసాయ్య	మెరక	4-79	651.65	తాటాకు ఇల్లు, గోడలు , అట్టక, తాటాకు పశువుల పాక , తాటాకు పందిరి .	చింత -2
16	గ్రామ కంఠం	బాండా సాంబ శివరావు తండ్రి నాగేశ్వరరావు	Dry	4-20/1	361.67	తాటాకు ఇల్లు, గోడలు అటక, తాటాకు పందిరి	బొప్పాయి-2, వేప-1, ఉసిరి-1
17	గ్రామ కంఠం	యర్రమ్ భిక్షాం తండ్రి మల్లయ్య	మెరక	4-20/1	562.52	రేకుల షెడ్ , తాటాకు ఇల్లు	----
18	గ్రామ కంఠం	కొడిశాల ముత్యం తండ్రి వెంకన్న	మెరక	4-32a	830.22	రేకుల షెడ్, తాటాకు ఇల్లు , గోడలు , అట్టక , తాటాకు వంట షెడ్ , తాటాకు పశువుల పాక	జామ -3
19	గ్రామ కంఠం గ్రామ కంఠం గ్రామ కంఠం	దాసిబోయిన బాబు తండ్రి త్రిష దాసిబోయిన వెంకటేశ్వరులు దాసిబోయిన అనుష	మెరక మెరక మెరక	4-80	712.04	తెడ్డ్ రూఫ్ హౌస్, ఎక్టర్నల్ ఫ్లోరింగ్, గోడ, అటక, తెడ్డ్ పశువుల పాక, తెడ్డ్ రూఫ్ పందిరి	జామ-2, బొప్పాయి-2
20	గ్రామ కంఠం	అల్లి బ్రహ్మయ్య తండ్రి పెంటయ్య	మెరక	4-82/b	459.19	తాటాకు ఇల్లు , గోడలు , అట్టక , తాటాకు పందిరి .	----
21	గ్రామ కంఠం	వాదం ఆధమ్మ భర్త అర్జున్	మెరక	1-10	121.74	రేకుల షెడ్ , గోడలు , మట్టి ఫ్లోర్	సీతాఫలం-2, వేప -1
22	గ్రామ కంఠం	కుప్పన రమేశ్ తండ్రి చిన్న రాజులు కుప్పన దివ్య	మెరక	4-29	706.12	తాటాకు ఇల్లు , సిసి ఫ్లోరింగ్ , రేకుల షెడ్ , గోడలు , మట్టి గోడలు , తాటాకు పశువుల పాక , రేకుల పందిరి , వాటర్ ట్యాంక్.	ఆరెంజ్-1, జామ-2, మామిడి-1, సీతాఫలం-2, కుంకుడు -1, చింత -1
23	గ్రామ కంఠం	చనుగొండ పున్నారావు తండ్రి నాగేశ్వ రావు	మెరక	1-33	836.14	తాటాకు ఇల్లు , సిసి ఫ్లోరింగ్ , అట్టక , రేకుల షెడ్ పెనాకా , గోడలు , మట్టి గోడలు , తాటాకు పశువుల పాక , తాటాకు పశువుల పాక .	జామ-2
24	గ్రామ కంఠం	పేలపేత లక్ష్మి భర్త సూరయ్య	మెరక	2-17	933.2	ఆర్‌సిసి బిల్డింగ్ , మంగోలోర్ టైలే పెనాకా , పందిరి , కాంపౌండ్ గోడ	----
25	గ్రామ కంఠం	వర్కా వీర భద్రస్వామీ తండ్రి మహా లక్ష్మణ రావు వరకా వీరకుమారి	మెరక	1-61	208.39	తాటాకు ఇల్లు , అట్టక	గానుగా -1, చింత -1, వేప -1, తాడి -1
26	గ్రామ కంఠం	బుగ్గ దుర్గా రావు తండ్రి చిన్న పెంటయ్య	మెరక	1-37	439.17	ACC షీట్ హౌస్, అట్టక ,తాటాకు పందిరి, ఫ్లోరింగ్, బాత్ రూమ్	బేర్-1, రేగు -1, చింత -1
27	గ్రామ కంఠం	గడిదేసి శ్రీను తండ్రి సత్యం	మెరక	1-32	--	తాటాకుల ఇల్లు, మట్టి గోడలు	చింత -1
28	గ్రామ కంఠం	అల్లి పుల్లయ్య తండ్రి బ్రహ్మయ్య	మెరక	4-82/a	129.17	తాటాకు ఇల్లు , గోడలు , వెదురు మాటే వాల్స్	----
29	గ్రామ కంఠం	అల్లి పద్మ భర్త వెంకన్న అల్లి మహేష్	మెరక	4-82/a	196.335	తాటాకు ఇల్లు , తాటాకు గోడలు , అట్టక, తాటాకు పందిరి	-----
30	గ్రామ కంఠం	బుగ్గ రామ కృష్ణ తండ్రి చిన్న పెంటయ్య	మెరక	1-42	664.613	తాటాకు ఇల్లు , మట్టి గోడలు , తాటాకు పందిరి , తాటాకు పశువుల పాక , మూడ్ గ్రైన్ స్టోరేజ్ రూమ్	జామ -4, మామిడి -1, సేరేడు -1
31	గ్రామ కంఠం	చనుగొండ రాంబాబు తండ్రి వెంకట స్వామి చానుగొండ రాజేష్ చానుగొండ రావలికా	మెరక	1-43	678.171	తాటాకు ఇల్లు , మట్టి గోడలు , సిసి ఫ్లోరింగ్ , తాటాకు పందిరి ,తాటాకు పశువుల పాక , మట్టి గ్రైన్ స్టోరేజ్ రూమ్, రేకుల పందిరి	సీతాఫలం-2, జామ-1, నిమ్మ-1
32	గ్రామ కంఠం	చనుగొండ ఆదినారాయణ తండ్రి వెంకటస్వామి	మెరక	---	1014.059	తాటాకు ఇల్లు , మట్టి గోడలు , తాటాకు పందిరి ,తాటాకు వంట శాల , సి.సి.ఫ్లోరింగ్, మట్టి గ్రైన్ స్టోరేజ్ రూమ్	జామ -2, సీతాఫలం -1
33	గ్రామ కంఠం	చనుగొండ రామ కృష్ణ తండ్రి ఆదినారాయణ	మెరక	1-44	296.010	తాటాకు ఇల్లు , తాటాకు గోడలు , అట్టక	సీతాఫలం -1
34	గ్రామ కంఠం	చనుగొండ నాగేశ్వ రావు తండ్రి వెంకటస్వామి చానుగొండ సీత	మెరక	1-35	848.095	తాటాకు ఇల్లు , మట్టి గోడలు , అట్టక , తాటాకు ఇల్లు , మట్టి గోడలు , అట్టక , తాటాకు పశువుల పాక	జామ -1, సీతాఫలం -2
35	గ్రామ కంఠం గ్రామ కంఠం	చనుగొండ మధు బాబు తండ్రి అర్జున్ చానుగొండ భరత్	మెరక మెరక	1-45	941.85	రేకుల ఇల్లు , సిరామిక్ ఫ్లోరింగ్ , కప్ బోయర్డ్స్ , ఎక్టర్నల్ ఫ్లోరింగ్ , రేకుల షెడ్ పెనాకా , గోడలు , మట్టి ఫ్లోరింగ్ , తాటాకు పశువుల పాక	సీతాఫలం-1, జామ-2, తాడి -1
36	గ్రామ కంఠం	చనుగొండ సురేష్ తండ్రి పెంటయ్య	మెరక	1-22	613.333	తాటాకు ఇల్లు , మట్టి గోడలు , అట్టక , తాటాకు పందిరి , తాటాకు పశువుల పాక	సీతాఫలం-1, జామ-1, మునగ-1, తాడి -1
37	గ్రామ కంఠం	సంద్రుగొండ పెంటయ్య భార్య వెంకట స్వామి	మెరక	1-50	208.283	తాటాకు ఇల్లు , మట్టి గోడలు , అట్టక	మునగ-1, కానుగా -1
38	గ్రామ కంఠం	కొడిశాల ప్రభాకర్ తండ్రి ముత్యం	మెరక	1-18	133.689	తాటాకు ఇల్లు , మతి గోడలు , అట్టక , తాటాకు వంట శాల	చింత -1, సీతాఫలం -2
39	గ్రామ కంఠం	కొడిశాల సాయికుమార్ తండ్రి ముత్యం	మెరక	1-47	352.629	తాటాకు ఇల్లు ,తాటాకు గోడలు , అట్టక	కానుగా -1
40	గ్రామ కంఠం	చనుగొండ ముత్తయ్య తండ్రి వెంకట స్వామి చానుగొండ మనోహర్	మెరక	1-30	415.598	తాటాకు ఇల్లు , మట్టి గోడలు , అట్టక , తాటాకు పందిరి , తాటాకు వంట శాల	సీతాఫలం -2,మామిడి-1, జామ -1
41	గ్రామ కంఠం	బందా లక్ష్మి దేవి భర్త శేషయ్య	మెరక	1-47	252.954	తాటాకు ఇల్లు ,తాటాకు గోడలు , అట్టక	నిమ్మ -1
42	గ్రామ కంఠం	యర్రమ్ వెంకన్న బాబు తండ్రి భిక్షాం	మెరక	1-15	488.255	తాటాకు ఇల్లు , బిఎం విత్ సిఎం , గోడలు, సిసి ఫ్లోరింగ్ , అట్టక తాటాకు పందిరి	జామ -2, మామిడి-1, సీతాఫలం-2, ఉసిరి -1
43	గ్రామ కంఠం	పావురాల మల్లికార్జున రావు తండ్రి వెంకటేశ్వరులు	మెరక	1-14	870.096	తాటాకు ఇల్లు , మట్టి గోడలు , సిసి ఫ్లోరింగ్ , తాటాకు పందిరి , తాటాకు పశువుల పాక , మట్టి గ్రైన్ స్టోరేజ్ రూమ్ .	జామ -2, మామిడి -1, కుంకుడు -1
44	గ్రామ కంఠం గ్రామ కంఠం గ్రామ కంఠం	బుగ్గ చుక్కమ్మ తండ్రి నరసయ్య బుగ్గ హైమవతి బుగ్గ వెంకటకుమార్	మెరక మెరక మెరక	1-57	299.670	రేకుల ఇల్లు	---
45	గ్రామ కంఠం	బుగ్గ రామరావు తండ్రి నరసయ్య సోములా గంగమ్మ	మెరక	1-56	611.247	రేకుల ఇల్లు , రేకుల షెడ్ పెనాకా , వాల్స్ , మట్టి ఫ్లోరింగ్ , తాటాకు పశువుల పాక , మట్టి గ్రైన్ స్టోరేజ్ రూమ్, సిమెంట్ ఫ్లోరింగ్, సిమెంట్ గోడలు, బాత్ రూమ్	సీతాఫలం -4, జామ -1
46	గ్రామ కంఠం	బుగ్గ చిన్న పెంటయ్య తండ్రి నరసయ్య	మెరక	1-8	1033.708	రేకుల ఇల్లు , రేకుల షెడ్ పెనాకా ,సి.సి. గోడలు, సిసి ఫ్లోరింగ్, తాటాకు పశువుల పాక , మట్టి గ్రైన్ స్టోరేజ్ రూమ్	సీతాఫలం -4
47	గ్రామ కంఠం	బుగ్గ వెంకన్న బాబు తండ్రి చిన్న పెంటయ్య	మెరక	1-11	226.044	తాటాకు ఇల్లు , వెదురు మాటే వాల్స్ , అట్టక	------
48	గ్రామ కంఠం	నకిరికంటి నరసింహులు తండ్రి ముక్కయ్య	మెరక	4-14	541.538	తాటాకు ఇల్లు , మట్టి గోడలు , అట్టక , తాటాకు పందిరి , తాటాకు వంట శాల , తాటాకు గోడలు	వేప, సీతాఫలం -1, చింత -1, నిమ్మ -1, మామిడి -1, జామ -1
49	గ్రామ కంఠం	నకిరిగంటి సత్యనారాయణ తండ్రి నరసింహరావు	మెరక		327.269	తాటాకు ఇల్లు , మట్టి గోడలు , అట్టక , తాటాకు వంట శాల మట్టి గ్రైన్ స్టోరేజ్ రూమ్, పశువుల పాక	మామిడి-1, జామ-1, నిమ్మ-1, సీతాఫలం-1
50	గ్రామ కంఠం	బుగ్గ సరోజినీ భర్త శ్రీను బుగ్గ మోహన్ రావు	మెరక	1-53	282.34	తాటాకు రూఫ్ ఇల్లు , మట్టి గోడలు , అట్టక , తాటాకు రూఫ్ పందిరి	సీతాఫలం -4, జామ -1, కొబ్బరి -1
51	గ్రామ కంఠం	నకిరికంటి రామకొండలు తండ్రి సత్యం	మెరక	1-54	139.932	తాటాకు ఇల్లు , మట్టి గోడలు , అట్టక	----
52	గ్రామ కంఠం	సోముల నారాయణ రావు తండ్రి సత్యనారాయణ	మెరక	4-76	331.316	రేకుల ఇల్లు , ఎక్స్టర్నల్ సిసి ఫ్లోరింగ్	సీతాఫలం -1, కానుగా -1, వేప -1, కుంకుడు -1,
53	గ్రామ కంఠం	దెయ్యాల ధనలక్ష్మి భర్త నాగశ్రీను	మెరక	1-2	597.695	రేకుల ఇల్లు , సిసి ఫ్లోరింగ్ , రేకుల పెనాకా , గోడలు , మట్టి ఫ్లోరింగ్ , ఆర్‌సిసి గ్రైన్ స్టోరేజ్ రూమ్ , వాటర్ హౌస్, గేట్స్ -2, బాత్ రూమ్, ఎక్స్టనల్ ఫ్లోరింగ్	సీతాఫలం -10, బత్తాయి-1, మామిడి -4, కొబ్బరి-1, సేరేడు-1
55	గ్రామ కంఠం	అల్లి వెంకట రమణ తండ్రి పెంటయ్య	మెరక	4-82/3	163.613	తాటాకు ఇల్లు , తాటాకు గోడలు , అట్టక	-----
54	గ్రామ కంఠం	బుగ్గ వెంకమ్మ భార్య వెంకమ్మ	మెరక	1-11	116.789	రేకుల ఇల్లు , ఫ్లోరింగ్	-----
56	గ్రామ కంఠం	బుగ్గ సంపతయ్య తండ్రి పెద పెంటయ్య	మెరక	1-17	738.54	ACC షీట్ రూఫ్ ఇల్లు, ఎక్టర్నల్ ఫ్లోరింగ్, ACC షీట్ షెడ్, డిడక్ట్ వాల్స్, మడ్ డిడక్ట్ ఫ్లోర్, గ్రైన్ స్టోరేజ్, తాడ్డ్ కిచెన్ షెడ్, గేట్, సిమెంట్ వాల్స్, ACC రేకుల ఇల్లు, తాడ్డ్ పశువులపాక, బాత్రూమ్, సిమెంట్ ఫ్లోరింగ్	జామ-1, చింత -1, మామిడి -1
57	గ్రామ కంఠం	దార్ల ముత్యాలు	మెరక	4-43	172.22	తెడ్డ్ రూఫ్ హౌస్, వెదురు చాప గోడలు	వేప-1, తాడి-10, చింత-1
58	గ్రామ కంఠం	పురాళ్ళ అనసూర్య భర్త సుందరం	మెరక	1-41	592.45	ఆర్‌సిసి బిల్డింగ్, మంగుళూర్ టైల్డ్ రూఫ్ హౌస్, మంగుళూర్ టైల్డ్ రూఫ్ హౌస్, కాంపౌండ్ వాల్, ఏసిసి షీట్ హౌస్	మామిడి-1, బేర్-1, సేరెడు-1
59	గ్రామ కంఠం	నకిరికంటి పోసరావు తండ్రి సత్యం	మెరక	1-51	406.341	ఏసిసి షీట్ రూఫ్ హౌస్, ఏసిసి షీట్ లాండ్రీ షాప్, తెడ్డ్ రూఫ్ పందిరి	సీతాఫలం-3, కొబ్బరి-1, జామ-1
60	గ్రామ కంఠం గ్రామ కంఠం	బండా వెంకటరమణ భర్త నాగేశ్వరరావు బండా నాగేశ్వరరావు	మెరక మెరక	4-55	527.43	తెడ్డ్ రూఫ్ హౌస్, గోడలు, అటక, తెడ్డ్ రూఫ్ పందిరి, తాటాకు పశువుల పాక	వేప -1
61	గ్రామ కంఠం గ్రామ కంఠం గ్రామ కంఠం	చానుగొండ చుక్కమ్మ భర్త అర్జున్ చానుగొండ రవి కుమార్ చానుగొండ వెంకటేశ్వర్లు	మెరక మెరక మెరక	4-20	131.45	తెడ్డ్ రూఫ్ హౌస్, వెదురు చాప గోడలు, గ్రైన్ స్టోరేజ్	
62	గ్రామ కంఠం గ్రామ కంఠం గ్రామ కంఠం	దార్ల సీతయ్య భర్త రాములు దార్ల చంద్రశేకర్ దార్ల రవీందర్	మెరక మెరక మెరక	1-39	248.56	తెడ్డ్ రూఫ్ హౌస్, వెదురు చాప గోడలు, గ్రైన్ స్టోరేజ్, తెడ్డ్ కిచెన్ షెడ్	నారింజ-1, బేర్-1, సుబాబుల్-1, రేగు-1, చింత-1
63	గ్రామ కంఠం	చనుగొండ సత్యనారాయన తండ్రి అర్జున్	మెరక	1-27	806.87	తాటాకు ఇల్లు , గోడలు , అట్టక , తాటాకు పశువుల పాక, తాటాకు పశువుల పాక	బూరిగా-1
64	గ్రామ కంఠం	దాసు రాజులు భార్య వెంకటేశ్వని	మెరక	---	475.98	ఆర్‌సిసి బిల్డింగ్ , మంగలూర్ టైల్డ్ రూఫ్ హౌస్ , మంగలూర్ టైల్డ్ రూఫ్ హౌస్ , కాంపౌండ్ వాల్స్	---
65	గ్రామ కంఠం	నకిరిగంటి శ్రీను తండ్రి సత్యం	మెరక	1-52	370.82	రేకుల ఇల్లు , తాటాకు పందిరి	----
66	గ్రామ కంఠం	గవర్నమెంట్ స్కూల్	మెరక	----	--	--	----
67	గ్రామ కంఠం	కాశీబోయిన రవి తండ్రి రాజులు	మెరక	1-58	1031.19	తాటాకు ఇల్లు , బిఎం విత్ సిఎం , వాల్స్, సిసి ఫ్లోరింగ్ , రేకుల పెనాకా, గోడలు, , మట్టి ఫ్లోరింగ్ , తాటకు పశువుల పాక	చింత -1, జామ -2, వేప -2, నారింజ -1

బొగ్గు గనులు, ఇనుపరాయి, పలక రాయి లేదా ఇతర ఖనిజ సంపద సదరు భూమిలో గాని లేదా ఒక ప్రత్యేక భాగములో గాని ఉంటే అటువంటి భూములలో ప్రాజెక్టు నిర్మాణమునకు అవసరమైన భూ భాగములను మాత్రమే త్రవ్వుట గాని, తొలగించుట గాని చేయవలెను.

సం/- **సి.వి.ప్రవీణ్ ఆదిత్య,** IAS, స్పెషల్ కలెక్టర్ (భూసేకరణ) (FAC), పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు, రాజమహేంద్రవరం

ఇ-వేలం అమ్మకపు ప్రకటన

ఈడెల్‌వీస్ అసెట్ రీకన్‌స్ట్రక్షన్ కంపెనీ లిమిటెడ్

CIN: U67100MH2007PLC174759
రిటైల్ సెంట్రల్ & రిజిష్టర్డు ఆఫీసు: ఇడెల్‌వీస్ హౌస్, ఆఫ్ సిఎస్‌టి రోడ్, కలిన, ముంబయి-400098.

ది సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 ("రూల్స్") యొక్క రూల్ 8(6)కు నియమాలతో చదువబడే ది సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద హామీచూపిన స్థిరాస్తుల అమ్మకం కొరకు ఇ-వేలం అమ్మకపు ప్రకటన.

ఇవ్వబడిన కాలంలో స్పష్టంగా పేర్కొన్న వివిధ ట్రస్టుల ట్రస్టీగా దీని సమర్థ్యం మేరకు ఇడెల్‌వీస్ అసెట్ రీకన్‌స్ట్రక్షన్ కంపెనీ లిమిటెడ్‌కు సెక్యూర్డ్ క్రెడిటర్ యొక్క ఆర్థిక సదుపాయాలు అసైన్‌చేయబడినవి. సదరు అసైన్‌మెంట్ అనుసరించి, ఇఎఆర్‌సి అసైనర్‌లోకి అడుగుడినాది మరియు సెక్యూర్డ్ క్రెడిటర్‌గా దీని హక్కులను వినియోగిస్తుంది. ఇఎఆర్‌సి, సెక్యూర్డ్ క్రెడిటర్‌గా, దీని సామర్థ్యం మేరకు, షార్ఫసీ యాక్ట్ యొక్క 13(4) క్రింద మరియు దాని క్రింది రూల్స్ క్రింద దిగువ హామీ చూపిన సెక్యూర్డ్ అసెట్స్‌ను స్వాధీనంచేసుకొన్నది.
ఇందుమూలంగా రుణగ్రహీతలు మరియు సర్వజనులకు మరియు ప్రత్యేకించి రుణగ్రహీత మరియు హామీదారులకు 30 రోజుల ప్రకటన ఇవ్వడమేమనగా, దిగువ వివరించిన హామీచూపిన స్థిరాస్తులు సెక్యూర్డ్ క్రెడిటర్ పేరున తాకట్టుపెట్టబడినవి, సెక్యూర్డ్ క్రెడిటర్ యొక్క అధీకృత అధికారి (ఎఓ) ద్వారా భౌతిక స్వాధీనంచేసుకొబడి, రుణగ్రహీత మరియు హామీదారు నుండి ఇఎఆర్‌సి ద్వారా స్వీకరించిన ఏవేని సొమ్ము కొరకు తీసివేసిన తదుపరి వడ్డీ మరియు ఇతర వ్యయాలు/ఖర్చులతోసహా ఇఎఆర్‌సికి అందు పేర్కొనబడిన దిగువ బాకీయున్న మొత్తాలను రికవరీచేయుట కొరకు **"ఏది ఎక్కడ ఎలా ఉన్నది అది అక్కడ అలాగే"** ప్రాతిపదికన **విక్రయించబడుతుంది.** ప్రతి ఆస్తి కొరకు రిజర్వు ధర మరియు ధరావత్తు డిపాజిట్ ఇందు దిగువ పేర్కొనబడినవి.

వేలం కొరకు పెట్టిన సెక్యూర్డ్ అసెట్ వివరాలు:

క్ర. సం.	రుణ ఖాతా నం./ విక్రయిస్తున్న సంస్థ	రుణగ్రహీత/ సహ-రుణగ్రహీత పేరు	ట్రస్ట్ పేరు	బ్యాంకు & బ్రాంచి పేరు, రుణఖాతా నంబరు & ఐఎఫ్ఎస్‌సి కోడ్	20.01.2023 నాటికి బకాయి వున్న మొత్తాలు రూ.లలో	రిజర్వ్ ధర (ఐఎన్ఆర్ లో)	ధరావత్తు (ఇఎండి) రూ.లలో	వేలం తేది & సమయం	స్వాధీనం విధానం
1	LVI-JSTH0000074566/EHFL	1. శ్రీ మహ్మద్ రియాజ్ ("రుణగ్రహీత"), 2. శ్రీమతి మహ్మద్ సమీనా ("సహ-రుణగ్రహీత")	EARC TRUST SC 459	ఐసిఐసిఐ బ్యాంక్ లిమిటెడ్, నారిమన్ పాయింట్ 000405134157 ICIC0000004	Rs. 21,48,963.93	Rs. 11,50,000	Rs. 1,15,000	23.02.2023 at 4:00 PM	భౌతికం

తాకట్టుపెట్టిన ఆస్తి వివరణ: కృష్ణా జిల్లా, పటమట సబ్-రిజిస్ట్రార్, పెనమలూరు మండలం, పెద్దపులిపాక గ్రామం& గ్రామ పంచాయతి, ఆర్.ఎస్.నం.178లో 238చ.గ.లు లేదా 199చ.మీ.ల విస్తీర్ణంతోగల ఆస్తి మొత్తం. ఆస్తికి సరిహద్దులు: ఉత్తరం: పంచాయత్ రోడ్డు, దక్షిణం: ఎం. శేషయ్య ఆస్తి, తూర్పు: కాశి అన్నపూర్ణమ్మ ఆస్తి, పడమర: షేక్ చాను ఆస్తి. అన్ని ఈసిమెంట్ హక్కులతో అసంపూర్తి స్థితిలో 25చ.అ.ల పార్కింగ్ ఏరియాతోపాటు 650చ.అ.ల ప్లింత్ ఏరియాతో 23చ.గ.ల విస్తీర్ణపు విడదీయలేని భాగం, పటమట సబ్-రిజిస్ట్రార్ క్రింద పెద్దపులిపాక గ్రామం& గ్రామపంచాయతి, శ్రీ వెంకట రమణ నిలయం యొక్క రెండవ అంతస్తులోని ఫ్లాట్ నం: ఎస్.ఎఫ్.1తో ఆస్తి. ఆస్తికి సరిహద్దులు: **ఉత్తరం:** ఈ ఫ్లాటు మరియు ఎస్.ఎఫ్.2 మధ్య ఉమ్మడి గోడ; **దక్షిణం:** ఒపెన్ టు స్కై; **తూర్పు:** మెట్లు & ఉమ్మడి కారిడార్; **పడమర:** ఒపెన్ టు స్కై.

క్ర. సం.	రుణ ఖాతా నం./ విక్రయిస్తున్న సంస్థ	రుణగ్రహీత/ సహ-రుణగ్రహీత పేరు	ట్రస్ట్ పేరు	బ్యాంకు & బ్రాంచి పేరు, రుణఖాతా నంబరు & ఐఎఫ్ఎస్‌సి కోడ్	20.01.2023 నాటికి బకాయి వున్న మొత్తాలు రూ.లలో	రిజర్వ్ ధర (ఐఎన్ఆర్ లో)	ధరావత్తు (ఇఎండి) రూ.లలో	వేలం తేది & సమయం	స్వాధీనం విధానం
2	H443HHL0174229, H443HLT0183034, H443VPL0183728	1. శ్రీ గంట కేసవ రావు ("రుణగ్రహీత") 2. శ్రీమతి గంట దుర్గ ("సహ-రుణగ్రహీత")	EARC TRUST SC 422	ఐసిఐసిఐ బ్యాంక్ లిమిటెడ్, నారిమన్ పాయింట్ 000405124814 ICIC0000004	Rs. 35,82,580.43	Rs. 25,00,000	Rs. 2,50,000	23.02.2023 at 3:30 PM	భౌతికం

తాకట్టుపెట్టిన ఆస్తి వివరణ: గుంటూరు జిల్లా, మంగళగిరి మండలం, ఆత్మకూర్ గ్రామం వద్ద ఎస్ఆర్ఒ మంగళగిరి వద్ద మరియు సర్వే నం.169/1, 169/1ఎ లో 209చ.గ.ల విస్తీర్ణంలో 34.83చ.గ.ల విడదీయలేని భాగం మరియు సరిహద్దులు: తూర్పు: 20అ.ల వెడల్పు రోడ్డు, దక్షిణం: ముసనం నిర్మల కుమారి ఆస్తి, పడమర: తాడిబోయిన వేంకటేశ్వర రావు ఆస్తి, ఉత్తరం: బాతుల కనకదుర్గ ఆస్తి. పై పేర్కొన్నట్లుగా సైటులో నిర్మించిన మరియు 100చ.అ.ల పార్కింగ్ ఏరియా, ఉమ్మడి ఏరియా, 925చ.అ.ల ప్లింత్ ఏరియాతో శ్రీ పద్మావతి రెసిడెన్సీ యొక్క రెండవ అంతస్తులోని ఫ్లాట్ నం.301. మరియు **సరిహద్దులు: తూర్పు:** ఉమ్మడి కారిడార్, మెట్లు, లిఫ్టు, **దక్షిణం:** ఒపెన్ టు స్కై, **పడమర:** ఒపెన్ టు స్కై, **ఉత్తరం:** ఒపెన్ టు స్కై.

వేలం ప్రక్రియకు చెందిన ముఖ్యమైన సమాచారం:

1	డ్రాఫ్టులన్నీ కూడా ముంబయి వద్ద చెల్లుబడునట్టుగా పై పేర్కొన్న ట్రస్ట్ పేరున తీయవలెను.	
2	ధరావత్తు దాఖలుచేయుటకు చివరి తేది	వేలం తేదీకి 1 రోజు ముందు స్వీకరించబడును
3	బిడ్స్ సమర్పించుట కొరకు ప్రదేశం	ఇడెల్‌వీస్ హౌస్, ముంబయి.
4	వేలం ప్రదేశం (వేలం కొరకు వెబ్‌సైట్)	ఇ-వేలం (https://auction.edelweissarc.in)
5	ఫోన్ నం.లతో సంప్రదించాల్సిన వ్యక్తుల పేర్లు	మహ్మద్ ఆరిఫ్ : 8828215470, అజయ్ పి కుమార్ : 9867945407
6	ఆస్తి పరిశించు తేది & సమయం	ముందస్తు అనుమతి ప్రకారం

అమ్మకం యొక్క వివరణాత్మక నియమాలు& నిబంధనల కొరకు, దయచేసి ఇఎఆర్‌సి యొక్క వెబ్‌సైట్ అనగా., https://auction.edelweissarc.in లో ఇవ్వబడిన లింకును రెఫర్‌చేయండి.

ప్రదేశం: ఆంధ్రప్రదేశ్ & తెలంగాణ
తేది: 20.01.2023

సం/- అధీకృత అధికారి
ఈడెల్‌వీస్ అసెట్ రీకన్‌స్ట్రక్షన్ కంపెనీ లిమిటెడ్ తరపున

Edelweiss | ASSET RECONSTRUCTION
Ideas create, values protect

సంపాదకీయం

పటిష్టంగా 'సబ్‌ప్లాన్'

షెడ్యూలు కులాలు, షెడ్యూలు తెగల సంక్షేమం, సుస్థిరాభివృద్ధికి జనాభా దామాషాలో నిధులు కేటాయించి ఖర్చు చేసేందుకు ఉద్దేశించిన ఎస్‌సి, ఎస్‌టి ఉప ప్రణాళిక చట్టం కాలపరిమితిని రాష్ట్ర ప్రభుత్వం మరో పదేళ్లు పొడిగించడం హర్షణీయం. ఈ నెల 23తో యాక్ట్ గడువు ముగుస్తున్న తరుణంలో సర్కారు ఆదివారం ఆర్డినెన్స్ జారీ చేసింది. సబ్‌ప్లాన్ చట్టానికి కాల వ్యవధి ముగుస్తున్నా పొడగింపుపై ప్రభుత్వం ఉదాసీనంగా ఉండటంతో కెవిపిఎస్ సహా దళిత, గిరిజన సంఘాలు, ప్రజాసంఘాలు, వామపక్షాలు ఆందోళనలు చేశాయి. ఆ నేపథ్యంలోనే ప్రభుత్వం అత్యయిక ఉత్తర్విచ్చింది. ఇది పోరాట విజయం. ఆర్డినెన్స్ అనేది తాత్కాలికం. ఆరు మాసాల్లో అసెంబ్లీలో చట్ట రూపం ఇస్తేనే పూర్తి స్థాయి చట్టం అవుతుంది. ప్రభుత్వం నిబద్ధత కనబర్చాలి. ఎస్‌సి, ఎస్‌టిలు అభివృద్ధికి ఆమడ దూరంలో వివక్షకు గురవుతున్నారని, మిగతా వారితో సమానంగా వారి అభ్యున్నతి లేదని, జనాభా ప్రాతిపదికన బడ్జెట్‌లో నిధులు కేటాయించాలని ఉమ్మడి రాష్ట్రంలో ఇతర ప్రజాసంఘాలు, పార్టీల మద్దతుతో కెవిపిఎస్ సుదీర్ఘ ఉద్యమాలు చేసింది. ఆ ఫలితంగా అప్పటి ప్రభుత్వం 2013 జనవరిలో సబ్‌ప్లాన్ చట్టం తీసుకొచ్చింది. 2015 వరకు నియమ నిబంధనలు రూపొందలేదు. రూల్స్ వచ్చాక అమలు మొదలైంది.

కేంద్రంలో బిజెపి రాగానే ప్రణాళికా సంఘం రద్దు కావడంతో బడ్జెట్‌లో ప్లాన్, సబ్ ప్లాన్ పదాలు మాయమయ్యాయి. నీతిఆయోగ్ నియమాలతో 2017 నుంచి ఎస్‌సి, ఎస్‌టి కాంపొనెంట్ పేరిట నిధులు కేటాయిస్తున్నారు. రాష్ట్రంలో వలెనే కేంద్రంలోనూ సబ్‌ప్లాన్ చట్టం తీసుకొస్తేనే ఆ వర్గాల అభివృద్ధికి కొంతైనా గ్యారంటీ ఉంటుంది. వచ్చే పార్లమెంట్ సమావేశాల్లో సబ్ ప్లాన్ బిల్లును మోడీ సర్కారు తేవాలి. అందుకు రాష్ట్ర ప్రభుత్వం కేంద్రంపై ఒత్తిడి చేయాలి. ప్రణాళికా సంఘాన్ని ఎత్తేయడంతో అభివృద్ధి ప్రణాళికాబద్ధంగా జరగట్లేదు. ప్రణాళికాసంఘాన్ని కేంద్రం పునరుద్ధరించాలి. అందుకు రాష్ట్ర సర్కారు కృషి చేయాలి. కేంద్రం ఎస్‌సి, ఎస్‌టిల కోసం పలు ప్రాయోజిత పథకాలను అమలు చేస్తోంది. వాటికి రాష్ట్రం తన వాటా నిధులను మ్యాచ్ చేస్తేనే అమలవుతాయి. రాష్ట్రం సకాలంలో జమ చేయనందున కొన్ని స్కీంలు ముందుకు సాగట్లేదు. ఆ వర్గాలకు లబ్ధి చేకూరట్లేదు. తన వాటా నిధులిచ్చి ఆగిపోయిన స్కీంలను గాడిలో పెట్టడం రాష్ట్ర ప్రభుత్వ బాధ్యత.

ఎస్‌సి, ఎస్‌టిలకు కేటాయించిన నిధులు వందకు వంద శాతం ఆ వర్గాల ప్రయోజనాలకే ఖర్చు చేయాలన్న సబ్ ప్లాన్ చట్ట స్ఫూర్తి ఆచరణాత్మకం కావట్లేదు. ఈ సంవత్సరం కేటాయించిన నిధులు మిగిలిపోతే తదుపరి ఏడాది నిధులతో కలిపి ఖర్చు చేయడం లేదు. ఎస్‌సి, ఎస్‌టి నివాసిత ప్రాంతాల్లో కాకుండా వేరే ప్రాంతాల్లో సబ్‌ప్లాన్ నిధులు వ్యయం చేసే సందర్భంలో ఆ వర్గాల జనాభా ప్రాతిపదికన వ్యయం చేయట్లేదు. నిధుల కేటాయింపులు, ఖర్చు విషయంలో జవాబుదారీతనం లేదు. మిగతా ప్రజలతో సమానంగా ఎస్‌సి, ఎస్‌టి వ్యక్తులు, కుటుంబాలు, ప్రాంతాలు అభివృద్ధి చెందే వరకు చట్టం ఉండాలన్న డిమాండ్ బలంగా వినిపిస్తోంది. అసెంబ్లీలో చట్టం ఆమోదించే సమయంలో ప్రభుత్వం ఈ లోపాలు సరిచేసి అవసరమైన సవరణలు చేస్తే ఎస్‌సి, ఎస్‌టిల అభ్యున్నతికి మరింత ఉపయుక్తంగా ఉంటుంది. వైసిపి ప్రభుత్వంలో సబ్‌ప్లాన్ నిధులను ఎస్‌సి, ఎస్‌టిల ప్రత్యేక ప్రయోజనాలకు కాకుండా నవరత్నాల వంటి సాధారణ పథకాలతో కలిపి ఖర్చు చేస్తున్నారు. ఎ.పి.లో ఎస్‌సిల జనాభా 16.4 శాతం కాగా ఎస్‌టిల జనాభా 5.3 శాతం. ఆ మేరకు బడ్జెట్‌లో నిధులు కేటాయించట్లేదు. కోతలు పడుతున్నాయి. ప్రభుత్వం ఈ విషయంపై ఆత్మపరిశీలన చేసుకొని సరిదిద్దుకోవాలి. పారదర్శకత పాటించాలి. ఎస్‌సి, ఎస్‌టిలు ఆత్మగౌరవంతో తలెత్తుకు తిరిగేందుకు దోహదపడే భూమి కొనుగోలు, స్వయం ఉపాధి పథకాలను పక్కాగా అమలు చేయాలి. ఎస్‌సి, ఎస్‌టిలు ఆర్థికంగా, సామాజికంగా, విద్య, ఉపాధి పరంగా ముందడుగు వేయడానికి సబ్‌ప్లాన్ చట్టం ఊతం వంటింది. ప్రభుత్వం చట్టాన్ని పటిష్టంగా అమలు చేయడమే ఆ వర్గాలకు చేసే ఉపకారం.

మహనీయుల మాట

పెట్టుబడిదారీ వ్యవస్థలో అంతర్గతంగా దాగివున్న వైరుధ్యాలు, దాని పుట్టుకనాడు పిండప్రాయంలో వున్న వైరుధ్యాలు... పెట్టుబడిదారీ వ్యవస్థతో పాటే పెరుగుతున్నాయి. ఈనాడు పెరిగిన ఉత్పత్తి శక్తులు ప్రస్తుత ఉత్పత్తి సంబంధాల్లో ఒదగలేక కొత్త సంబంధాలను కోరుతున్నాయి. పెట్టుబడిదారీ కవచం భళ్లున పగలాల్సిందే.

- నికొలాయ్ బుఖారిన్,
రష్యన్ కమ్యూనిస్టు పార్టీ ఆర్థిక విధాన రూపశిల్పి.

ప్రజా సంక్షేమం - వక్రభాష్యాలు

"ఫాసిస్టు, నయా ఫాసిస్టు లేదా అర్ధ ఫాసిస్టు ధోరణులు "మితవాద" పాపులిజం పేర చెలామణి అవుతున్నవాటన్నింటికీ ఉన్న ప్రధాన లక్షణం ప్రజానీకానికి ఏవిధమైన ఆర్థిక ప్రయోజనాలనూ కల్పించకపోవడమే. దానికి భిన్నంగా "వామపక్ష" పాపులిజం సంక్షేమ చర్యలను ప్రభుత్వాలు అమలు చేయాలని డిమాండ్ చేస్తుంది. కనీసం ప్రజలకు ఆర్థిక సహాయాన్నైనా అందించమని కోరుతుంది. ఈ రెండు రకాలనూ ఒకే గాటన కట్టడం, పైగా పాపులిజం అనేదే తప్పు అని చిత్రీకరించడం ద్వారా నయా ఉదారవాదం ప్రజలకు ఏవిధంగానైనా ఆర్థిక సదుపాయాలనూ కలుగజేయడమే తప్పు అన్నవైఖరిని అనుసరిస్తోంది."

ప్రభాత్ పట్నాయక్

పరస్పరం భిన్నమైన వర్గాలు ఒక సమాజంలో ఉన్నప్పుడు అక్కడ పాలక వర్గానికి తాను సాగించే వర్గ అణచివేతను సమర్థించుకోవడం అవసరం. అందుకు వీలుగా ఉండే చర్చను అది ప్రచారంలో పెడుతుంది. అటువంటి చర్చకు కొన్ని పదాలను ప్రత్యేకంగా అది ముందుకు తెస్తుంది. నయా ఉదారవాదం కూడా తనకు అనుకూలంగా ఉండే విధంగా ఒక చర్చను ముందుకు తెచ్చింది. ఆ చర్చలో తరచూ ఉపయోగిస్తున్న ఒక పదం "పాపులిజం" (ఓట్ల కోసం చేపట్టే ప్రజాకర్షక విధానాలు అంటూ కొందరు ఈసడించుకునేది). ఈ పదానికి మీడియాలో అధిక ప్రాచుర్యం లభిస్తోంది. నయా ఉదారవాద విధానాల వలన ఎక్కువగా లబ్ధి పొందిన ఉన్నత మధ్యతరగతి వర్గాల ప్రజలు ఈ విధానాలనే కొనసాగాలని బలంగా కోరుకుంటున్నారు కనుక వారిద్వారా ఈ పదాన్ని ఎక్కువగా ప్రచారంలో పెడుతున్నారు. ఈ పదానికి వాస్తవంలో మంచి అర్థమే ఉంది. కాని దానిని ఎంతగా వక్రీకరిస్తున్నారంటే అభ్యుదయ భావాలు ఉండి సవ్యంగా ఆలోచించగల వ్యక్తులు సైతం దాని వక్రభాష్యాల ప్రభావానికి లోనవుతున్నారు. కార్పొరేట్ మీడియా ఆ పదానికి చెప్తున్న నికృష్టమైన అర్థంలోనే వాళ్ళు కూడా దానిని ఉపయోగిస్తున్నారు.

ఇంతకూ ఈ "పాపులిజం" అన్న పదం నయా ఉదారవాద మేథావులు కనిపెట్టినది కాదు. చాలా కాలం ముందునుంచే దీనిని వాడడం జరుగుతోంది. రష్యన్ మార్క్సిస్టులు, లెనిన్ కూడా...నరోద్నిక్కులను ఉద్దేశించి "పాపులిస్టులు" అన్న పదాన్ని ఉపయోగించేవారు. ప్రజలలో వివిధ వర్గాలు ఉన్నప్పటికీ, ఆ తేడాలు ఏవీ పరిగణనలోకి తీసుకోకుండా అందరినీ ఒకే గాటన కడుతూ నరోద్నిక్కులు "ప్రజలు" అన్న పదాన్ని ఉపయోగించేవారు. ఆ విధంగా ప్రజల నడుమ ఉండే వర్గ విభేదాలపట్ల విచక్షణ పాటించని ధోరణిని ఎత్తిచూపడానికి నరోద్నిక్కులను పాపులిస్టులు అని అన్నారు. దానర్థం "ప్రజలు" అనేవారిని కించపరచడం ఎంతమాత్రమూ కాదు. కార్మికులను, రైతాంగాన్ని కలిపి చెప్పడానికి లెనిన్ "శ్రామిక ప్రజలు" అన్న పదాన్ని తానే ఉపయోగించాడు. తక్కిన ప్రజలకు, వీరికి నడుమ ఉన్న తేడా చెరిగిపోకుండా ఉండాలనే ఆ విధంగా ఉపయోగించాడు. ఐతే నయా ఉదారవాదం ఇప్పుడు ఈ పాపులిజం అన్న పదాన్ని వేరే అర్థాలతో వాడుతోంది. మత దురహంకారాన్ని రెచ్చగొట్టి శ్రామిక ప్రజల్లోని ఏ తరగతినైనా సమీకరించడానికి పూనుకుంటే దానినీ పాపులిజం అనే అంటోంది. మరోపక్క వారిని ఆర్థికంగా ఆదుకునే చర్యలు ఏవి చేపట్టినా వాటినీ పాపులిజం అనే అంటోంది.

ఫాసిస్టులు, అర్ధ ఫాసిస్టులు తాము ప్రజలపై సాగిస్తున్న అణచివేతను కప్పిపుచ్చుకోడానికి ఇచ్చే పిలుపులనూ పాపులిజం అని అంటున్నారు. మరోవైపు ఆ ప్రజలు తమపై సాగుతున్న అణచివేతనుండి కొంత ఊరట పొందడం కోసం చేసే ప్రయత్నాలనూ పాపులిజం అనే అంటున్నారు. మొదటి తరహాను మితవాద పాపులిజం అని, రెండో తరహాను వామపక్ష పాపులిజం అని అంటున్నారు. ఈ విధంగా చేయడం సైద్ధాంతికంగా బుద్ధిమాంద్యాన్ని కలిగించడమే కాదు, "మితవాద" పాపులిజం తోబాటు, "వామపక్ష" పాపులిజాన్ని కూడా అపవిత్రమైనదిగా చిత్రీకరించడానికి దారి తీస్తోంది. రెండింటినీ ఒకే గాటన కడుతోంది. ఈ రెండు ధోరణులూ తప్పు అని, ఈ రెండింటికీ నడుమ ఒక మధ్యేవాద ధోరణి (ఉదారవాద బూర్జువా ధోరణి) ఉందని, అదే సరైన ధోరణి అన్న ప్రచారం జోరుగా సాగుతోంది. రష్యన్ మార్క్సిస్టులు ఒకానొక సైద్ధాంతిక చర్చలో "ప్రజలు" అనే పదాన్ని అవగాహన చేసుకోవడం ఎలా అన్న సందర్భంలో ఉపయోగించిన "పాపులిజం" అనే పదం ఇప్పుడు తప్పుడు అర్థంలో వాడుతున్నారు. ఉదారవాద బూర్జువా సిద్ధాంతమే చాలా విశిష్టమైనది అన్న అభిప్రాయాన్ని కలిగించడానికి ఈ విధంగా చేస్తున్నారు.

వాస్తవానికి ఇందిరాగాంధీ ఒక ఎన్నికలలో 'గరీబీ హఠావో' నినాదాన్ని ఇచ్చి విజయం సాధించారు. ఆ పేదరికాన్ని ఆమె తగ్గించలేదన్నది వేరే విషయం. కాని ఆ నినాదాన్ని ఆమె అమలు చేయనందుకు విమర్శించారే తప్ప ఆ నినాదమే తప్పు అని ఎవరూ అనలేదు.

ఇదేదో గందరగోళం మాత్రమే అని అనుకోవద్దు. చాలా స్పష్టంగా వాళ్ళు ప్రజల్ని తప్పుదోవ పట్టించాలని ప్రయత్నిస్తున్నారు. ఫాసిస్టు, నయా ఫాసిస్టు లేదా అర్ధ ఫాసిస్టు ధోరణులు "మితవాద" పాపులిజం పేర చెలామణి అవుతున్నవాటన్నింటికీ ఉన్న ప్రధాన లక్షణం ప్రజానీకానికి ఏవిధమైన ఆర్థిక ప్రయోజనాలనూ కల్పించకపోవడమే. దానికి భిన్నంగా "వామపక్ష" పాపులిజం సంక్షేమ చర్యలను ప్రభుత్వాలు అమలు చేయాలని డిమాండ్ చేస్తుంది. కనీసం ప్రజలకు ఆర్థిక సహాయాన్నైనా అందించమని కోరుతుంది. ఈ రెండు రకాలనూ ఒకే గాటన కట్టడం, పైగా పాపులిజం అనేదే తప్పు అని చిత్రీకరించడం ద్వారా నయా ఉదారవాదం ప్రజలకు ఏవిధంగానైనా ఆర్థిక సదుపాయాలనూ కలుగజేయడమే తప్పు అన్నవైఖరిని అనుసరిస్తోంది. ఆ విధంగా ప్రజలకు రాయితీలను కల్పించే విధానాలను విడనాడాలని, దానికి బదులుగా ప్రభుత్వాలు జిడిపి వృద్ధి సాధించడంమీదనే దృష్టి సారించాలని ప్రబోధిస్తుంది. ప్రజా సంక్షేమ చర్యలను చేపడట్టడం వలన వృద్ధికి కావలసిన ఆర్థిక వనరులు లేకుండా పోతాయని, అటువంటి సంక్షేమ చర్యలను అమలు చేయడం వృధా ఖర్చు మాత్రమే అని, కేవలం ఎన్నికలలో లబ్ధి పొందడం కోసం మాత్రమే అటువంటి సంక్షేమ చర్యలను కొన్ని రాజకీయ పార్టీలు చేపడతాయని ప్రచారం చేస్తుంది. సమాజంలోని ఆర్థిక అసమానతలను తగ్గించే దిశగా ప్రభుత్వం ఏ చర్యలు చేపట్టినా, అవన్నీ తెలివితక్కువ చర్యలేనన్న నిర్ధారణకు ఈ నయా ఉదారవాద తర్కం దారి తీస్తుంది.

నయా ఉదారవాద వ్యవస్థను ఈ విధమైన చర్చ పూర్తిగా సమర్థిస్తుంది. ఈ నయా ఉదారవాద విధానాలు అమలు కాకమునుపు సమాజంలోని ఆర్థిక అసమానతలను తగ్గించాలన్న అంశాన్ని ఎవరైనా చర్చనీయాంశం చేస్తే దానిని ఎవరూ విమర్శించేవారు కాదు. వాస్తవానికి ఇందిరాగాంధీ ఒక ఎన్నికలలో 'గరీబీ హఠావో' నినాదాన్ని ఇచ్చి విజయం సాధించారు. ఆ పేదరికాన్ని ఆమె తగ్గించలేదన్నది వేరే విషయం. కాని ఆ నినాదాన్ని ఆమె అమలు చేయనందుకు విమర్శించారే తప్ప ఆ నినాదమే తప్పు అని ఎవరూ అనలేదు. దేశ జిడిపిలో కేవలం 5 శాతాన్ని పూర్తిగా పేదరిక నిర్మూలనకు కేటాయించగలిగితే పేదరికమే లేకుండా పోతుందని అమర్త్యసేన్ ఎప్పుడూ చెప్తూండేవారు. ఆర్థిక వ్యవస్థ ప్రభుత్వ నియంత్రణలో నడిచిన కాలంలో పేదరిక నిర్మూలన ప్రభుత్వ ప్రధాన కర్తవ్యాలలో ఒకటిగా ప్రాధాన్యత కలిగివుండేది. నయా ఉదారవాద వ్యవస్థ వచ్చాక ఆదాయాల్లో, సంపదలో అసమానతలు తగ్గేమాట అటుంచితే విపరీతంగా పెరిగిపోయాయి. ఆ అసమానతలను తగ్గించడం ఎలా అన్నది వాస్తవానికి ప్రధాన ఎజెండాగా ఉండాలి. కాని ఆ విధంగా లేదు. ఆ కర్తవ్యానికి "పాపులిజం" అన్న పేరు తగిలించి అదేదో పనికిమాలిన కర్తవ్యం అన్నట్టు ప్రచారం చేస్తున్నారు. సమానత్వం సాధించడం అనే ఆదర్శాన్ని కార్పొరేట్ పెట్టుబడి చీదరించుకుంటోంది. ఆ కార్పొరేట్లకి తోడుగా ఈ మధ్య లాభపడుతున్న ఉన్నత మధ్యతరగతి వర్గం కూడా పేదలకు అందించే ఆర్థిక సహాయాలను పనికిమాలిన చర్యలుగా అభివర్ణిస్తూ ప్రచారం చేస్తోంది.

సమానత్వం సాధించడం అనే ఆదర్శాన్ని కార్పొరేట్ పెట్టుబడి చీదరించుకుంటోంది. ఆ కార్పొరేట్లకి తోడుగా ఈ మధ్య లాభపడుతున్న ఉన్నత మధ్యతరగతి వర్గం కూడా పేదలకు అందించే ఆర్థిక సహాయాలను పనికిమాలిన చర్యలుగా అభివర్ణిస్తూ ప్రచారం చేస్తోంది.

బూర్జువా ఆర్థిక విధానంలో ఎప్పుడూ ఆర్థికవృద్ధికే అధిక ప్రాధాన్యత ఉంటుంది. ప్రభుత్వం ఆర్థిక వ్యవస్థలో జోక్యం చేసుకోవడం వలన ఆర్థికవృద్ధికి అది ఆటంకంగా ఉంటుంది అని ఆడం స్మిత్ ఎప్పుడూ వాదించేవాడు. ఆర్థికవృద్ధి ఫలితాలు శ్రామికవర్గానికి చేరవు అని అతనికి బాగా తెలుసు. దేశ సంపదను నిరంతరం పెంపొందించడమే ఒక లక్ష్యంగా ఉండాలన్నది అతని దృక్పథం. అతనికన్నా ముందరి ఆర్థికవేత్తల మాదిరిగా అతను సంపద అంటే బంగారమూ వెండీ అని భావించలేదు. సరుకులను ఉత్పత్తి చేసే సాధనాలను (యంత్రాలు, ముడిసరుకు వగైరా) కలిగివుండడమే సంపద అని ఆడం స్మిత్ భావించాడు. డేవిడ్ రికార్డో కూడా ఉత్పత్తి సాధనాలను పెంచుకోవడమే ప్రధానం అని భావించాడు. కాని ఆ విధంగా సంపదను పెంచినందువలన కార్మికులకు ఎటువంటి ప్రయోజనమూ చేకూరదు అన్న సంగతి రికార్డో కూ తెలుసు.

సంపద వృద్ధి వలన కార్మికవర్గానికి ఎటువంటి ప్రయోజనమూ ఉండదని ఆడం స్మిత్, రికార్డో ఎందుకు భావించారు ? ఒకవేళ కార్మికవర్గం సంపద వృద్ధి ఫలితంగా ప్రయోజనం పొందితే అది ఆ కార్మికవర్గ జనాభా పెరుగుదలకు దారి తీస్తుందని, అందుచేత కార్మివర్గానికి ప్రయోజనం కలగాలంటే వారి జనాభా పెరగకుండా నియంత్రించాలని వారు తలచారు. ఐతే ఆ జనాభా నియంత్రణ అన్నది ఆ కార్మికుల చేతుల్లో మాత్రమే ఉన్న విషయం. సాంప్రదాయ ఆర్థికవేత్తలు మాత్రం కార్మికుల స్థితిగతులు మెరుగుపడాలని, అందుకోసం వారు జనాభాను నియంత్రించాలని కోరుకున్నారు. మొత్తం మీద పెట్టుబడిదారీ వృద్ధి అనేది కార్మికులకు దానివలన ప్రయోజనం కలుగుతుందా లేదా అన్నదానితో నిమిత్తం లేకుండా నిరాటంకంగా సాగిపోవాలనే పెట్టుబడిదారీ ఆర్థికవేత్తలు విశ్వసించారు.

ఐతే ప్రస్తుతం నయా ఉదారవాద ఆర్థికవేత్తలు చెప్తున్నది వేరు. కార్మికుల పరిస్థితులు ఇప్పుడు దిగజారిపోవడానికి కారణం వారి జనాభా పెరిగిపోవడమే అని ఎవరూ విశ్వసించడంలేదు. ప్రభుత్వం శ్రామికుల ఆదాయాలను పెంచడానికి వారికి అనుకూలంగా చర్యలు చేపడితే వారి స్థితిగతులు మెరుగుపడతాయన్న విషయం అందరికీ తెలిసినదే. కాని ఆ విధంగా చేయడం వలన ఆర్థిక వృద్ధి దెబ్బ తింటుందన్న కొత్త వాదనను నయా ఉదారవాద ఆర్థికవేత్తలు ముందుకు తెస్తున్నారు. గతకాలపు సాంప్రదాయ ఆర్థికవేత్తలకు శ్రామికవర్గ పరిస్థితుల పట్ల సానుభూతి అయినా ఉండేది. కాని నయా ఉదారవాద ఆర్థికవేత్తలకు మాత్రం ఆ సానుభూతి కూడా లేదు. పెట్టుబడిదారీ వర్గం మాదిరిగానే వారు కూడా శ్రామికవర్గం పట్ల శత్రుపూరిత వైఖరినే అనుసరిస్తున్నారు.

"పాపులిస్టు చర్యలు" అంటూ (పత్రికల్లో ప్రజాకర్షక విధానాలు అంటారు) ఈ నయా ఉదారవాదులు సంక్షేమచర్యలను చీదరించుకోవడం, ఆ విధమైన చర్యలను విడనాడి కేవలం వృద్ధి పైనే దృష్టి పెట్టాలని చెప్పడం పేదలమీద దాడిని అంతకంతా తీవ్రతరం చేస్తుంది. ఒకపక్క ఆ పేదలకు అందవలసిన ప్రభుత్వ సహాయం అందకుండా నిరోధించి వారి జీవన ప్రమాణాలను దెబ్బ తీస్తుంది. మరోవైపు ఆర్థికవృద్ధి పేరుతో చేపట్టే కొత్త ప్రాజెక్టులు రైతులను నిర్వాసితులుగా మారుస్తాయి, ప్రజలను వారి ఊళ్ళకు దూరం చేస్తాయి. కొత్త ప్రాజెక్టులవలన కొన్ని కొత్త రకాల ఉద్యోగాలు రావచ్చు. కాని వాటిలో ఈ నిర్వాసితులకు దక్కేవి మాత్రం చాలా తక్కువ. పైగా, కొత్తగా ఏర్పడే ఉపాధి అవకాశాలు ప్రాజెక్టుల కారణంగా దెబ్బ తిన్న ఉపాధి అవకాశాలకన్నా తక్కువగా ఉంటాయి. ఇక నిర్వాసితులకు కల్పిస్తామని చెప్పిన పునరావాసపు హామీలలో వాస్తవరూపం ధరించేవి చాలా స్వల్పం. రైతులే సమిష్టిగా ముందుకొచ్చి వాళ్ళే గనుక పారిశ్రామిక ప్రాజెక్టులు చేపడితే అప్పుడు జరిగేది వేరుగా ఉంటుంది. పెట్టుబడిదారీ వ్యవస్థలో ఆ విధంగా జరగదుకదా.

"పాపులిజం" అని, "ప్రజాకర్షక పథకాలు" అని చీదరించుకుంటూ ఆర్థిక వృద్ధే సర్వస్వం అని చేసే ప్రచారం పూర్తిగా ప్రజావ్యతిరేక ప్రచారమే. ఇదే అచ్చమైన నయా ఉదారవాద ప్రచారం.

(స్వేచ్ఛానువాదం)

★

విశ్లేషణ

ఎన్‌జిటి తీర్పును 'బ్రాండిక్స్' అమలు చేయాలి

ఉమ్మడి విశాఖ జిల్లాలో పరవాడ రాంకీ ఫార్మాసిటీ, హెటిరో, దివీస్, అచ్యుతాపురం సెజ్‌లలో 150 కంపెనీలు ఉన్నాయి. వేలాది మంది కార్మికులు పని చేస్తున్నారు. ఏదైనా ప్రమాదం జరిగితే తక్షణమే అందుబాటులో ఆసుపత్రులు కూడా లేవు. సిఎస్ఆర్ నిధులు కేటాయించి సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిని నిర్మించగల యాజమాన్యాలు కూడా ఉన్నాయి. వీటి మీద ప్రభుత్వాల పర్యవేక్షణ సక్రమంగా లేకపోవడంతో యాజమాన్యాలు ఇవేవీ పట్టించుకోవడం లేదు. బ్రాండిక్స్ యాజమాన్యం త్వరితగతిన గ్రీన్ ట్రిబ్యునల్ ఇచ్చిన తీర్పును అమలు చేయాలి. భవిష్యత్తులో ప్రమాదాలు జరగకుండా చర్యలు చేపట్టాలి.

కె. లోకనాథం

అనకాపల్లి జిల్లా అచ్యుతాపురం సెజ్ లోని బ్రాండిక్స్ పరిశ్రమలో సుమారు 16 వేల మంది కార్మికులు పనిచేస్తున్నారు. వీరిలో అత్యధికులు మహిళా కార్మికులే. ఈ పరిశ్రమలో భద్రతా ప్రమాణాలు పాటించకపోవడంతో 2022 జూన్ 3, ఆగస్టు 2 తేదీల్లో రెండు నెలల వ్యవధిలోనే రెండు సార్లు విషవాయువులు లీక్ అయ్యాయి. కార్మికులు కళ్లు తిరిగి, వాంతులు చేసుకుని కంపెనీ పరిసర ప్రాంతాల్లో అచేతనంగా పడిపోయారు. వారిని వాహనాలతో చుట్టుపక్కల ఆసుపత్రుల్లో చేర్పించారు. 539 మంది తీవ్రమైన అస్వస్థతకు గురయ్యారు. బాధితులను రాష్ట్ర ప్రభుత్వం పట్టించుకోలేదు. యాజమాన్యం కూడా అంతంతమాత్రంగానే సాయం చేసింది. ప్రసార మాధ్యమాల్లో ఈ ఘటనను చూసిన గౌరవ నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ (ఎన్‌జిటి) సుమోటోగా ఈ కేసును తీసుకొని ఈ నెల 18న తుది తీర్పు ఇచ్చింది. త్రిసభ్య ధర్మాసనం ఈ ఘటనలో 539 మంది బాధితులకూ ఒక్కొక్కరికీ రూ.లక్ష చొప్పున రూ.5 కోట్ల 39 లక్షలు చెల్లించాలని, పర్యావరణ పునరుద్ధరణ కోసం రూ.4 కోట్లా 61 లక్షలు పర్యావరణ కేంద్రానికి ఇవ్వాలని, మొత్తం రూ.10 కోట్ల జరిమానా విధించింది. బాధితులకు మూడు నెలల్లోనూ, పర్యావరణానికి ఆరు నెల్లోనూ చెల్లించాలని ఆదేశించింది. ఎన్‌జిటి ఆదేశాలను బ్రాండిక్స్ మేనేజ్‌మెంట్ తక్షణమే అమలు చేయాలి. గ్రీన్ ట్రిబ్యునల్ ఇచ్చిన తీర్పు కార్మికుల్లో మనోధైర్యాన్ని నింపింది. నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ న్యూట్రిషన్ (ఎన్ఐఎన్) బృందం, ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ మెడికల్ రీసెర్చ్ (ఐసిఎంఆర్) బృందం కూడా ఈ సంఘటనా ప్రాంతాన్ని పరిశీలించాయి. ఈ బృందాలు ఇచ్చిన నివేదికల ఆధారంగా గ్రీన్ ట్రిబ్యునల్ బాధితులకు ఊరటనిచ్చే మంచి తీర్పునిచ్చింది. బాధితులు నేటికీ తీవ్ర అనారోగ్యాలకు గురవుతున్నారు. ప్రభుత్వం, యాజమాన్యం ఈ ఘటనలో కుమ్మక్కై ఆరు నెలలుగా వాస్తవాలను మరుగునపరిచారు. ప్రభుత్వం వేసిన విచారణ కమిటీ నేటికీ నివేదికను బహిర్గతపరచలేదు. నష్టం ఏం జరిగింది? నివారణ చర్యలు ఏమిటి? భవిష్యత్తులో ఇలాంటి విష వాయువులు వెదజల్లకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలను కూడా తెలపలేదు. బ్రాండిక్స్ యాజమాన్యానికి ప్రభుత్వ పెద్దల ఆశీస్సులు ఏ స్థాయిలో ఉన్నాయో చెప్పనక్కర్లేదు. ప్రమాదంలో అమ్మోనియం వాయువు పీల్చారని ప్రచారం చేశారు. అమ్మోనియం వాయువు పీల్చిన లక్షణాలేవీ లేవని "సైంటిస్ట్స్ ఫర్ ది పీపుల్" ప్రకటించింది. అమ్మోనియం విడుదల అయివుంటే బయోమేకర్ మెటబాలిస్ ద్వారా గుర్తించవచ్చని పేర్కొన్నారు. జాయింట్ కలెక్టర్ ఆధ్వర్యంలో వేసిన కమిటీ రిపోర్టు నేటికీ బహిర్గతం చేయలేదు.

ఉమ్మడి విశాఖ జిల్లా అచ్యుతాపురం మండలంలో 2003లో మొదటి దశ ప్రత్యేక ఆర్థిక మండలి (ఎస్ఇజెడ్) పది వేల ఎకరాలతో ఏర్పడింది. రైతులకు అతి తక్కువ నష్టపరిహారం ఇచ్చి భూసేకరణ చేశారు. ఆర్థిక మండలిలో విదేశీ, స్వదేశీ కంపెనీలకు అనేక రాయితీలను ప్రభుత్వం మంజూరు చేసింది. ఆ రాయితీలను ఉపయోగించుకుని వచ్చిన కంపెనీ బ్రాండిక్స్ ఇండియా అపెరల్ సిటీ (బిఐఎసి) పార్కు. ఈ కంపెనీకి వెయ్యి ఎకరాల భూమి కేటాయించారు. ఒక ఎకరాకు ఒక రూపాయి చొప్పున సంవత్సరానికి వెయ్యి రూపాయల లీజుకు ఇచ్చారు. ఇది శ్రీలంకకు చెందిన కంపెనీ. ఈ బహుళజాతి కంపెనీలో లోదుస్తులు, టీ షర్టులు, షార్టులు, లెగ్గింగ్స్ తదితర దుస్తులు తయారుచేసి అమెరికా, ఇంగ్లాండ్, యూరప్, తదితర దేశాలకు ఎగుమతులు చేస్తారు. భారతదేశంలో అతి పెద్ద దుస్తులు ఎగుమతి చేసే కంపెనీ ఇది. ఇక్కడ తయారుచేసే దుస్తులకు విదేశాల్లో విపరీతమైన గిరాకీ ఉంది. ఒక్కొక్క ఇన్నర్ విలువ వేల రూపాయల్లో ఉంటుంది. బ్రాండిక్స్‌లో లోదుస్తులు తయారు చేసే 14 పరిశ్రమలు ఉండేవి. నేడు ఎన్ని ఉన్నాయో తెలియని పరిస్థితి. ప్రభుత్వం వెయ్యి ఎకరాలు మంజూరు చేసినప్పుడు 60 వేల మందికి ఉపాధి కల్పిస్తామని రాష్ట్ర ప్రభుత్వానికి వాగ్దానం చేశారు. ఇంతవరకు గరిష్టంగా 22 వేల మందికి మాత్రమే ఉపాధి కల్పించారు. ఈ పరిశ్రమలకు 60-70 కిలోమీటర్ల నుంచి కార్మికులు నిత్యం పనికి వస్తుంటారు. బ్రాండిక్స్‌లో ప్రస్తుతం సుమారు 16 వేల మంది పని చేస్తున్నారు. వీరిలో మహిళలు, అందునా ఒంటరి మహిళలు అత్యధికం. ఈ కంపెనీలో 16 మంది కార్మికులు ఒక యూనిట్‌గా పని చేస్తారు. వారిలో ఏ ఒక్కరు మిషన్ల స్పీడ్‌ను అందుకోకపోయినా అనుకున్న ఉత్పత్తి సమయానికి ఇవ్వలేరు. తీవ్రమైన పని ఒత్తిడి ఉంటుంది. ఆ ఒత్తిడిని తట్టుకోలేక కొంతమంది మహిళలు మధ్యలోనే ఉద్యోగానికి స్వస్తి పలుకుతున్నారు. గతంలో ఇచ్చిన ప్రోత్సాహకాలు తగ్గించేస్తున్నారు. దుమ్ము, ధూళి కాలుష్యంతో అనారోగ్య సమస్యలు అనేకం ఉత్పన్నమవుతున్నాయి. మేనేజ్‌మెంట్ నాణ్యమైన మాస్కులుగానీ, భద్రతా పరికరాలనుగానీ ఇవ్వడం లేదు. ఈ దుస్థితిలోనే కార్మికులు పనిచేస్తున్నారు.

నేడు కొన్ని కంపెనీలు మూతపడుతున్నాయి. కార్మికుల కనీస వేతనాలను అమలు చేయడంలో కూడా తీవ్రమైన జాప్యం జరుగుతోంది. కార్మికులకు చట్టం ప్రకారం ఇవ్వాల్సిన నష్టపరిహారం కూడా ఇవ్వడం లేదు. ఈ ఆర్థిక మండలిలో రాజ్యాంగం పేర్కొన్న ప్రాథమిక హక్కులు కూడా అమలు కావు. కార్మిక సంఘాలకు అనుమతి లేదు. సమ్మెలు నిషేధం. ఆందోళనలు చేయరాదు. 'ప్రత్యేక ఆర్థిక మండళ్లు దేశ అభివృద్ధికి సోపానాలు' అని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు గొప్పలు చెప్పుకుంటున్నాయి. దానికి భిన్నంగా ప్రభుత్వాలు ఇచ్చిన రాయితీలను ఉపయోగించుకుని లాభాలు పొందుతున్నాయి. లేకపోతే రాయితీలు, లాభాలు ఎక్కడ వస్తే అక్కడకు వెళ్లిపోతున్నాయి. యాజమాన్యాలు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నాయి.

భద్రతా ప్రమాణాలు ఎక్కడ?

ఆర్థిక మండళ్లలో భద్రతా ప్రమాణాలను సరిగా పాటించరు. భద్రతా ఆడిటింగ్ చేయడంలో తీవ్రమైన వైఫల్యాలు కనిపిస్తున్నాయి. ఎప్పుడు ఏ పరిశ్రమలో ప్రమాదాలు సంభవిస్తాయో తెలియదు. రసాయనిక మార్పులు సంభవించినప్పుడు ఎలాంటి ప్రమాదం జరుగుతుందో తెలిపే ఆధునిక టెక్నాలజీ అందుబాటులోకి వస్తున్నా దాన్ని మన పరిశ్రమల్లో వాడటం లేదు. పైగా విదేశాల్లో వాడి వదిలేసిన పాత టెక్నాలజీనే వాడుతున్నారు. దానికి ప్రభుత్వాలు పర్మిషన్లు ఇస్తున్నాయి. ఈ పరిశ్రమల్లో పనిచేస్తున్న వారు ఎక్కువ మంది యువతీయువకులే. అలాంటి వాళ్లను కాపాడుకోవాల్సిన యాజమాన్యాలు వారి నిండు ప్రాణాలకు ఖరీదు కట్టి ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నాయి. ప్రభుత్వ కార్మిక శాఖ, ఫ్యాక్టరీ ఇన్‌స్పెక్టర్, పర్యావరణ పరిరక్షణ బోర్డు, లేబర్ డిపార్టుమెంట్ ఉమ్మడిగా పని చేసి భద్రతా ప్రమాణాలు పాటించని కంపెనీలపై చర్యలు తీసుకున్న దాఖలాలు అతి తక్కువగానే ఉన్నాయి. ఎప్పుడైనా పెద్ద ప్రమాదం సంభవిస్తే భద్రతా ప్రమాణాలు గుర్తుకు వస్తాయి. ప్రతి మూడు నెలలకు ఒకసారి భద్రతా ఆడిటింగ్ చేయాలని నిబంధన ఉన్నా తుంగలోకి తొక్కుతున్నారు. ఫార్మా కంపెనీల్లో రోజూ ఏదోఒక ప్రమాదం సంభవిస్తూనే ఉంటోంది. వేలాది మంది పని చేస్తున్న చోట భద్రతా ప్రమాణాల డొల్లతనం కోకొల్లలు. విడివిడిగా ఉన్న పరిశ్రమల్లో చెప్పనక్కర్లేదు.

కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం కార్మికులను పూర్తిగా యాజమాన్యాల దయాదాక్షిణ్యాలకు వదిలేసేలా కార్మిక చట్టాలలో సమూల మార్పులు చేసింది. కార్మికుల ప్రాణాలకన్నా లాభాలే పరమావధిగా వుంది. భద్రతా ప్రమాణాలకు తిలోదకాలిచ్చి యాజమాన్యాలకు కొమ్ముకాస్తోంది. ప్రమాదాలు జరిగినప్పుడు కార్మికులు చైతన్యవంతంగా పోరాడినప్పుడు కొంత నష్టపరిహారం ఇచ్చి చేతులు దులుపుకుంటున్నారు. సెజ్‌ల్లో భద్రతా వైఫల్యాల వల్ల అనేక మంది ప్రాణాలు కోల్పోతున్నారు. వికలాంగులైన వారి కుటుంబాలు రోడ్డున పడుతున్నాయి. వీరిని ఆదుకునే నాథుడే లేకపోయె. ఉమ్మడి విశాఖ జిల్లాలో పరవాడ రాంకీ ఫార్మాసిటీ, హెటిరో, దివీస్, అచ్యుతాపురం సెజ్‌లలో 150 కంపెనీలు ఉన్నాయి. వేలాది మంది కార్మికులు పని చేస్తున్నారు. ఏదైనా ప్రమాదం జరిగితే తక్షణమే అందుబాటులో ఆసుపత్రులు కూడా లేవు. సిఎస్ఆర్ నిధులు కేటాయించి సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిని నిర్మించగల యాజమాన్యాలు కూడా ఉన్నాయి. వీటి మీద ప్రభుత్వాల పర్యవేక్షణ సక్రమంగా లేకపోవడంతో యాజమాన్యాలు ఇవేవీ పట్టించుకోవడం లేదు. బ్రాండిక్స్ యాజమాన్యం త్వరితగతిన గ్రీన్ ట్రిబ్యునల్ ఇచ్చిన తీర్పును అమలు చేయాలి. భవిష్యత్తులో ప్రమాదాలు జరగకుండా చర్యలు చేపట్టాలి. కార్మికులు పనిచేసే చోట మనోధైర్యాన్ని ఇచ్చే పద్ధతిలో ప్రభుత్వాల పర్యవేక్షణ వుండాలి.

(వ్యాసకర్త : సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు)

★

బిబిసి డాక్యుమెంటరీ లింక్స్ తొలగింపుపై ప్రతిపక్షాల విమర్శలు

న్యూఢిల్లీ : ప్రధానమంత్రి నరేంద్రమోడీపై బిబిసి డాక్యుమెంటరీకి లింక్‌సను ట్విటర్, యూట్యూబ్‌ల నుండి తొలగించడంపై ప్రతిపక్షాలు మండిపడుతున్నాయి. సెన్సార్‌షిప్‌కు గురైనలింక్‌లను తృణమూల్ కాంగ్రెస్ నేతలు డెరెక్ ఒబ్రెయిన్, మహువా మొయిత్రాలు ట్వీట్ చేశారు. మేక్ ఇన్ ఇండియా, స్టార్టప్ ఇండియా, బ్లాక్ ఇన్ ఇండియా పథకాలను మోడీ ప్రభుత్వం అమలు చేస్తోందని కాంగ్రెస్ ఎద్దేవా చేసింది. తనకు ఇష్టంలేని ప్రశ్నలను వేయడాన్ని ప్రభుత్వం ఆమోదించదని కాంగ్రెస్ నేత గౌరవ్ వల్లభ్ అన్నారు. బిబిసి ప్రధాన కార్యాలయం ఢిల్లీలో ఉన్నట్లైతే ఇప్పటికే ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఇడి) వారి ఇంటి గుమ్మంలో (దాడులు చేపట్టేదని) ఉండేదని అన్నారు. డెరెక్ ఒబ్రెయిన్ మాట్లాడుతూ .. ప్రభుత్వం కత్తిరింపు పంధాను అనుసరిస్తోందని అన్నారు. మోడీ ప్రభుత్వం అభద్రతా భావంలో ఉందని తృణమూల్ ఎంపి మహువా మొయిత్రా విమర్శించారు. ప్రపంచంలోని అతిపెద్ద ప్రజాస్వామ్య దేశానికి చెందిన ప్రధాని, కేంద్ర మంత్రి మండలి అసురక్షితంగా ఉండటం సిగ్గు చేటని ధ్వజమెత్తారు. సెన్సార్‌షిప్‌ను ఆమోదించేందుకు తనను ఎన్నుకోలేదని.. అందుకే లింక్‌లు ట్విటర్‌లో పోస్ట్ చేశానని అన్నారు.

స్పాటిఫైలోనూ ఉద్వాసనలు

న్యూఢిల్లీ : మ్యూజిక్ స్ట్రీమింగ్ వేదిక స్పాటిఫై పలువురు ఉద్యోగులకు ఉద్వాసన పలకనుందని సమాచారం. వ్యయ నియంత్రణ చర్యల్లో భాగంగా ఈ వారంలోనే తొలగింపులపై ప్రకటన చేయనుందని రిపోర్టులు వస్తున్నాయి. అయితే.. ఎంత మందికి ఉద్వాసన పలికేది తెలియరాలేదు. అయితే పెద్ద సంఖ్యలోనే ఉద్యోగులను ఇంటికి పంపించనుందని తెలుస్తోంది. ఇటీవల గూగుల్, మైక్రోసాఫ్ట్‌లు ప్రపంచ వ్యాప్తంగా 22,000 మందిని తొలగించనున్నట్లు ప్రకటించిన విషయం తెలిసిందే. ఈ బాటలోనే చిన్నా, పెద్ద టెక్, స్టార్టప్ కంపెనీలు నిర్ణయాలు చేయడం ఆందోళనకరం. 2022 సెప్టెంబర్ ముగింపు నాటికి స్పాటిఫైలో 9,800 మంది ఉద్యోగులు పని చేస్తున్నారు.

సర్జికల్ స్ట్రైక్స్‌పై నివేదిక ఏది?

- కేంద్రానికి దిగ్విజయ్ ప్రశ్న

న్యూఢిల్లీ : పాకిస్థాన్‌లోని ఉగ్ర స్థావరాలపై 2016లో జరిపిన సర్జికల్ దాడులు , పుల్వామా దాడి ఘటనలపై నివేదికలను ఇప్పటి వరకు పార్లమెంట్‌కు ఎందుకు సమర్పించలేదని కేంద్రాన్ని కాంగ్రెస్ సీనియర్ నాయకులు దిగ్విజయ్ సింగ్ ప్రశ్నించారు. సర్జికల్ దాడులకు సంబంధించి ఇప్పటి వరకు ఒక్క ఆధారం కూడా ప్రభుత్వం చూపించలేదని ఆరోపించారు. రాహుల్ గాంధీ నిర్వహిస్తున్న భారత్ జోడో యాత్రలో ప్రస్తుతం జమ్మూకాశ్మీర్‌లో కొనసాగుతోంది. ఈ సందర్భంగా సోమవారం దిగ్విజయ్ మాట్లాడుతూ ఈ అంశాలను ప్రస్తావించారు. ఉగ్రవాద దాడులకు ఆస్కారం ఉన్న పుల్వామాలో కార్లను నిత్యం పక్కాగా తనిఖీ చేస్తారని, అలాంటిది ఆ ఒక్కరోజే ఉగ్రవాదులు ప్రయాణిస్తున్న స్కార్పియో కారును తనిఖీ చేయకుండా ఎలా విడిచి పెట్టారని ప్రశ్నించారు. అలాగే 2016లో జమ్మూకాశ్మీర్‌లోని ఉరీ ఆర్మీ బేస్ క్యాంప్‌పై ఉగ్రదాడికి ప్రతిగా భారత సైన్యం పాక్ ఉగ్రస్థావరాలపై నిర్వహించిన సర్జికల్ దాడులపైనా దిగ్విజయ్ ప్రశ్నలు లేవనెత్తారు.

లాస్‌ఏంజిల్స్‌లో కాల్పులకు పాల్పడిన నిందితుడు ఆత్మహత్య

వాషింగ్టన్ : లాస్‌ఏంజిల్స్‌లోని మౌంటెరీ పార్క్‌లో కాల్పులకు పాల్పడిన వ్యక్తి ఆత్మహత్య చేసుకున్నట్లుగా పోలీసులు భావిస్తున్నారు. నిందితుడు హుయుకెన్ ట్రాన్ (72) వ్యాన్‌లో శవమై కనిపించినట్లు పోలీసులు తెలిపారు. హుయుకెన్ ట్రాన్ ఓ వాహనంలో ఉన్నట్లు గుర్తించిన పోలీసులు చుట్టుముట్టారని.. వాహనం నుండి తుపాకీ పేల్చిన శబ్దం వినిపించిందని స్థానికులు వెల్లడించారు. కాల్పుల ఘటన నిందితుడు ఆత్మహత్య చేసుకున్నట్లు లాస్ ఏంజిల్స్ కౌంటీ షరీఫ్ రాబర్ట్ లూనా వివరించారు. ఈ ఘటనలో ఇతర అనుమానితులెవరూ లేరని, దాడికి గల కారణాలు తెలియలేదని చెప్పారు. విచారణ కొనసాగుతుందని అన్నారు. శనివారం రాత్రి మౌంటెరీ పార్క్‌లోని చైనీయులు లూనార్ న్యూఇయర్ పార్టీ చేసుకుంటుండగా ఓ వ్యక్తి కాల్పులకు పాల్పడిన సంగతి తెలిసిందే. ఈ ఘటనలో 10 మంది మరణించగా, మరో పది మందికి తీవ్ర గాయాలయ్యాయి.

మే 14న టర్కీ అధ్యక్ష ఎన్నికలు

అంకారా : టర్కీ పార్లమెంట్, అధ్యక్ష ఎన్నికలు మే 14న నిర్వహించనున్నట్లు అధ్యక్షుడు రెసెప్ తైయిప్ ఎర్డోగన్ ప్రకటించారు. వాయవ్య బుర్సా ప్రావిన్స్‌లో యువజన సమావేశంలో మాట్లాడుతూ ఆయన ఈ ప్రకటన చేశారు. మార్చి 10న లాంచనంగా దీనిపై ప్రకటన చేసిన తర్వాత, అత్యున్నత ఎన్నికల మండలి ఎన్నికల నిర్వహణకు చర్యలు చేపడుతుందని తెలిపారు. ఏ అభ్యర్థికీ 50శాతానికి మించి ఓట్లు రాని పక్షంలో రెండో దఫా ఓటింగ్ మే 28న జరగనుంది. ఈ ఎన్నికల్లో అధ్యక్షుడిగా తిరిగి పోటీ చేయాలని ఎర్డోగన్ భావిస్తున్నారు. కాగా, ఆరు పార్టీలతో కూడిన ప్రతిపక్ష కూటమి ఇంకా అభ్యర్థిని ప్రకటించాల్సి వుంది. కూటమి నుండి బయటకు వచ్చిన కుర్దిష్ అనుకూల పార్టీ స్వంతంగా పోటీ చేస్తామని ప్రకటించింది. 2003 నుండి అధికారంలో వున్న ఎర్డోగన్ తొలుత ప్రధానిగా చేశారు, 2014 నుండి అధ్యక్షుడిగా వున్నారు. 2018లో ఎర్డోగన్ ప్రధాని పదవిని రద్దు చేసి అధ్యక్షుడి చేతిలో మరిన్ని అధికారాలు వుండేలా చర్యలు తీసుకున్నారు. సవరించిన కాగా, ఈ ప్రభుత్వ వ్యవస్థ, ఏక వ్యక్తి పాలనగా మారిందని ప్రతిపక్షం విమర్శిస్తోంది.

ఎల్‌డిఎఫ్‌తో ప్రగతి... సాధికారత

- కేరళ బడ్జెట్ సమావేశాలు ప్రారంభం
- విధాన ప్రసంగం చేసిన గవర్నర్ మహ్మద్



తిరువనంతపురం : ఆర్థికాభివృద్ధి, పారిశ్రామిక ప్రగతి, స్థానిక సంస్థలకు సాధికారత కల్పించడం, దారిద్ర్య నిర్మూలన, విద్య, మౌలిక వసతులు, ఆరోగ్య సంరక్షణ రంగాల్లో కేరళలోని వామపక్ష ప్రజాతంత్ర సంఘటన (ఎల్‌డిఎఫ్) ప్రభుత్వం సాధించిన విజయాలను గవర్నర్ ఆరిఫ్ మహ్మద్ ఖాన్ ప్రశంసించారు. కేరళ శాసనసభా బడ్జెట్ సమావేశాలు సోమవారం ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా గవర్నర్ ఆరిఫ్ మహ్మద్ ఖాన్ తన విధాన ప్రసంగలో ఎల్‌డిఎఫ్ ప్రభుత్వ విజయాలను ప్రస్తావించారు. ఆర్థికాభివృద్ధి, పారిశ్రామిక ప్రగతి, స్థానిక సంస్థలకు సాధికారత కల్పించడం, దారిద్ర్య నిర్మూలన, విద్య, మౌలిక వసతులు, ఆరోగ్య సంరక్షణ రంగాల్లో వామపక్ష ప్రజాతంత్ర సంఘటన (ఎల్‌డిఎఫ్) ప్రభుత్వం సాధించిన విజయాలను గవర్నర్ తన ప్రసంగంలో పేర్కొన్నారు. రాష్ట్రంలో ఇళ్ళు, భూమిలేని వారికి ఇళ్ళు కట్టించే లైఫ్ (జీవనోపాధి, ఆర్థిక సాధికారతా పథకం) పథకం, డిజిటల్ పాలనపై ప్రభుత్వం పెట్టిన దృష్టి గురించి కూడా గవర్నర్ ఈ ప్రసంగంలో ప్రస్తావించారు. సమాఖ్యవాదం, ప్రజాస్వామ్య విలువలపై దాడిని కూడా గవర్నర్ తన ప్రసంగంలో విమర్శించారు. పారిశ్రామిక రంగంలో కేరళ ముందంజ వేసిందని గవర్నర్ పేర్కొన్నారు. ఎంటర్‌ప్రైజెస్‌ల సంవత్సరంగా 2022-23లో 9 మాసాల్లో లక్షకు పైగా సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమలను ఏర్పాటు చేశారు. ఇబ్బందుల పరిష్కార యంత్రాంగాలు, కేంద్రీకృత తనిఖీ వ్యవస్థ, సకాలంలో లైసెన్స్‌కు ఆమోదం తెలిపే యంత్రాంగాలు ఏర్పాటు చేయడం వంటి చర్యల వలన ఈ పురోగతి సాధ్యమైందని గవర్నర్ ఖాన్ చెప్పారు. కోవిడ్‌తో ఆర్థిక ప్రగతి మందగించినప్పటికీ రాష్ట్రం నిశ్చిత ధరల వద్ద 12శాతం, ప్రస్తుత ధరల వద్ద 17శాతం ఆర్థికాభివృద్ధిని నమోదు చేసింది. సాంకేతికతపై దారిద్ర్య నిర్మూలనపై ప్రధానంగా ఎల్‌డిఎఫ్ ప్రభుత్వం దృష్టి కేంద్రీకరించిందని గవర్నర్ ఖాన్ తెలిపారు. ఫెడరల్ సూత్రాలను పరిరక్షించాలని, మరింత మెరుగైన రాష్ట్ర స్వయంప్రతిపత్తి, లౌకికవాదం, బహుళ విలువల కోసం ఎల్‌డిఎఫ్ ప్రభుత్వం పిలుపిచ్చింది. మత, భాషాపరంగా గుత్తాధిపత్య ధోరణులు, ఇతర సమస్యలు బలమైన ప్రజాస్వామ్యాన్ని నిర్మాణానికి అడ్డం కొడుతున్నాయని విమర్శించారు. కాగా, కాంగ్రెస్ నేతృత్వంలోని యుడిఎఫ్ ఈ సభా కార్యకలాపాలను బహిష్కరించింది. ఫిబ్రవరి 3న రాష్ట్ర బడ్జెట్‌ను అసెంబ్లీలో ప్రవేశపెట్టనున్నారు. మార్చి 30వరకు అసెంబ్లీ సమావేశాలు కొనసాగనున్నాయి.

ఆర్‌ఎస్‌ఎస్, నేతాజీలను ఒకే గాటన కట్టిన మోహన్ భగవత్ !

న్యూఢిల్లీ : ఆర్‌ఎస్‌ఎస్‌ను, నేతాజీ సుభాష్ చంద్రబోస్‌ను ఇరువురినీ ఆర్‌ఎస్‌ఎస్ చీఫ్ మోహన్ భగవత్ ఒకే గాటన కట్టేశారు. వారి లక్ష్యాలు ఒకే రకమైనవని, భారతదేశాన్ని మహత్తర దేశంగా తీర్చిదిద్దాలన్నది వారి ఆశయని సోమవారం వ్యాఖ్యానించారు. ఆర్‌ఎస్‌ఎస్ సిద్ధాంతాలు, స్వాతంత్ర్య సమరయోధుని సిద్ధాంతాలు ఒకటి కాదని విమర్శలు వస్తున్న వేళ మోహన్ భగవత్ వ్యాఖ్యలు వెలువడ్డాయి. లౌకికవాదాన్ని నేతాజీ విశ్వసించేవారని, ఇది ఆర్‌ఎస్‌ఎస్ హిందూత్వ సిద్ధాంతాలకు పూర్తి వ్యతిరేకమని విమర్శలు పేర్కొంటున్నారు. భారతదేశ స్వాతంత్ర్య ఉద్యమానికి నేతాజీ చేసిన సేవలను ప్రశంసిస్తూ భగవత్, ఆయన బోధనలను, లక్షణాలను ప్రతి ఒక్కరూ అలవరుచుకుని, దేశాన్ని విశ్వగురుగా మార్చే దిశగా కృషి చేయాలని కోరారు. స్వాతంత్రోద్యమ కాలంలో ఆయన సేవలదించినందుకు మనం కృతజ్ఞులుగా వుండడం కాదు, ఆయన లక్షణాలను మనం పుణికిపుచ్చుకునేలా ఆయన్ని సదా గుర్తుంచుకోవాలని పేర్కొన్నారు. భారతదేశం కోసం ఆయన కన్న కలలు పూర్తిగా నెరవేరలేదని, వాటిని సాధించడానికి మనం కృషి చేయాల్సి వుందని అన్నారు. పరిస్థితులు, అనుసరించే పంథాలు వేరు కావచ్చు, కానీ లక్ష్యాలు, చేరుకునే గమ్యాలు ఒకటేనని భగవత్ వ్యాఖ్యానించారు. సుభాష్ చంద్ర బోస్ తొలుత కాంగ్రెస్‌తో కలిసి పనిచేశారు. వారి బాటలోనే సత్యాగ్రహాన్ని అనుసరించారు. కానీ ఇది సరిపోదని, స్వాతంత్ర్యం కోసం పోరాడాల్సి వుందని భావించారు. ఆ దిశగా ఆయన కృషి చేశారు. అనుసరించే బాట వేరు కావచ్చు, కానీ లక్ష్యాలు ఒకటనని వ్యాఖ్యానించారు. మన ముందు సుభాష్ చంద్రబోస్ ఆదర్శాలు వున్నాయి. ఆయనకు వున్న లక్ష్యాలే, మనకూ వున్నాయి. భారతదేశం ప్రపంచం యొక్క చిన్న వర్షన్ అని, భారత్, మొత్తంగా ప్రపంచానికి ఉపశమనం కల్పించాల్సి వుందని, ఆ దిశగా మనందరం కలిసి కృషి చేయాల్సి వుందని ఆర్‌ఎస్‌ఎస్ చీఫ్ అన్నారు.

నావికాదళంలోకి ఐఎన్‌ఎస్ వగీర్

ముంబయి : భారత నావికాదళంలోకి మరో జలాంతర్గామి చేరింది. సోమవారం ముంబయిలోని నావల్ డాక్ యార్డ్ లో చీఫ్ ఆఫ్ నేవల్ స్టాఫ్ అడ్మిరల్ ఆర్ హరి కుమార్ సమక్షంలో ఐఎన్‌ఎస్ వగీర్ నావికాదళంలోకి ప్రవేశించింది. "ఈ సబ్‌మెరైన్‌తో భారత నౌకాదళ సామర్థ్యాలు మెరుగుపడతాయి. దేశ ప్రయోజనాలను ఇది శత్రువుల నుంచి కాపాడుతుంది. అంతేకాదు.. సంక్షోభ సమయంలో కీలకమైన నిర్ణయాత్మకమైన ఇంటెలిజెన్స్, నిఘా, పర్యవేక్షణలను అందిస్తుంది" అని నావికాదళం ఓ ప్రకటనలో పేర్కొంది. ప్రాజెక్టు 75 కింద నిర్మించిన ఐదో డీజిల్ ఎలక్ట్రిక్ సబ్‌మెరైన్ ఇది. 'వగీర్' అంటే షార్క్‌చేప. నిశ్శబ్దంగా, భయం లేకుండా పనిచేయడం దీని ప్రధాన సామర్థ్యం. ఈ పేరును 1973-2001 వరకు వినియోగించిన ఓ పాత సబ్‌మెరైన్ నుంచి తీసుకొన్నారు. ఈ కొత్త సబ్‌మెరైన్‌ను మాజిగావ్ డాక్ షిప్ బిల్డర్స్ నిర్మించింది. దీనికోసం ఫ్రాన్స్ నుంచి సాంకేతికత భారత్‌కు బదిలీ అయింది. ఈ సబ్‌మెరైన్‌లో ప్రపంచంలోనే అత్యుత్తమ సోనార్లను అమర్చారు. సముద్రం మధ్యలో, తీరాలకు అత్యంత సమీపంలో కూడా ఐఎన్‌ఎస్ వగీర్‌ను మోహరించవచ్చు. దేశీయంగా నిర్మించిన అత్యాధునిక సబ్‌మెరైన్లలో ఇదొకటి. దీనిని 2020 నవంబర్‌లోనే ఆవిష్కరించగా.. నాటి నుంచి ఫిబ్రవరి 2022 వరకు సముద్రంలో ఆయుధాలు, సోనార్లు సహా వివిధ రకాల పరీక్షలు నిర్వహించారు. గతంలో భారత్‌లో నిర్మించిన సబ్‌మెరైన్లు అన్నింటిలో వగీర్‌నే అత్యంత వేగంగా నిర్మించారు.

ఆ సమరణతో మీడియా స్వేచ్ఛకు ముప్పు : ఎన్‌బిడిఎ

న్యూఢిల్లీ : మీడియా ప్రచురించే ఏదైనా ఒక వార్తను పిఐబి నిజనిర్ధారణ విభాగం లేదా ప్రభుత్వానికి చెందిన మరే అధీకత సంస్థ 'ఫేక్‌న్యూస్' అని చెబితే దాన్ని సామాజిక మాధ్యమాల నుంచి తొలగించాల్సిందేనంటూ ఇటీవల కేంద్ర ఎలక్ట్రానిక్స్/ఐటీ శాఖ ప్రతిపాదించిన సవరణపై న్యూస్ బ్రాడ్‌కాస్టర్స్ అండ్ డిజిటల్ అసోసియేషన్ (ఎన్‌బిడిఎ) తీవ్ర ఆందోళన వ్యక్తంచేసింది. ఈ ప్రతిపాదిత సవరణ రాజ్యాంగంలోని ఆర్టికల్ 19(1)(ఎ) ప్రకారం మీడియా వాక్ స్వాతంత్ర్యం, భావప్రకటనా స్వేచ్ఛకు భంగం కలిగిస్తుందని పేర్కొంది. ఈ మేరకు ఎన్‌బిడిఎ ప్రధాన కార్యదర్శి అన్నీ జోసెఫ్ సోమవారం ఓ ప్రకటన విడుదల చేశారు. ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ (ఇంటర్మీడియరీ గైడ్‌లైన్స్ అండ్ డిజిటల్ మీడియా ఎథిక్స్) రూల్స్, 2021కు సవరణల్నిప్రతిపాదిస్తూ కేంద్ర ఎలక్ట్రానిక్స్, ఐటీ శాఖ ఈ నెల 17న సవరణ ముసాయిదాను జారీ చేసింది. ఈ సవరణలను ఎన్‌బీడీఏ తీవ్రంగా వ్యతిరేకిస్తోంది. ఈ ప్రతిపాదిత సవరణతో ప్రభుత్వ తప్పిదాలను ఎత్తిచూపుతూ ప్రచురితమయ్యే కథనాలను 'నిజనిర్ధారణ' పేరుతో ఆన్‌లైన్ నుంచి తొలగించే ప్రమాదం ఉందని ఎన్‌బీడీఏ ఆందోళన వ్యక్తం చేసింది. ఎలాంటి పరిశీలన లేకుండానే డిజిటల్ వార్తల కంటెంట్‌ను నియంత్రించేలా పిఐబి అపరిమితమైన అధికారాలు కట్టబెట్టడమంటే.. ప్రజాస్వామ్యానికి నాలుగో స్తంభంగా ఉన్న మీడియా గొంతు నొక్కడమేనని అభివర్ణించింది. ఇలాంటి చర్యలు మీడియాపై తీవ్ర ప్రభావం చూపుతాయని తెలిపింది.

మీడియాకు ఉన్న భావప్రకటనా స్వేచ్ఛలో ప్రభుత్వ జోక్యాన్ని పెంచేలా ఈ సవరణ అపరిమితమైన అధికారాలు కల్పిస్తుందని ఎన్‌బిడిఎ ఆందోళన వ్యక్తం చేసింది. ఈ అధికారాన్ని ఉపయోగించుకొని ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఉన్న వార్తల్ని సహజ న్యాయ సూత్రాలకు విరుద్ధంగా నకిలీవిగా పేర్కొంటూ పిఐబి లేదా ఇతర ఏజెన్సీలు ఆ కంటెంట్‌ను బలవంతంగా తొలగించాలని మధ్యవర్తులు/సోషల్ మీడియా సంస్థల్ని ఆదేశించే ప్రమాదం ఉందని తెలిపింది. ఈ సవరణ ద్వారా ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఎలాంటి వ్యాఖ్యలు, విమర్శలు రాకుండా నిరోధించేలా వార్తా ప్రసార మాధ్యమాలను తీవ్రంగా ప్రభావితం చేస్తుందని ఆందోళన వ్యక్తం చేసింది. వార్తా ప్రసార మాధ్యమాలను నియంత్రించేందుకు ఇప్పటికే తగినన్ని చట్టాలు, నిబంధనలు, చట్టబద్ధమైన సంస్థలు ఉన్నాయని ఎన్‌బీడీఏ ఈ సందర్భంగా గుర్తు చేసింది. అందువల్ల, మీడియాపై ప్రభుత్వం అధిక నియంత్రణ ఆమోదయోగ్యం కాదని తెలిపింది. ఈ రకమైన సెన్సార్‌షిప్‌ను రాజ్యాంగకర్తలు ఊహించలేదని పేర్కొంది. అసోసియేషన్ వ్యక్తం చేసిన ఆందోళనల దష్ట్యా పైన పేర్కొన్న సవరణను ఉపసంహరించుకోవాలని కేంద్ర ఎలక్ట్రానిక్స్ అండ్ ఐటీశాఖను ఎన్‌బీడీఏ విజ్ఞప్తి చేసింది.

రాజీనామా చేయాలనుకుంటున్నా : మహారాష్ట్ర గవర్నర్

ముంబయి : తన పదవికీ రాజీనామా చేయాలనుకుంటున్నానని మహారాష్ట్ర గవర్నర్ భగత్‌సింగ్ కోశ్యారీ ప్రకటించారు. రాజకీయ బాధ్యతల నుంచి వైదొలగాలని భావిస్తున్నట్లు ప్రధానమంత్రి నరేంద్రమోడీకి తెలిపానని కూడా వెల్లడించారు. ఈ విషయాన్ని గవర్నర్ ట్వీట్ ద్వారా తెలిపారు. "సంఘ సంస్కర్తలు, వీర యోధులు పుట్టిన గడ్డ మహారాష్ట్ర లాంటి గొప్ప రాష్ట్రానికి రాజ్య సేవకుడి (గవర్నర్)గా సేవలందించడం గొప్ప గౌరవంగా భావిస్తున్నా. ఈ మూడేళ్లలో రాష్ట్ర ప్రజల నాపై చూపించిన ప్రేమ, అభిమానాన్ని నేను ఎన్నటికీ మర్చిపోను. ఇటీవల ప్రధాని ముంబయి పర్యటనకు వచ్చిన సమయంలో ఆయనతో ఓ విషయాన్ని పంచుకున్నా. అన్ని రాజకీయ బాధ్యతల నుంచి వైదొలగాలని అనుకుంటున్నట్లు చెప్పాను. నా శేష జీవితాన్ని పుస్తకాలు చదవడం, రాయడం, ఇతర వ్యాపకాలతో గడపాలనుకుంటున్నా. ప్రధాని మోదీ నాపై ఎప్పుడూ అభిమానం చూపిస్తారు. ఈ విషయంలోనూ అలాగే స్పందిస్తారని ఆశిస్తున్నా" అని కోశ్యారీ వెల్లడించారు. మహారాష్ట్ర గవర్నర్‌గా బాధ్యతలు చేపట్టిన తర్వాత కోశ్యారీ అనేకసార్లు వివాదాల్లో చిక్కుకున్నారు. 2019లో రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల తర్వాత దేవేంద్ర ఫడణవీస్‌తో తెల్లవారుజామునే ప్రమాణస్వీకారం చేయించడం, మహా వికాస్ అఘాడీ కూటమి ప్రభుత్వం నామినేట్ చేసిన 12 మంది ఎమ్మెల్సీ అభ్యర్థుల పేర్లను తిరస్కరించడం వంటి ఘటనలతో వార్తల్లో నిలిచారు.ఇటీవల కూడా యోధుడు ఛత్రపతి శివాజీపై వ్యాఖ్యలు చేసి తీవ్ర విమర్శలను ఎదుర్కొన్నారు.

అభివృద్ధి పేరిట విధ్వంసం వల్లే జోషిమఠ్ విపత్తు!

- మిశ్రా కమిటీ సిఫార్సులు బుట్టదాఖలు
- భూవిజ్ఞాన, పర్యావరణ శాస్త్రవేత్తల హెచ్చరికలు పట్టని ప్రభుత్వాలు

న్యూఢిల్లీ : అభివృద్ధి పేరుతో క్రోనీ క్యాపిటలిస్టులు పర్యావరణ హెచ్చరికలు పట్టించుకోకుండా చేపట్టిన విధ్వంస చర్యలే జోషిమఠ్‌లో భూమి కుంగిపోవడానికి ప్రధాన కారణమని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. భూవిజ్ఞాన శాస్త్రవేత్తలు, పర్యావరణ శాస్త్రవేత్తల హెచ్చరికలను పట్టించుకోకుండా పర్యావరణపరంగా సున్నితమైన హిమాలయ ప్రాంతంలో బిజెపి నేతృత్వంలోని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న అభివృద్ధి ప్రణాళికలే జోషిమఠ్‌ను విధ్వంస మార్గంలోకి నడిపించాయి.

2021 నుంచే జోషిమఠ్‌లోని భవనాల్లో పగుళ్ల కనిపించడం ప్రారంభమైనా ఇటీవల కాలంలో తీవ్రత పెరిగింది. 800 కంటే ఎక్కువ ఇళ్లు, రోడ్లలో పగుళ్ల కనిపించాయి. ఇస్రో నేషనల్ రిమోట్ సెన్సింగ్ సెంటర్ విడుదల చేసిన చిత్రాల ప్రకారం 2022 డిసెంబర్ 27 నుంచి 2023 జనవరి 7 మధ్య 12 రోజుల్లో 5.4 సెంటీమీటర్ల వేగవంతమైన క్షీణత జోషిమఠ్‌లో కనిపించింది. కేంద్రం ఆదేశాలతో ఈ చిత్రాలను సంస్థ తమ వైబ్‌సైట్ నుంచి తొలగించింది. ఉత్తరాఖండ్‌లోని చమోలి జిల్లాలో ఉన్న జోషిమఠ్ పట్టణం 20 వేల జనాభాను కలిగి ఉంది. బద్రీనాథ్ - హేమకుంట్ సాహిబ్ క్షేత్రాల మార్గంలో జోషిమఠ్ ఉంది. ఈ ప్రాంతం ఆధ్యాత్మికంగానే కాక, పర్యాటకంగానూ ప్రసిద్ధి చెందింది. భారత్-చైనా సరిహద్దుకు సమీపంలో ఉన్నందున వ్యూహాత్మకంగానూ కీలకమైంది.

జోషిమఠ్‌కు సమీపంలో ఎన్‌టిపిసి సొరంగ నిర్మాణ సమయంలో చేస్తున్న పేలుళ్లే ఈ విపత్తుకు తక్షణ కారణంగా కొన్ని నివేదికలు చెబుతున్నాయి. జోషిమఠ్ కుంగుబాటుకు అనేక జలవిద్యుత్ ప్రాజెక్టులు, భారీ హోటళ్లు, రోడ్డునిర్మాణ ప్రాజెక్టులే కారణమని నిపుణులు స్పష్టం చేస్తున్నారు. భూవిజ్ఞాన శాస్త్రవేత్తలు, పర్యావరణ శాస్త్రవేత్తల హెచ్చరికలను పట్టించుకోకుండా ప్రభుత్వాలు వీటిని నిర్మించాయని నిపుణులు విమర్శిస్తున్నారు. జోషిమఠ్ గురించి శాస్త్రవేత్తలు, నిపుణులు దశాబ్దాలుగా హెచ్చరిస్తున్నారు.

భారీ నిర్మాణాలను నిషేధించాలన్న మిశ్రా కమిటీ సిఫార్సులకు సమాధి

ఇక్కడ భారీ నిర్మాణాలను నిషేధించాలని 1976లోనే ఎంసి మిశ్రా కమిటీ సూచించింది. అటవీ విస్తీర్ణం మరింత పెంచాలని, సరైన డ్రైనేజీ వ్యవస్థ ఉండాలని కమిటీ సిఫార్సు చేసింది. ఈ సిఫార్సులన్నీ రాజకీయ, కాంట్రాక్టర్ల స్వార్థ ప్రయోజనాలకు విరుద్ధంగా ఉండటంతో ప్రభుత్వాలు ఈ కమిటీ నివేదికను సమాధి చేశాయి. క్రోనీ క్యాపిటలిస్టుల ఒత్తిడి నేపథ్యంలో జోషిమఠ్ చుట్టూ జల విద్యుత్ ప్రాజెక్టులు, సొరంగాలు, రోడ్ల నిర్మాణాలను ప్రభుత్వం భారీగా చేపట్టింది. ఈ చర్యలు నేల కోతకు కూడా కారణమయ్యాయి. మరోవైపు అడవుల నరికివేతతో 2021 ఫిబ్రవరిలో ఇక్కడ భారీ వరదలు సంభవించాయి. ఈ వరదలపై ఇప్పటి వరకూ సరైన అధ్యయనం కూడా జరగలేదు.

450 జల విద్యుత్ ప్రాజెక్టులకు ప్రణాళిక

ఇప్పటికే ఎన్‌టిపిసి ప్రాజెక్టు నిర్మాణం ప్రారంభమైంది. ఒక అంచనా ప్రకారం ఇక్కడ వంద డ్యామ్‌ల నిర్మాణం ప్రారంభించాయి. 450 జల విద్యుత్ ప్రాజెక్టులు నిర్మించాలని ప్రణాళికలు రూపొందించారు. అంటే 12 కిలోమీటర్లకు ఒక ప్రాజెక్టు అన్న మాట. ఈ ప్రాజెక్టుల కోసం చెట్లను నరికి వేయడంతోపాటు, డైనమైట్లు ఉపయోగించి బ్లాస్టింగ్ చేయడం వంటి చర్యలకు పాల్పడుతున్నారు. కొన్ని సంవత్సరాలుగా స్థానికులు, పర్యావరణ వేత్తలు, నిపుణులు ఈ ప్రాజెక్టులకు వ్యతిరేకంగా నిరసన తెలుపుతున్నారు.

సుప్రీంకోర్టు కమిటీ సిఫార్సులు పట్టని ప్రభుత్వాలు

2013లో ఉత్తరాఖండ్‌లో భారీ ఎత్తున వరదలు రావడంతో చోప్రా కమిటీని సుప్రీంకోర్టు నియమించింది. సముద్ర తీరానికి 2,200 మీటర్ల నుంచి 2,500 మీటర్ల ఎత్తులో ఉన్న పేరా గ్లేసియల్ జోన్‌లో ఎటువంటి డ్యామ్‌లు, హైడెల్ ప్రాజెక్టులు నిర్మించవద్దని ఈ కమిటీ పేర్కొంది. ఇప్పటికే చేపట్టిన ప్రాజెక్టులను రద్దు చేయాలని, ఆ ప్రాంత భద్రతకు ఈ చర్యలు అత్యవసరమని తెలిపింది. అయినా ప్రాజెక్టులు కొనసాగుతూనే ఉన్నాయి. వీటితోపాటు పర్యాటక రంగం కోసం నిర్మిస్తున్న ప్రాజెక్టులు కూడా జోషిమఠ్ విధ్వంసానికి కారణమని నిపుణులు చెబుతున్నారు.

న్యాయమూర్తులు ఎన్నికవరు .... అందువల్లే మార్చలేరు !

- కేంద్ర మంత్రి కిరణ్ రిజిజు వ్యాఖ్యలు

న్యూఢిల్లీ : న్యాయమూర్తులు ఎన్నికవరు కాబట్టి వారు ప్రజల సునిశితమైన పరిశీలనను ఎదుర్కొనరని, కానీ ప్రజలు వారిని పరిశీలిస్తూనే వుంటారని, వారిచ్చే తీర్పుల ద్వారా వారిని అంచనా వేస్తారని కేంద్ర న్యాయ శాఖ మంత్రి కిరణ్ రిజిజు సోమవారం వ్యాఖ్యానించారు. న్యాయ వ్యవస్థ, ప్రభుత్వం మధ్య మాటల యుద్ధం జరుగుతున్న వేళ ఇక్కడ తీస్ హజారి కోర్టు కాంప్లెక్స్ నిర్వహించిన రిపబ్లిక్ డే కార్యక్రమంలో మంత్రి ఈ వ్యాఖ్యలు చేశారు. సామాజిక మాధ్యమాల కారణంగా సాధారణ పౌరులు ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తున్నారని, ఆ క్రమంలో ప్రభుత్వం దాడికి గురవుతోందని, ప్రశ్నించబడుతోందని అన్నారు. "ప్రజలు మమ్మల్ని మళ్ళీ ఎన్నుకుంటే, మేం తిరిగి అధికారానికి వస్తాం, లేదంటే ప్రతిపక్షంలో కూర్చుంటాం, ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తామని" అన్నారు. అదే సమయంలో ఒక వ్యక్తి న్యాయమూర్తి అయినట్లైతే, ఆయన ఎన్నికలను ఎదుర్కొనక్కర్లేదని, న్యాయమూర్తులపై బహిరంగ పరిశీలన వుండదని అన్నారు. "ప్రజలు వారిని ఎన్నుకోనందున, వారిని మార్చలేరు, కానీ ప్రజలు మీరేం చూస్తున్నారో చూస్తూనే వుంటారు, మీరు తీర్పులిచ్చే తీరు, పద్ధతి, మీ తీర్పులు ఇలా అన్నీ పరిశీలించబడతాయి. ఇవన్నీ చూస్తున్న ప్రజలు మీపై ఒక అభిప్రాయాన్ని ఏర్పరచుకుంటారనిఅని అన్నారు. ఈ సోషల్ మీడియా యుగంలో ఏదీ ఎవరి నుండీ దాచలేమన్నారు. సోషల్‌మీడియాలో న్యాయమూర్తులపై జరుగుతున్న దాడుల విషయంలో ఏదో ఒకటి చేయాల్సిందిగా భారత ప్రధాన న్యాయమూర్తి తనని కోరారని రిజిజు చెప్పారు. న్యాయమూర్తులపై ఉపయోగిస్తున్న అవమానకరమైన భాషను ఎలా నియంత్రించాలో ఆయన తెలుసుకోవాలనుకుంటున్నారు. న్యాయమూర్తులకు పరిమితులు వుంటాయని, అందువల్ల వారు బహిరంగ వేదికలపై వాదించలేరని అన్నారు. "ఏం చేయాలో నాకు తెలుసు, ధిక్కార నిబంధన వుంది, కానీ పెద్ద సంఖ్యలో ప్రజలు వ్యాఖ్యానిస్తుంటే ఏం చేయగలుగుతాం. రోజూ ప్రభుత్వం విమర్శలను ఎదుర్కొంటూనే వుందని, అలాగే న్యాయమూర్తులు కూడా ఇప్పుడు అదే పరిస్థితి ఎదుర్కొంటున్నారని అన్నారు.

కర్నాటక హిజాబ్ బ్యాన్ సుప్రీం త్రిసభ్య ధర్మాసనం ఏర్పాటు

న్యూఢిల్లీ : కర్నాటక హిజాబ్ నిషేధం కేసు విచారణ త్రిసభ్య ధర్మాసనానికి అప్పగిస్తూ సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి డి.వై.చంద్రచూడ్ ఆదేశాలు జారీచేశారు. హిజాబ్ వివాదంపై దాఖలైన తాజా పిటిషన్ల విచారణ త్రిసభ్య ధర్మాసనానికి ఆయన కేటాయించారు. విద్యా సంస్థల్లో హిజాబ్ ధరించటం తమ హక్కుగా పేర్కొంటూ కర్నాటకకు చెందిన కొంతమంది విద్యార్థులు సుప్రీంకోర్టులో రిట్ పిటిషన్ వేశారు. దీనిపై సోమవారం విచారణ జరిపిన సీజేఐ పై ఉత్తర్వులు జారీచేశారు. హిజాబ్ కేసు పూర్వాపరాలు సీజేఐ ముంగిట పిటిషనర్ల తరపు న్యాయవాది మీనాక్షి అరోరా ప్రస్తావించారు. విద్యా సంస్థల్లో హిజాబ్ ధరించటాన్ని నిషేధిస్తూ కర్నాటక ప్రభుత్వం ఇచ్చిన ఆదేశాలను ఆ రాష్ట్ర హైకోర్టు ఆమోదించింది. దీంతో హైకోర్టు ఉత్తర్వులను సవాల్ చేస్తూ సుప్రీంకోర్టులో పదుల సంఖ్యలో పిటిషన్లు దాఖలయ్యాయి. గత ఏడాది అక్టోబర్‌లో జస్టిస్ హేమంత్ గుప్తా, సుధాంశుధూలియా నేతృత్వంలోని సుప్రీంకోర్టు ద్విసభ్య ధర్మాసనం పిటిషన్లపై విచారణ జరిపింది. సుప్రీంకోర్టు తీర్పు 1:1గా రావటంతో ఈ కేసులో హైకోర్టు ఉత్తర్వులు అమల్లో ఉన్నాయి. రిట్ పిటిషన్లు దాఖలుకావటంతో సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి ముందుకు వచ్చింది.

అండమాన్ దీవులకు పరమవీరచక్ర అవార్డు గ్రహీతల పేర్లు

న్యూఢిల్లీ : నేతాజీ సుభాష్ చంద్రబోస్ జన్మదినాన్ని పురస్కరించుకుని నేతాజీ ద్వీపంలో నిర్మించబోయే జాతీయ స్మారకం మోడల్‌ను ప్రధానమంత్రి నరేంద్ర మోడీ వర్చువల్ విధానంలో ఆవిష్కరించారు. ఇదే కార్యక్రమంలో అండమాన్ నికోబార్ దీవుల్లోని 21 పేరు లేని దీవులకు ప్రధాని నామకరణం చేశారు. ఈ 21 దీవులకు పరమవీరచక్ర పురస్కారాలను అందుకున్న 21 మంది పేర్లను పెట్టారు. ఫ్లయింగ్ ఆఫీసర్ నిర్మల్‌జిత్ సింగ్ శేఖన్, మేజర్ రామస్వామి పరమేశ్వరన్, నాయిబ్ సుబేదార్ బానా సింగ్, కెప్టెన్ విక్రమ్ బాత్రా, మేజర్ సోమనాథ్ శర్మ, సుబేదార్ లాన్స్ నాయక్ కరమ్ సింగ్, సెకండ్ లెఫ్టినెంట్ రామా రఘోబా రాణే, నాయక్ జాదునాథ్ సింగ్, హవల్దార్ పీరూ సింగ్, కెప్టెన్ జీఎస్ సలేరియా, లెఫ్టినెంట్ కల్నల్ ధాన్ సింగ్ తప్పా, సుబేదార్ జోగిందర్ సింగ్, మేజర్ శైతాన్ సింగ్, లెఫ్టినెంట్ మనోజ్ కుమార్ పాండే, మేజర్ సంజయ్ కుమార్, సుబేదార్ మేజర్ యోగేంద్ర సింగ్ యాదవ్, కంపెనీ క్వార్టర్ మాస్టర్ అబ్దుల్ హమీద్, లెఫ్టినెంట్ కల్నల్ ఆర్దేశిర్ బుర్జోరీ తారాపోర్, లాన్స్ నాయక్ ఆల్బర్ట్ ఎక్కా, మేజరల్ హోషియార్ సింగ్, సెకండ్ లెఫ్టినెంట్ అరుణ్ క్షేత్రపాల్‌ల పేర్లను 21 దీవులకు పెట్టారు.

ఆరుగంటల పాటు అంధకారంలో !

- పాకిస్తాన్‌లో విఫలమైన పవర్ గ్రిడ్
- మూడు మూసాల్లోనే రెండోసారి

ఇస్లామాబాద్ : పాకిస్తాన్‌వ్యాప్తంగా గంటల పాటు అంధకారం అలముకుందని ఆ దేశ విద్యుత్ మంత్రిత్వ శాఖ ప్రకటించింది. సోమవారం జాతీయ గ్రిడ్ విఫలమవడంతో ఈ పరిస్థితి తలెత్తింది. లక్షలాదిమంది ప్రజలు అంధకారంలో చిక్కుకున్నారు. గత మూడు మాసాల్లోనే ఇలా జరగడం ఇది రెండవసారి. ఇప్పటికే అధిక రుణాల భారంలో అష్టకష్టాలు పడుతున్న పాకిస్తాన్‌లో మౌలిక వసతుల పరంగా గల బలహీనతను ఈ సంఘటనలు తెలియచేస్తున్నాయి. గ్రిడ్ దక్షణ ప్రాంతంలో అధిక వోల్టేజ్ రావడంతో మొత్తంగా నెట్‌వర్క్ దెబ్బతిందని ఇంధన శాఖ మంత్రి ఖుర్రం దస్తగిర్ మీడియాకు తెలిపారు. దాదాపు ఆరు గంటల పాటు ఫ్యాక్టరీలు, ఆస్పత్రులు, పాఠశాలలన్నీ స్తంభించిపోయాయి. కాగా, సోమవారం రాత్రి సమయానికి పూర్తిగా పరిస్థితి చక్కబడుతుందని ఆశిస్తున్నట్లు మంత్రి చెప్పారు. ప్రస్తుతానికి ఉత్తర ప్రాంతం నుండి దక్షిణ ప్రాంతానికి విద్యుత్ సరఫరాలను పాక్షికంగా పునరుద్ధరించారు. అక్టోబరులో కూడా ఇలానే తీవ్ర స్థాయిలో విద్యుత్ అంతరాయం కలిగింది. కాలం చెల్లిన గ్రిడ్ కారణంగా ఈ పరిస్థితి ఏర్పడుతోందని సీనియర్ మంత్రిత్వ అధికారి వ్యాఖ్యానించారు. 'మొత్తంగా వ్యవస్థలో అంతర్లీనంగా బలహీనత నెలకొంది.' అని ఆయన పేర్కొన్నారు. లోడ్ సెంటర్లకు చాలా దూరంగా జనరేటర్లు వుంటున్నాయి. ట్రాన్స్‌మిషన్ లైన్లు కూడా తగినన్ని లేవని అన్నారు. దేశంలోని ఇతర మౌలిక వసతుల మాదిరిగానే గ్రిడ్‌ను కూడా ఆధునీకరించాల్సిన అవసరముంది. డిమాండ్‌కు తగినట్లుగా పాకిస్తాన్‌లో విద్యుత్ సామర్థ్యం వుంది. అయితే చమురు, గ్యాస్‌లతో నడిచే వద్యుత్ ప్లాంట్లకు వనరులు కరువవుతున్నాయి. విద్యుత్ రంగం తీవ్రంగా రుణాల భారంతో కుదేలైంది. దాంతో మౌలిక వసతులు, విద్యుత్‌లైన్లపై పెట్టుబడులు పెట్టే పరిస్థితి లేదు. ట్రాన్స్‌మిషన్ వసతులను మెరుగుపరచకుండా విద్యుత్ సామర్థ్యాన్ని పెంచుకున్నా ఫలితం లేదని నిపుణులు పేర్కొంటున్నారు.

అర్జెంటీనా పర్యటనలో లూలా

బ్రసీలియా : బ్రెజిల్ అధ్యక్షుడు లూయిజ్ ఇనాసియో లూలా డ సిల్వా అర్జెంటీనా పర్యటనను ప్రారంభించారు. కమ్యూనిటీ ఆఫ్ లాటిన్ అమెరికా మరియు కరేబియన్ స్టేట్స్ (సిఇఎల్‌ఎసి) 7వ సదస్సులో పాల్గొననున్నారు. ఈ ఏడాది జనవరి 1న దేశ అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టిన లూలా డ సిల్వాకు ఆ పదవిలో ఇదే మొదటి అంతర్జాతీయ పర్యటన కావడం విశేషం. అర్జెంటీనాలోని జార్జ్ న్యూబెరీ విమానాశ్రయంలో లూలాకు ఆ దేశ విదేశాంగ మంత్రి శాంటియాగో కెఫిరో స్వాగతం పలికారు. పొరుగుదేశాలతో దౌత్యసంబంధాలను పునరుద్ధరించడంతో పాటు అర్జెంటీనాతో సంబంధాలను మరింత బలోపేతం చేయడంపై లూలా దృష్టి పెట్టినట్లు సమాచారం. అర్జెంటీనా అధ్యక్షులు అల్బెర్టో ఫెర్నాండేజ్, ఉపాధ్యక్షురాలు క్రిస్టినా ఫెర్నాండేజ్ డి కిర్చ్నర్‌లతో సమావేశం కానున్నారు. నెస్టర్ కిర్చ్నర్ గ్యాస్ పైప్‌లైన్‌పై చర్చించనున్నారు. సోమవారం కాసారొసాడాలో లూలా, ఫెర్నాండేజ్‌లు ఇంధన సార్వభౌమాధికారం, ఆర్థిక ఏకీకరణ, రక్షణ, ఆరోగ్యం, సైన్స్, సాంకేతిక, ఆవిష్కరణ, అంటార్కిటిక్ సహకారం కోసం ఒప్పందాలపై సంతకాలు చేశారు. మంగళవారం నిర్వహించనున్న సిఎల్‌ఇసి 7వ సదస్సులో ఇరుదేశాధి నేతలు పాల్గొననున్నారు.

FORM NO.14
{See Regulation 33(2)}

OFFICE OF THE RECOVERY OFFICER-II
DEBTS RECOVERY TRIBUNAL
(Department of Financial Services, Ministry of Finance, Government of India)
Ground & 1st Floor, 31-31-21, Sri Narayana Bhawan,
Sai Baba Street, Dabagardens, Visakhapatnam-530020.

DEMAND NOTICE
(NOTICE UNDER SECTIONS 25 TO 28 OF THE RECOVERY OF DEBTS & BANKRUPTCY ACT, 1993 AND RULE 2 OF SECOND SCHEDULE TO THE INCOME TAX ACT, 1961)

RC/258/2020 **20-12-2022**

Canara Bank, Main Branch, Hindu College High School Campus, Guntur
Versus
M/s. SKT Cotton Traders & Another

To
(CD-1) M/s SKT Cotton Traders, Rep by its Prop Mr Shaik Shajahan, D.No. 20-17-64, Sangadigunta, Guntur.
(CD-2) Mr. Shaik Shajahan, S/o Shaik Adam Shafi, D.No. 20-17-64, Sangadigunta, Jendachettu Street, Guntur.

This is to notify that as per the Recovery Certificate issued in pursuance of orders passed by the Presiding Officer, Debts Recovery Tribunal Vishakhapatnam in **OA/763/2018** an amount of **Rs. 2,25,72,506.75 ps**. (Rupees Two Crore Twenty Five Lakhs Seventy Two Thousand Five Hundred Six And Paise Seventy Five Only) along with pendentellite and future interest @ 12.45 % p.a. with monthly rests from 30/05/2018 till realization and costs has become due against you (Jointly and severally/ Fully/Limited).
2. You are hereby directed to pay the above sum within 15 days of the receipts of the notice, failing which the recovery shall be made in accordance with the Recovery of Debts Due to Banks and Financial Institutions Act, 1993 and Rules there under.
3. You are hereby ordered to declare on an affidavit the particulars of yours assets on or before the next date of hearing.
4. You are hereby ordered to appear before the undersigned on **08/02/2023** at **10:30 a.m**. for further proceedings.
5. In addition to the sum aforesaid you will be liable to pay,
(a) such interest as is payable for the period commencing immediately after this notice of the execution proceedings;
(b) all costs, charges and expenses incurred in respect of the service of this notice and other process that may be taken place for recovering the certificate amount.

Given under my hand and the seal of the Tribunal, on this date: 20/12/2022
(B.N.S.V.S.K. Bangarraju) Recovery Officer-II

FORM NO.14
{See Regulation 33(2)}

OFFICE OF THE RECOVERY OFFICER-II
DEBTS RECOVERY TRIBUNAL
(Department of Financial Services, Ministry of Finance, Government of India)
Ground & 1st Floor, 31-31-21, Sri Narayana Bhawan,
Sai Baba Street, Dabagardens, Visakhapatnam-530020.

DEMAND NOTICE
(NOTICE UNDER SECTIONS 25 TO 28 OF THE RECOVERY OF DEBTS & BANKRUPTCY ACT, 1993 AND RULE 2 OF SECOND SCHEDULE TO THE INCOME TAX ACT, 1961)

RC/164/2020 **11-01-2023**

Canara Bank, Main Branch, Guntur District
Versus
M/s Sri Sri Shanmukha Enterprises & others

To
(CD-1) M/s. Sri Sri Shanmukha Enterprises, Rep by its Prop Maralla Ravindra Reddy, T4, 4th Floor, Munnangi Towers, Ramireddy Nagar at Agraharam, Guntur - 522004.
(CD-2) Sri Maralla Ravindra Reddy, T4, 4th Floor, Munnangi Towers, Ramireddy Nagar at Agraharam, Guntur-522004.
(CD-3) Smt P Santha Kumari, W/o Eswara Rao, D.No.4-37/2, Enikepadu Village, Hamlet of Narakullapadu, Amaravathi Mandal, Guntur District.

This is to notify that as per the Recovery Certificate issued in pursuance of orders passed by the Presiding Officer, Debts Recovery Tribunal Vishakhapatnam in **OA/725/2018** an amount of **Rs.66,93,240/-** (Rupees Sixty Six Lakhs Ninety Three Thousand Two Hundred Forty Only) along with pendentellite and future interest @ 11.70% p.a. with monthly rests from 30/05/2018 till realization and costs has become due against you (Jointly and severally/ Fully/Limited).
2. You are hereby directed to pay the above sum within 15 days of the receipts of the notice, failing which the recovery shall be made in accordance with the Recovery of Debts Due to Banks and Financial Institutions Act, 1993 and Rules there under.
3. You are hereby ordered to declare on an affidavit the particulars of yours assets on or before the next date of hearing.
4. You are hereby ordered to appear before the undersigned on **22/02/2023** at **10:30 a.m**. for further proceedings.
5. In addition to the sum aforesaid you will be liable to pay,
(a) such interest as is payable for the period commencing immediately after this notice of the execution proceedings;
(b) all costs, charges and expenses incurred in respect of the service of this notice and other process that may be taken place for recovering the certificate amount.

Given under my hand and the seal of the Tribunal, on this date: 11/01/2023
(B.N.S.V.S.K. Bangarraju) Recovery Officer-II

FORM NO.14
{See Regulation 33(2)}

OFFICE OF THE RECOVERY OFFICER-II
DEBTS RECOVERY TRIBUNAL
(Department of Financial Services, Ministry of Finance, Government of India)
Ground & 1st Floor, 31-31-21, Sri Narayana Bhawan,
Sai Baba Street, Dabagardens, Visakhapatnam-530020.

DEMAND NOTICE
(NOTICE UNDER SECTIONS 25 TO 28 OF THE RECOVERY OF DEBTS & BANKRUPTCY ACT, 1993 AND RULE 2 OF SECOND SCHEDULE TO THE INCOME TAX ACT, 1961)

RC/1008/2019 **04-01-2023**

Canara Bank, Main Branch, Hindu College High School Campus, Guntur
Versus
M/s. Lakshmi Sai Cotton & Others

To
(CD-1) M/s. Lakshmi Sai Cotton, Prop: Kalangi Ramesh Babu, D.No. 9-10-145/1, KRB Complex, Devisettivari Street, Kothapeta, Guntur District.
(CD-2) Sri Kalangi Ramesh Babu, S/o Pulla Rao (late), G-5, Sai Krupa Towers, 6th Line, Cobalt Peta, Near ESI Hospital, Guntur District.
(CD-3) Smt. Kalangi Vijaya Sree, W/o Kalangi Ramesh Babu, G-5, Sai Krupa Towers, 6th Line, Cobalt Peta, Near ESI Hospital, Guntur District

This is to notify that as per the Recovery Certificate issued in pursuance of orders passed by the Presiding Officer, Debts Recovery Tribunal Vishakhapatnam in **OA/586/2018** an amount of **Rs.2,14,85,557/- (Rupees Two Crore Fourteen Lakh Eighty Five Thousand Five Hundred Fifty Seven Only)** along with pendentellite and future interest @ 13.40 % p.a. with monthly rests from 11/04/2018 till realization and costs has become due against you (Jointly and severally/ Fully/Limited).
2. You are hereby directed to pay the above sum within 15 days of the receipts of the notice, failing which the recovery shall be made in accordance with the Recovery of Debts Due to Banks and Financial Institutions Act, 1993 and Rules there under.
3. You are hereby ordered to declare on an affidavit the particulars of yours assets on or before the next date of hearing.
4. You are hereby ordered to appear before the undersigned on **15/02/2023 at 10:30 a.m**. for further proceedings.
5. In addition to the sum aforesaid you will be liable to pay,
(a) such interest as is payable for the period commencing immediately after this notice of the execution proceedings;
(b) all costs, charges and expenses incurred in respect of the service of this notice and other process that may be taken place for recovering the certificate amount.

Given under my hand and the seal of the Tribunal, on this date: 04/01/2023
(B.N.S.V.S.K. Bangarraju) Recovery Officer-II

FORM NO.14
{See Regulation 33(2)}

OFFICE OF THE RECOVERY OFFICER-II
DEBTS RECOVERY TRIBUNAL
(Department of Financial Services, Ministry of Finance, Government of India)
Ground & 1st Floor, 31-31-21, Sri Narayana Bhawan,
Sai Baba Street, Dabagardens, Visakhapatnam-530020.

DEMAND NOTICE
(NOTICE UNDER SECTIONS 25 TO 28 OF THE RECOVERY OF DEBTS & BANKRUPTCY ACT, 1993 AND RULE 2 OF SECOND SCHEDULE TO THE INCOME TAX ACT, 1961)

RC/352/2019 **30-11-2022**

Canara Bank, Main Branch, Guntur District
Versus
M/s. Yegineni Constructions & Others

To
(CD-1) M/s Yegineni Constructions, Rep. by its Managing Partner Mr. Yegineni Srinivasulu, 7-6-333/5, 3/3, Vasantharayapuram, Donka Road, Guntur District
(CD-2) Sri. Yegineni Srinivasulu, S/o Musalaiah, D.No.7-6-333/5, 3/3, Vasantharayapuram, Donka Road, Guntur District.
(CD-3) Smt. Yegineni Lakshmi, W/o Srinivaas, D.No. 7-6-333/5, 3/3, Vasantharayapuram, Donka Road, Guntur District.
(CD-4) Sri Thiriveedhi Chenna Kesavulu, 7-6-333/5, 3/3, Vasantharayapuram, Donka Road, Guntur District.

This is to notify that as per the Recovery Certificate issued in pursuance of orders passed by the Presiding Officer, Debts Recovery Tribunal Vishakhapatnam in **OA/1040/2017** an amount of **Rs.1,64,09,131/-** along with future interest @ 11.70% p.a. with monthly rests minus Rs.89,19,900/-(as per PS Memo dt: 12.06.2019) from 15/11/2017 till realization and costs has become due against you (Jointly and severally/ Fully/Limited).
2. You are hereby directed to pay the above sum within 15 days of the receipts of the notice, failing which the recovery shall be made in accordance with the Recovery of Debts Due to Banks and Financial Institutions Act, 1993 and Rules there under.
3. You are hereby ordered to declare on an affidavit the particulars of yours assets on or before the next date of hearing.
4. You are hereby ordered to appear before the undersigned on **01/02/2023 at 10:30 a.m**. for further proceedings.
5. In addition to the sum aforesaid you will be liable to pay,
(a) such interest as is payable for the period commencing immediately after this notice of the execution proceedings;
(b) all costs, charges and expenses incurred in respect of the service of this notice and other process that may be taken place for recovering the certificate amount.

Given under my hand and the seal of the Tribunal, on this date: 30/11/2022
(B.N.S.V.S.K. Bangarraju) Recovery Officer

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము
స్పెషల్ కలక్టరు (భూసేకరణ) వారి కార్యాలయము, పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు, రాజమహేంద్రవరం

Ref No. C1/240/2021 **ఫారం నెం.VII** **ది.13-01-2023**

(2013వ సంవత్సరం 30వ చట్టం వలన భూసేకరణ, పునరావాసం, పున:స్థాపనలో న్యాయపరమైన నష్టపరిహారం పొందే హక్కు పారదర్శకత చట్టంలో సెక్షన్ 19(1) మరియు ఆంధ్రప్రదేశ్ నియమావళి 2014లో రూల్ 25, సబ్ రూల్(1) ననుసరించి)

రూఢీ ప్రకటన

ఈ క్రింది షెడ్యూలులో నిర్దిష్టపరిచిన **ఏలూరు జిల్లా, కుక్కునూరు మండలం, రామచంద్రాపురం** గ్రామము నందలి ప్రజా ప్రయోజనమునకై అనగా కాంటూర్ + 41.15 పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు ముంపునకు గురయ్యే ఇల్లు మరియు చెట్లు, కట్టడములు, తదితరములను సేకరించవలెనని స్పెషల్ కలెక్టర్ (భూసేకరణ), పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు, రాజమహేంద్రవరం వారు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము భావించినందున, 2013వ సంవత్సరము, 30వ చట్టంలోని 15వ విభాగం ననుసరించి సంబంధిత వ్యక్తుల నుంచి వచ్చిన అభ్యంతరములపై విచారణ జరిపిన పిమ్మట స్పెషల్ కలెక్టర్ (భూసేకరణ), పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు, రాజమహేంద్రవరం వారు సంతృప్తి చెంది ఈ దిగువ షెడ్యూలు దాఖలా ఇళ్లు తదితరములను ప్రజా ప్రయోజనాల నిమిత్తం భూసేకరణ గావించుటకు నిర్ణయించినారు. మరియు భూసేకరణ కోరిన సంస్థ వారు అవసరమగు బడ్జెట్ నిధులను ఆర్థిక సంవత్సరం 2017-18 నకు సమకూర్చినారు. ఈ క్రింది రూఢీ ప్రకటన 2013వ సంవత్సరం 30వ చట్టంలోని 19(1) విభాగం ననుసరించి చేయబడినది.

రూఢీ ప్రకటన

స్పెషల్ కలెక్టర్ (భూసేకరణ), పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు, రాజమహేంద్రవరం వారు 2013వ సంవత్సరం 30వ చట్టంలోని 19(1) విభాగం ననుసరించి ఈ దిగువ నుదహరించిన షెడ్యూలు దాఖలా కట్టడములు, చెట్లు తదితరములను ప్రజా ప్రయోజనమునకై అనగా పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు కొరకు అవసరమైనవని ఇందుమూలంగా ప్రకటన చేసియున్నారు.

షెడ్యూలు

గ్రామం: రామచంద్రాపురం **మండలం: కుక్కునూరు**

వరుస సం	రి.సర్వే. నెం.	రైతు పేరు, తండ్రి/భర్త పేరు	భూమి	డోర్ నెం.	విస్తీర్ణం (Sq.ft)	అందుగల కట్టడము	అందుగల చెట్ల వివరములు
1	గ్రామ కంఠం	ములకచెర్ల శ్రీను తండ్రి సత్యనారాయణ	మెరక	5-06/1	736.13044	ఆర్ సి సి రూఫ్, సి సి ఫ్లోరింగ్, వుడ్ వర్క్, ఏసీ/షీట్, ఏసీ షెడ్ టాయ్లెట్, తాచ్డ్ పోర్టికో,, బోరు-1, బాత్రూమ్	మునగ -1, జామ-2, మామిడి-2, కొబ్బరి మొక్కలు-5
2	గ్రామ కంఠం	ములకచర్ల రామారావు తండ్రి వెంకయ్య ములకచర్ల కిషోర్	మెరక	4-11	847.12	ఏసీ/జిఐ షీట్ రూఫ్, అటక, కబ్బోర్డ్, ఏసీ/జిఐ షీట్ పోర్టికో రూఫ్, టాయ్లెట్, తాటకుల పశువుల పాక, బోరు -1	మునగ-1, మామిడి-1, జామ-3, నేరేడు-1
3	గ్రామ కంఠం	కనకం సత్యనారాయణ తండ్రి మర్ధియ	మెరక	1-80/2	334.87	ఏసీ/జిఐ షీట్ రూఫ్, అటక, టేకు చెక్క	---
4	గ్రామ కంఠం	కడమటి ప్రకాష్ రావు తండ్రి లోవరాజు కోడమతి దుర్గా సందీప్	మెరక	4-100/2	904.06	ఏసీ/జిఐ షీట్ రూఫ్, సి సి ఫ్లోరింగ్, బాత్ రూమ్, సెప్టిక్ ట్యాంక్, తాచ్డ్ షీట్ రూఫ్ పోర్టికో, తాచ్డ్ షీట్ రూఫ్ కిచెన్	మామిడి-4, సీతాఫలం-5
5	గ్రామ కంఠం	కందమతి అనిల్ కుమార్ తండ్రి ప్రకాష్ రావు	మెరక	4/10083	199.03	తాచ్డ్ రూఫ్, మట్టిగోడలు, సెప్టిక్ నుయ్యి,	నిమ్మ-1, మామిడి-1, జామ-1,
6	గ్రామ కంఠం	మర్సకట్ల రాంబాబు తండ్రి నారాయణ	మెరక	4-100/2	562.10	ఏసీ/జిఐ షీట్ రూఫ్, ఏసీ/జిఐ షీట్ పోర్టికో రూఫ్, టాయ్లెట్	జీన్నె చెట్టు-1, మామిడి-1, జామ-1, వేప-1, బొప్పాయి-4, నారింజ చెట్టు -1
7	గ్రామ కంఠం	కోటగిరి సత్యనారాయణ తండ్రి రంగారావు	మెరక	4-94	766.18	ఏసీ/జిఐ షీట్ రూఫ్, టేకు చెక్క, ఏసీ/జిఐ షీట్ పోర్టికో రూఫ్, టాయ్ లెట్, పశువుల పాక, ప్రహరీ గోడ.E&W సైడ్, ప్రహరీ గోడ.E&W సైడ్ 1.50 గేటు, గేటు	తాడి -3,ఉసిరి-2, నిమ్మ-2, సపోటా-1 , మామిడి -4, తాడి-3
8	గ్రామ కంఠం	కోటగిరి ప్రతాప్ తండ్రి సత్యనారాయణ	మెరక	4-94/1	1026.91	మంగుళూరు టైల్డ్ రూఫ్, టేకు చెక్క, కబ్బోర్డులు, హై బేస్మెట్, చెక్క మిద్దె, AC టాయ్లెట్, సెప్టిక్ ట్యాంక్,ఏసీ/జిఐ షీట్ రూఫ్, విత్తౌట్ గోడలు, బోరు-1	మామిడి-1
9	గ్రామ కంఠం	కోటగిరి నవీన్ తండ్రి సత్యనారాయణ	మెరక	5-23	986.3	మంగుళూరు టైల్డ్ రూఫ్, ఎక్స్టానల్ ఫ్లోరింగ్, హై బేస్మెట్, టేకు చెక్క, ఎక్స్టా CC ఫ్లోరింగ్, ఏసీ/జిఐ షీట్ పోర్టికో రూఫ్, ఏసీ/జిఐ షీట్ పోర్టికో రూఫ్, నుయ్యి-1	నిమ్మ-1
10	గ్రామ కంఠం	వేముల వెంకటేశ్వర రావు తండ్రి సుబ్బారావు	మెరక	4-97	420.22	తాచ్డ్ రూఫ్, మట్టిగోడలు, కసురిన అటక, తాచ్డ్ రూఫ్	---
11	గ్రామ కంఠం	తాండ్ర శ్రీనివాస్ రావు తండ్రి పాపారావు	మెరక	4-2	677.08	తాచ్డ్ రూఫ్, మట్టిగోడలు, ధాన్యపు నిల్వ, పశువుల పాక, కసురిన అటక, RCC రూఫ్ టాయ్లెట్స్, బావి-1	జామ-1, చింత -1, కొబ్బరి చెట్లు-2, తాడి-5
12	గ్రామ కంఠం	చెనుపల్లి పద్మావతి భర్త సత్యం	మెరక	5-26	43.056	తాచ్డ్ రూఫ్, చెక్క అటక, చెక్కపని, మట్టి గోడలు	మామిడి-1,
13	గ్రామ కంఠం	సన్నెపల్లి నాగేశ్వరరావు తండ్రి సత్యం	మెరక	8-38	736.257	ఆర్.సి.సి రూఫ్, సి.సి.ఫ్లోర్, చెక్క పని, ఏసీ షెడ్ తో గోడలు, ఏసీ షెడ్ మరుగు దొడ్డి, సి.సి.ఫ్లోర్, తాచ్డ్ షెడ్, నుయ్యి-1	వేప-1, బొప్పాయి-1, జామ-1, చింత-1, తాడి-1
14	గ్రామ కంఠం	సన్నెపల్లి సుబ్బారావు తండ్రి సత్యం సన్నెపల్లి వెంకట సాయి కుమార్	మెరక	5-4	474.47544	ఏసీ/జిఐ షీట్ రూఫ్, ఏసీ మరుగు దొడ్డి, సెప్టిక్ ట్యాంక్	చింత-3, తాడి-12
15	గ్రామ కంఠం	తాండ్ర సరోజినీ భర్త వెంకటేశ్వరరావు	మెరక	5-4/2	96.88	ఏసీ/జిఐ షీట్ రూఫ్	జామ-1, నిమ్మ-1,
16	గ్రామ కంఠం గ్రామ కంఠం	పొనుగుపాటి జయమ్మ భర్త సత్యం	మెరక	4/99	419.796 566.273	ఆర్.సి.సి రూఫ్, సి.సి.ఫ్లోర్, చెక్క పని, తాటకుల షెడ్ ఆర్.సి.సి రూఫ్, సి.సి.ఫ్లోర్, చెక్క పని, ఏసీ/జిఐ షీట్ పోర్టికో రూఫ్, మరుగు దొడ్డి, సెప్టిక్ ట్యాంక్	కొబ్బరి -2, తాడి-8, చింత-1, జామ-1
17	గ్రామ కంఠం	కాకులమై రాజేశ్వరి భర్త బతుకయ్య	మెరక	5-3	387.50	తాచ్డ్ రూఫ్, మట్టిగోడలు	---
18	గ్రామ కంఠం	కోటగిరి వెంకటేశ్వరరావు తండ్రి రంగారావు	మెరక	5-3/1	203.12	ఏసీ/జిఐ షీట్ రూఫ్	---
19	గ్రామ కంఠం	మేడవరపు రంగారావు తండ్రి నరసింహారావు మేడవరపు అనిల్ కుమార్ మేడవరపు వినీల్ కుమార్	మెరక	5-2/2	419.79	ఏసీ/జిఐ షీట్ రూఫ్ మట్టిగోడలు, సి.సి ఫ్లోరింగ్, ఏసీ మరుగుదొడ్డి, సెప్టిక్ ట్యాంక్, తాటిఆకుల పశువుల పాక, బావి	జామయిల్-3
20	గ్రామ కంఠం	మేడవరపు నరసింహారావు తండ్రి సత్యనారాయణ	మెరక	5-2	861.12	ఏసీ/జిఐ షీట్ రూఫ్, ఎక్స్టానల్ ఫ్లోరింగ్, చెక్క అటక, ఏసీ/జిఐ షీట్ రూఫ్, మరుగుదొడ్డి, బోరు-1	వేప-3, కొబ్బరి-2, తాడి-20 , సీతాఫలం-2, మామిడి-1, నిమ్మ-1, జామ-1,
21	గ్రామ కంఠం	చెనుపల్లి నారాయణమ్మ తండ్రి రంగయ్య	మెరక	5-2	96.88	ఏసీ/జిఐ షీట్ రూఫ్	వేప -2
22	గ్రామ కంఠం	మలకచర్ల అప్పారావు తండ్రి వెంకయ్య ములగచర్ల సరిత	మెరక	5-4/2	226.04	తాచ్డ్ రూఫ్, చెక్క అటక, చెక్క పని, మట్టి గోడలు, బాత్రూమ్, పశువుల పాక	ఎర్రచందనం చెట్టు-1, వేప-1, నిమ్మ-1
23	గ్రామ కంఠం	బాలుమురి కృష్ణార్జున రావు తండ్రి పాపారావు	మెరక	4-99	1953.35	ఏసీ/జిఐ షీట్ రూఫ్, ఏసీ/జిఐ షీట్ రూఫ్, ఎక్స్టానల్ ఫ్లోరింగ్, ఎక్స్టానల్ ఫ్లోరింగ్, మంగుళూర్ టైల్డ్, టేకు చెక్క, అటక, ధాన్యపు నిల్వ, మరుగుదొడ్డి, బావి-1, ట్రాక్టర్ షెడ్-1, ఇనుపగేటు	---
24	గ్రామ కంఠం	బాలుమురి శ్రీకాంత్ తండ్రి కృష్ణార్జునరావు	మెరక	4-99	437.55	ఏసీ/జిఐ షీట్ రూఫ్, ఎక్స్టానల్ ఫ్లోరింగ్, ఏసీ షెడ్ మరుగుదొడ్డి, పశువుల తాటి ఆకుల పాక	---
25	గ్రామ కంఠం	బాలుమురి కాంతమ్మ తండ్రి పాపారావు	మెరక	4-92/2	279.86	ఏసీ/జిఐ షీట్ రూఫ్, ఎక్స్టానల్ ఫ్లోరింగ్	వేప-1, తాడి-50, చింత-12, మామిడి-2,మ జామ-2, దబ్బ-1, సపోటా-1,
26	గ్రామ కంఠం	మల్లెల ప్రవీణ్ తండ్రి నారాయణ	మెరక	4-98	460.70	ఏసీ/జిఐ షీట్ రూఫ్, టేకు చెక్క, ఏసీ షీట్ పోర్టికో, బావి-1, బాత్రూమ్, బోరు	సీతాఫలం-4, తాడి-50, కొబ్బరి-2, చింత-4, జామ-1 , మామిడి చెట్లు-2
27	గ్రామ కంఠం	మల్లెల సుశీల భర్త నారాయణ	మెరక	4-98	460.70	ఏసీ/జిఐ షీట్ రూఫ్, టేకు చెక్క, ఏసీ షీట్ పోర్టికో	---
28	గ్రామ కంఠం	మాదవరపు గోవర్ధనమ్మ భర్త నారాయణ	మెరక	4-98	153.28	ఏసీ/జిఐ షీట్ రూఫ్,తాచ్డ్	---
29	గ్రామ కంఠం	వేముల సామ్రాజ్యం భర్త నాగేశ్వరరావు వేముల మౌనిక	మెరక	5-16	212.37	ఏసీ/జిఐ షీట్ రూఫ్, చెక్క పని, అటక, ఏసీ షీట్, మరుగుదొడ్డి, సెప్టిక్ ట్యాంక్	---
30	గ్రామ కంఠం	మేడవరపు ఝాన్సీ భర్త రాము మేడవరపు ముకేష్	మెరక	5-5	560.589	తాచ్డ్ రూఫ్,చెక్క అటక, చెక్కపని, మట్టిగోడలు, మరుగుదొడ్డి , బోరు-1	కొబ్బరి-2, సపోటా-1, మామిడి-4, నిమ్మ-2, తాడి-10, చింత-10, కొబ్బరి-5 ,వద్ల గిరిజ -1, జామయిల్-3
31	గ్రామ కంఠం	కాకునూరి వెంకట రావు తండ్రి అయ్యన్న	మెరక	5-5/1	24.219	తాచ్డ్ రూఫ్, చెక్క అటక, చెక్కపని, మట్టిగోడలు	దబ్బ చెట్టు-1, జామ-2, సీతాఫలం-6
32	గ్రామ కంఠం	కాకునూరి సత్యనారాయణ తండ్రి అయ్యన్న	మెరక	1-5/2	669.2	ఏసీ/జిఐ షీట్ రూఫ్, ఎక్స్టానల్ ఫ్లోరింగ్, ఎక్స్టానల్ ఫ్లోరింగ్, మరుగుదొడ్డి,బోరు-1, పశువుల షెడ్, ఫ్లోరింగ్	వేప-3, గానుగ-2, చీమ చెట్లు-2, జమాయిల్-2, సుబాబుల్-15, తాడి-20, సీతాఫలం-5, చింత-5
33	గ్రామ కంఠం	కాకునూరి శివకుమారి భర్త సత్యనారాయణ	మెరక	5-7/1	1434.82	మంగుళూర్ టైల్డ్ రూఫ్, టేకు చెక్క, చెక్క అటక, సి.సి. ఫ్లోరింగ్, ఏసీ/జిఐ షీట్ రూఫ్, సి.సి. ఫ్లోరింగ్, సి.సి. ఫ్లోరింగ్, కిచెన్ ఏసీ షెడ్	కొబ్బరి-3, మామిడి-3,
34	గ్రామ కంఠం	కాకునూరి హరిబాబు తండ్రి సత్యనారాయణ	మెరక	5-7	267.92	ఏసీ/జిఐ షీట్ రూఫ్, ధాన్యపు నిల్వ	కొబ్బరి-2, చింత-10, మామిడి-3, సపోటా-1, గిరిజ-1, తాడి-20
35	గ్రామ కంఠం	కాకునూరి రామరావు తండ్రి అయ్యన్న	మెరక	5-5	839.59	ఏసీ/జిఐ షీట్ రూఫ్, చెక్క పని, అటక, ఏసీ/జిఐ షీట్ రూఫ్, ఎక్స్టానల్ ఫ్లోరింగ్, ఎక్స్టానల్ ఫ్లోరింగ్, మరుగు దొడ్డి,బోరు, పశువుల పాక	జమాయిల్ చెట్లు -30
36	గ్రామ కంఠం	కాకునూరి సుధీర్ తండ్రి రామారావు	మెరక	3-8/2	890.39	ఏసీ/జిఐ షీట్ రూఫ్,చెక్క పని, అటక, ఏసీ/జిఐ షీట్ రూఫ్,ఎక్స్టానల్ ఫ్లోరింగ్, వడ్ల గరిస-1	నిమ్మ-2, చింత-10, కొబ్బరి-2, తాడి-10, వేప-2,
37	గ్రామ కంఠం	కాకునూరి సునీల్ తండ్రి రామారావు	మెరక	5-7	376.74	ఏసీ/జిఐ షీట్ రూఫ్, చెక్క పని, మట్టి గోడలు	---
38	గ్రామ కంఠం	మల్లారెడ్డి వరాలమ్మ భర రామారావు	మెరక	2-98	103.334	తాచ్డ్ రూఫ్, చెక్క అటక, మట్టిగోడలు	మామిడి-2,
39	గ్రామ కంఠం గ్రామ కంఠం	మల్లారెడ్డి శ్రీనివాస్ తండ్రి రామారావు మల్లా రెడ్డి వివేక్	మెరక మెరక	5-09/a 5-90/1	523.13	తాచ్డ్ రూఫ్, చెక్క అటక, చెక్క పని, మట్టి గోడలు, సి.సి. ఫ్లోరింగ్ ,మరుగుదొడ్డి, సెప్టిక్ ట్యాంక్, బోరు, పశువుల షెడ్, ఫ్లోరింగ్	నిమ్మ-1, తాడి-3, దానిమ్మ-1, సీతాఫలం-1, చింత-15,
40	గ్రామ కంఠం గ్రామ కంఠం	కట్టేబోయిన తిరుపతమ్మ భర్త లక్ష్మణ్ కట్టెబోయిన కార్తీక	మెరక మెరక	1-80	443.073	తాచ్డ్ రూఫ్, చెక్క అటక, చెక్క పని, మట్టి గోడలు , తాటకుల వంటగది, బోరు, బాత్రూమ్, పశువుల పాక	చింత-1, జామ-1, సీతాఫలం-1, మామిడి-1, నిమ్మ-1, వేప-3, కొబ్బరి-2,
41	గ్రామ కంఠం	బొమ్మన శంకర్ తండ్రి అప్పారావు	మెరక	1-80/1	1582.84	ఏసీ/జిఐ షీట్ రూఫ్ , ఎక్టెర్నల్ ఫ్లోరింగ్ , చక్క పని , ఏసి /జిఐ షీట్ ఫోర్తిక్ , మరుగు దొడ్డు	జామ-1, నిమ్మ-1, సపోటా-1, మామిడి-2, సీతాఫలం-1, వేప-1, తాడి-1
42	గ్రామ కంఠం	కాకాని పున్నయ్య తండ్రి పెద సాయిబు	మెరక	3-49	244.128	రూఫ్, చక్క అటక , చక్క పని , మట్టి గోడలు , వంట గది	జామ-2, సీతాఫలం-1,
43	గ్రామ కంఠం గ్రామ కంఠం గ్రామ కంఠం	కాకాని రమణయ్య తండ్రి పెద సాయిబు కాకాని శివాజీ కాకాని జ్యోతి	మెరక మెరక మెరక	2-48	167.185	ఆర్సిసి రూఫ్ , మరుగు దొడ్డు , తాటాకు వంట గది	సుబాబులు-2, జామ-2, నిమ్మ-1,
44	గ్రామ కంఠం	కాకాని వెంకటయ్య తండ్రి పెద సాయిబు	మెరక	2-49	348.85604	రూఫ్ , చక్క అటక , చక్క పని , మట్టి గోడలు , తాటాకు వంట గది , మరుగు దొడ్డు , సెప్టిక్ టాంక్	వేప-1 , సీతాఫలం-1, జామ-1, చింత-1, సుబాబులు-1
45	గ్రామ కంఠం గ్రామ కంఠం	కాకాని మల్లయ్య తండ్రి పెద సాయిబు కాకాని అశోక్	మెరక	1-1	406.868	రూఫ్ , చక్క అటక , కప్ బోయర్డ్స్ చక్క పని , వంట గది , గ్రైన్ స్టోర్ , పశువుల పాక	గానుగా-1, సపోటా-1
46	గ్రామ కంఠం	కాకాని శ్రీను తండ్రి మల్లయ్య	మెరక	1-100	178.248	రూఫ్ , చక్క అటక , చెక్క పని, మట్టి గోడలు , పోర్టికో	---
47	గ్రామ కంఠం గ్రామ కంఠం	మరుపాక ముత్తయ్య తండ్రి పీరయ్య మరపాక వీరబాబు	మెరక మెరక	2-52	550.04	రూఫ్ , చక్క అటక , చక్క పని , మట్టి గోడలు , తాటాకు వంట గది , గ్రైన్ స్టోర్ , పశువుల పాక , తాటాకు పోటికో	జామ-2, చింత-1, నిమ్మ-2, తాడి-3, వేప-1, మామిడి-1, బొప్పాయ్యి-2
48	గ్రామ కంఠం	మరుపాక పుల్లయ్య తండ్రి పీరయ్య	మెరక	2-53	356.288	రూఫ్ ,చక్క అటక , చక్క పని , రేకుల షెడ్ తో మరుగు దొడ్డు , గ్రైన్ స్టోర్ 2*2	తాడి-4, చింత-1, నిమ్మ-1, మామిడి-1
49	గ్రామ కంఠం	మురుపాక ఈశ్వరయ్య తండ్రి పుల్లయ్య	మెరక	2-54	193.98	తాటాకు ఇల్లు , తాటాకు ఇల్లు, వడ్ల గరిస, పశువుల పాక, మరుగుదొడ్డి	జామ-1, సీతాఫలం-1, తాడి-3, మామిడి-1,
50	గ్రామ కంఠం	కాకాని కృష్ణ తండ్రి పెద్ద సాయిబు కాకాని కుమార స్వామి	మెరక	2-54	398.48	మంగుళూరు టైలెడ్ రూఫ్ , ఎక్టెర్నల్ ఫ్లోరింగ్ , రేకుల షెడ్ తో మరుగు దొడ్డు , పెప్టిక్ గోడ , తాటాకు రూఫ్	జామ-3, నిమ్మ-1
51	గ్రామ కంఠం	మరుపాక జయమ్మ భర్త ముక్కయ్య	మెరక	2-54/1	103.334	తాటాకు రూఫ్ , చక్క అటక , చక్క పని , మట్టి గోడలు	జామ-1, తాడి-2
52	గ్రామ కంఠం	కాకాని ఈశ్వరయ్య తండ్రి లక్ష్మణయ్య	మెరక	4-44	295.32	మంగోలోరే టైలెడ్ రూఫ్ , చక్క అటక , చక్క పని , మిద్ద్, సెప్టిక్ నుయ్యి , మరుగు దొడ్డు	తాడి-3,గానుగా-2,
53	గ్రామ కంఠం	గడ్డం చుక్కమ్మ భర్త రాములు	మెరక	2-47	67.28	తాటాకు ఇల్లు , చక్క అటక , చక్క పని , మట్టి గోడలు	నిమ్మ-1, తాడి-2, గానుగ-1
54	గ్రామ కంఠం	మరుపాక పొత్తయ్య తండ్రి పుల్లయ్య	మెరక	2-46	317.75	మంగోలోరే టైలెడ్ రూఫ్ , చక్క అటక , చక్క పని , వంట గది , సెప్టిక్ నుయ్యి , మరుగు దొడ్డు	చింత-1,జామ-2, నిమ్మ-1
55	గ్రామ కంఠం	మరపక గంగా భవాని భర్త రమేశ్	మెరక	2-46	135.41	తాటాకు ఇల్లు , చక్క అటక , చక్క పని , మట్టి గోడలు	---
56	గ్రామ కంఠం గ్రామ కంఠం	కొక్కెరపాటి మంగయ్య తండ్రి అప్పయ్య కొక్కరపాటి శివ	మెరక మెరక	4-41	775.76	మంగలోరే టైలెడ్ రూఫ్ , చక్క అటక , చక్క పని , రేకుల షెడ్ పోర్తికో , రేకుల షెడ్ పోర్తికో , సెప్టిక్ నుయ్యి, రేకుల షెడ్ తో మరుగు దొడ్డు , గ్రైన్ స్టోర్	నిమ్మ-1, జామ-1, మునగ-1
57	గ్రామ కంఠం	మరుపాక వెంకటమ్మ భర్త పప్పయ్య	మెరక	2-44	200.86	మంగలోరే టైలెడ్ రూఫ్ , చక్క అటక , చక్క పని	జామ-1
58	గ్రామ కంఠం	మరుపాక ఈశ్వరమ్మ భర్త వెంక్కయ్య	మెరక	2-43	292.35	మంగలోరే టైలెడ్ రూఫ్ , చక్క అటక , చక్క పని , మట్టి గోడలు , తాటాకు వంట గది	మామిడి-1, జామ-1
59	గ్రామ కంఠం	కాకని దుర్గమ్మ భర్త వెంకటయ్య	మెరక	2-41	150.7	తాటాకు ఇల్లు , చక్క అటక , చక్క పని , మట్టి గోడలు	కరివేపాకు-1,
60	గ్రామ కంఠం	కాకని శ్రీను తండ్రి దుర్గయ్య	మెరక	2-41	309.36	మంగలోరే టైలెడ్ , చక్క అటక , చక్క పని , మట్టి గోడలు , సెప్టిక్ నుయ్యి, రేకుల షెడ్ తో మరుగు దొడ్డు , పశువుల పాక	జామయిల్-1
61	గ్రామ కంఠం	కాకాని రాంబాబు తండ్రి దుర్గయ్య	మెరక	4-36	390.08736	టేకు చక్క , కప్ బోయర్డ్స్ , రేకుల షెడ్ పోర్తికో , రేకుల షీట్ మరుగు దొడ్డు	---
62	గ్రామ కంఠం	కనీతి వెంకయ్య తండ్రి పోద్దయ్య	మెరక	2-84	269.10	తాటాకు ఇల్లు , చక్క అటక , చక్క పని , మట్టి గోడలు	తాడి-1, జామ-1
63	గ్రామ కంఠం	కణితి వెంకమ్మ భర్త వెంకయ్య	మెరక	2-401	185.679	తాటాకు ఇల్లు , చక్క అటక , చక్క పని , మట్టి గోడలు , తాటాకు పోర్తికో	
64	గ్రామ కంఠం	కణితి బుజాబ్జ రావు తండ్రి వెంకయ్య	మెరక	1-00	229.596	తాటాకు రూఫ్, చక్క అటక , చక్క పని , మట్టి గోడలు , తాటాకు పోర్తికో , రేకుల షెడ్ తో మరుగు దొడ్డు	---
65	గ్రామ కంఠం	కణితి కంతారావు తండ్రి వెంకయ్య	మెరక	4-19	163.613	తాటాకు రూఫ్ , చక్క అటక , చక్క పని , మట్టి గోడలు	---
66	గ్రామ కంఠం	వేల్పుల సాయి తండ్రి సుబ్బయ్య	మెరక	2-81	425.08	మంగుళూర్ టైల్డ్ రూఫ్, చక్క అటక , చక్క పని , మట్టి గోడలు , గ్రైన్ స్టోరేజ్ 5.80 డిఒ , తాటాకు వంట గది	---
67	గ్రామ కంఠం	మరపక వెంకన్న తండ్రి నాగయ్య	మెరక	4-32	411.3	మంగుళూర్ టైల్డ్ రూఫ్, చక్క అటక , చక్క పని , తాటాకు పోర్తికో , తాటాకు వంట గది , రేకుల షెడ్ తో మరుగు దొడ్డు	జామయిల్-6, మామిడి-1
68	గ్రామ కంఠం	గుర్రం నాగమణి భర్త నరసయ్య	మెరక	2-78	341.44	మంగుళూర్ టైల్డ్ రూఫ్, చక్క అటక , చక్క పని , రేకుల షెడ్ తో మరుగు దొడ్డు , తాటాకు వంట గది	జామ-1
69	గ్రామ కంఠం	కాకాని వెంకటేష్ తండ్రి ముత్తయ్య	మెరక	2-38	253.17	మంగుళూర్ టైల్డ్ రూఫ్, చక్క అటక , చక్క పని, వడ్ల గరిస	మామిడి-1, తాడి-1, నిమ్మ-2
70	గ్రామ కంఠం	కాకాని ముత్యాల రావు తండ్రి బక్కయ్య	మెరక	1-11	305.27	మంగుళూర్ టైల్డ్ రూఫ్, చక్క అటక , చక్క పని , గ్రైన్ స్టోరేజ్ , ఎక్టర్ ఫ్లోరింగ్ , రేకుల షెడ్ తో మరుగు దొడ్డు	జామ-1,
71	గ్రామ కంఠం	కాకాని చిన్న బక్కయ్య తండ్రి ముత్తయ్య	మెరక	3-39	256.61	తాటాకు ఇల్లు , చక్క అటక , చక్క పని , మట్టి గోడలు , పశువుల పాక	---
72	గ్రామ కంఠం	కాకాని పుల్లమ్మ	మెరక	2/33	253.17	మంగుళూర్ టైల్డ్ రూఫ్, చక్క అటక , చక్క పని	
73	గ్రామ కంఠం	మరపక గంగయ్య తండ్రి అప్పయ్య	మెరక	2-65	242.19	తాటాకు ఇల్లు , చక్క అటక , చక్క పని , మట్టి గోడలు , తాటాకు పోర్తికో	---
74	గ్రామ కంఠం	మరపక వెంకటేశ్వలు తండ్రి గంగయ్య	మెరక	4-25	446.92	మంగుళూర్ టైల్డ్ రూఫ్, చక్క అటక , చక్క పని , సెప్టిక్ నుయ్యి, రేకుల షెడ్ తో మరుగు దొడ్డు , పశువుల పాక	కొబ్బరి-1
75	గ్రామ కంఠం	మరపక దుర్గా రావు తండ్రి వెంకటేశ్వలు	మెరక	4-25	1152.9626	రేకుల షెడ్ రూఫ్ , చక్క అటక , టేకు చక్క , గ్రైన్ స్టోరేజ్ 5.80 డియ , పశువుల పాక	
76	గ్రామ కంఠం గ్రామ కంఠం	మరపక రామ రావు తండ్రి గంగయ్య మరపక కిషోర్ మరపాక సాయి బబొ	మెరక మెరక	2-30	473.62	మంగుళూర్ టైల్డ్ రూఫ్, చక్క అటక , చక్క పని , తాటాకు వంట గది , పశువుల పాక, మరుగుదొడ్డి, గరిస	నిమ్మ-1, తాడి-2
77	గ్రామ కంఠం	కాకాని కృష్ణ తండ్రి నరసయ్య	మెరక	2-18	361.68	మంగుళూర్ టైల్డ్ రూఫ్, చక్క అటక , చక్క పని , తాటాకు గ్రైన్ స్టోరేజ్ , రేకుల షెడ్ తో మరుగు దొడ్డు	---
78	గ్రామ కంఠం	బోడపాటి రమేశ్ తండ్రి దుర్గాయ్య	మెరక	2-44	113.022	తాటాకు ఇల్లు , చక్క అటక , చక్క పని , మట్టి గోడలు	సుబాబు-3,
79	గ్రామ కంఠం	బోడపాటి దుర్గమ్మ భర్త ముత్తయ్య	మెరక	2-28	483.64	మంగుళూర్ టైల్డ్ రూఫ్, చక్క అటక , చక్క పని , తాటాకు వంట గది , రేకుల షెడ్ తో మరుగు దొడ్డు , గ్రైన్ స్టోర్	---
80	గ్రామ కంఠం గ్రామ కంఠం గ్రామ కంఠం	బోడపాటి వెంకటయ్య తండ్రి ముత్తయ్య బడపతి సాయి ప్రశాంతి బడపతి శ్రీను	మెరక మెరక మెరక	2-27	247.14	మంగుళూర్ టైల్డ్ రూఫ్, చక్క అటక , చక్క పని	---
81	గ్రామ కంఠం	కాటూరి రమాదేవి భర్త భాస్కర్ రావు	మెరక	155-13	119.373	తాటాకు రూఫ్ , చక్క అటక , చక్క పని , మట్టి గోడలు , తాటాకు వంట గది	జామాయిల్-2, చింత-1
82	గ్రామ కంఠం	కాకాని దుర్గా రావు తండ్రి ముత్తయ్య	మెరక	4-18	349.83	తాటాకు రూఫ్ , చక్క అటక , చక్క పని , మట్టి గోడలు , రేకుల షెడ్ తో మరుగు దొడ్డు	గానుగా-1, నిమ్మ-1,
83	గ్రామ కంఠం	కాకాని శేఖర్ తండ్రి చిన్న సాయిబు	మెరక	2-53	591.16	మంగుళూర్ టైల్డ్ రూఫ్, చక్క అటక , చక్క పని , తాటాకు వంట గది , గ్రైన్ స్టోర్, వడ్ల గరిస, బాత్రూమ్	మామిడి-1, జామ-1, నిమ్మ-1, సీతాఫలం-1,
84	గ్రామ కంఠం గ్రామ కంఠం	కాకాని బాబు తండ్రి చిన్న సాయిబు కాకాని ముత్తమ్మ	మెరక మెరక	2-93	300.21	మంగుళూర్ టైల్డ్ రూఫ్, చక్క అటక , రేకుల షెడ్ తో మరుగు దొడ్డు	నిమ్మ-1, జామ-2
85	గ్రామ కంఠం	కొక్కెరపాటి సుమలత భర్త వినోద్	మెరక	2-60	129.168	తాటాకు రూఫ్ , చక్క అటక , చక్క పని , మట్టి గోడలు	---
86	గ్రామ కంఠం	మరపక సాయిబు తండ్రి గంగయ్య	మెరక	2-32	340.36	మంగుళూర్ టైల్డ్ రూఫ్, చక్క అటక , చక్క పని , తాటాకు వంట గది, మరుగుదొడ్డి	జామ-1
87	గ్రామ కంఠం	కాకాని తిరుపతి రావు తండ్రి వెంకన్న	మెరక	4-14	96.876	తాటాకు రూఫ్ , చక్క అటక , చక్క పని , మట్టి గోడలు	---
88	గ్రామ కంఠం	కాకాని కొండ బాబు తండ్రి వెంకన్న	మెరక	4-14	253.169	తాటాకు రూఫ్ , చక్క అటక , మట్టి గోడలు	---
89	గ్రామ కంఠం	మరపక రామ రావు తండ్రి నరసయ్య	మెరక	2-14/2	370.28	మంగుళూర్ టైల్డ్ రూఫ్, చక్క అటక , చక్క పని , తాటాకు పోర్తికో , రేకుల షెడ్ తో మరుగు దొడ్డు	
90	గ్రామ కంఠం	మరకపక కొమరయ్య తండ్రి ముత్తయ్య	మెరక	5-12	355.858	తాటాకు రూఫ్ , చక్క అటక , చక్క పని , మట్టి గోడలు , రేకుల షెడ్ తో మరుగు దొడ్డు	---
91	గ్రామ కంఠం గ్రామ కంఠం	మరపక చిట్టిమ్మ భర్త కృష్ణ	మెరక మెరక	1-14/1	295.8 253.17	మంగుళూర్ టైల్డ్ రూఫ్, చక్క అటక , టేకు చక్క , రేకుల షెడ్ తో మరుగు దొడ్డు మంగోలోరే టైలెడ్ రూఫ్ , చక్క అటక , చక్క పని	మామిడి-1, జామ-1 ---
92	గ్రామ కంఠం	కాకాని పున్నమ్మ తండ్రి పెద బక్కయ్య	మెరక	2-14	317.54	మంగుళూర్ టైల్డ్ రూఫ్, చక్క అటక, ఇల్లుకాల గోడలు , తాటాకు పోర్తికో	జామాయిల్-1
93	గ్రామ కంఠం	ముక్కలపల్లి నాగేశ్వ రావు తండ్రి రోసాయ్య	మెరక	4-9	699.2288	రేకుల షెడ్ రూఫ్ , అటక , టేకు చక్క , ఎక్టెర్నల్ ఫ్లోరింగ్ , తాటాకు వంట గది, రేకుల షెడ్ తో మరుగు దొడ్డు, రేకుళ షెడ్ పోర్తికో	మామిడి-1
94	గ్రామ కంఠం	కాకాని రాఘువులు తండ్రి గున్నయ్య	మెరక	4-8	408.6	మంగుళూర్ టైల్డ్ రూఫ్, చక్క అటక , చక్క పని , తాటాకు వంట గది , రేకుల షెడ్ తో మరుగు దొడ్డు	వేప-1, చింత-1 ,
95	గ్రామ కంఠం గ్రామ కంఠం	కాకాని నాగయ్య తండ్రి గున్నయ్య కాకాని రాజేంద్ర శ్రీను	మెరక	4-7	597.94	మంగుళూర్ టైల్డ్ రూఫ్, చక్క అటక , చక్క పని , తాటాకు వంట గది , రేకుల షెడ్ తో మరుగు దొడ్డు , మంగుళూర్ టైల్డ్ రూఫ్	చింత-1
96	గ్రామ కంఠం	కాకాని రాంబాబు తండ్రి గంగా రాజు	మెరక	4-5	621.729	తాటాకు ఇల్లు , చక్క అటక, చక్క పని , పశువుల పాక , తాటాకు పోర్తికో , రేకుల షెడ్ తో మరుగు దొడ్డు	కొబ్బరి చెట్లు-2, పనస-1, సపోటా-1, మామిడి-1
97	గ్రామ కంఠం	మర్రాపాక రంగయ్య తండ్రి నరసయ్య	మెరక	2-3	1092.87	తాటాకు రూఫ్ , చక్క అటక , చక్క పని , పశువుల పాక , తాటాకు పోర్తికో , రేకుల షెడ్ తో మరుగు దొడ్డు , గ్రైన్ స్టోర్	వేప-1, మునగ-1, సీతాఫలం-1, జామాయిల్-7

తరువాయి 7 లో

పులివెందుల్లో సిబిఐ అధికారులు

ప్రజాశక్తి- పులివెందుల టౌన్, హైదరాబాద్ బ్యూరో

మాజీ మంత్రి వైఎస్ వివేకానందరెడ్డి హత్య కేసులో సిబిఐ అధికారులు సోమవారం పులివెందులకు వచ్చారు. పట్టణంలోని కడప పార్లమెంట్ సభ్యులు వైఎస్ అవినాష్‌రెడ్డి, ఆయన తండ్రి వైఎస్ భాస్కర్‌రెడ్డి నివాసం, వైసిపి కార్యాలయ పరిసర ప్రాంతాల్లో పరిశీలించారు. ఈ కేసులో అవినాష్ రెడ్డికి సిబిఐ నోటీసులు జారీ చేసింది. ఈ కేసు దర్యాప్తునకు మంగళవారం హైదరాబాద్‌లోని సిబిఐ కార్యాలయంలో విచారణకు హాజరు కావాలని ఈ నోటీసుల్లో సిబిఐ పేర్కొంది. వివేకా హత్య జరిగి మూడున్నర సంవత్సరాలు దాటినా కేసు దర్యాప్తు ఇంకా కొనసాగుతూనే ఉంది. సుప్రీంకోర్టు ఈ కేసును తెలంగాణ రాష్ట్రానికి అప్పగించిన తరువాత మొదటిసారిగా సిబిఐ అధికారులు పులివెందులకు రావడంతో ప్రాధాన్యత సంతరించుకుంది. ఈ కేసుకు సంబంధించి వైఎస్ వివేకా కుమార్తె సునీత, అనుమానితుడుగా అరెస్టు అయిన శివశంకర్‌రెడ్డి భార్య తులసమ్మ కోర్టులో పిటిషన్లు వేసిన విషయం తెలిసిందే. కేసు తెలంగాణకు బదిలీ అయ్యాక మొదటిసారిగా సిబిఐ అధికారులు వైఎస్ అవినాష్‌రెడ్డి నివాసం, వైసిపి కార్యాలయ పరిసర ప్రాంతాల్లో పరిశీలించడం, విచారణకు హాజరు కావాలని నోటీసులు జారీ చేయడం ప్రాధాన్యత సంతరించుకుంది.

నీతి అయోగ్ వచ్చాక ప్లాన్, సబ్‌ప్లాన్‌లు లేవు : జూపూడి

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

కేంద్ర ప్రభుత్వం ప్రణాళిక సంఘం స్థానంలో నీతి అయోగ్ ఏర్పాటు చేశాక బడ్జెట్లలో ప్లాన్, సబ్‌ప్లాన్ అన్న పదాలే లేవని రాష్ట్ర ప్రభుత్వ సామాజిక న్యాయ సలహాదారు జూపూడి ప్రభాకర్‌రావు అన్నారు. అయినా రాష్ట్ర ప్రభుత్వం ఎస్‌సిఎస్‌టి సబ్‌ప్లాన్‌ను పొడిగిస్తూ ఉత్తర్వులు ఇచ్చిందని పేర్కొన్నారు. సోమవారం వైసిపి కేంద్ర కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడారు. రాష్ట్రంలోని ప్రజాస్వామ్యవాదులంతా గర్వపడేలా విజయవాడలో 125 అడుగుల అంబేద్కర్ విగ్రహాన్ని పెడుతున్నామన్నారు.

ఉద్యోగ భద్రత కల్పించాల్సిందే

- కనీస వేతనాలు అమలు చేయాలి
- 108 ఉద్యోగుల నిరసన దీక్షలు

కర్నూలులో దీక్షలను ప్రారంభించి మాట్లాడుతున్న సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు గౌస్ దేశాయ్

ప్రజాశక్తి-యంత్రాంగం

ఉద్యోగ భద్రత కల్పించాలని, కనీస వేతనాలు అమలు చేయాలని డిమాండ్ చేస్తూ 108 కాంట్రాక్ట్ ఎంప్లాయీస్ యూనియన్ (సిఐటియు) ఆధ్వర్యంలో ఉద్యోగులు పలుచోట్ల నిరసన దీక్షలు చేపట్టారు. 108 ఉద్యోగులను వైద్య శాఖలో విలీనం చేయాలని, ఎనిమిది గంటల పని విధానం అమలు చేయాలని, వేతనాలు పెంచాలని, 108 సర్వీసులు ప్రభుత్వమే నిర్వహించాలని నినాదాలు చేశారు. ఉద్యోగులపై వేధింపులు, తొలగింపులు అరికట్టాలని డిమాండ్ చేశారు. పిఎఫ్, ఇఎస్ఐ విషయంలో చెల్లించాల్సిన కాంట్రాక్టర్ వాటాను, ఉద్యోగుల వాటా రెండూ కలిపి ఉద్యోగుల జీతాల నుండే మినహాయించడం దారుణమన్నారు. తమ సమస్యలను పరిష్కరించకుంటే ఆందోళనను ఉధృతం చేస్తామని హెచ్చరించారు. కర్నూలు ధర్నా చౌక్‌లో దీక్షలను సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు గౌస్ దేశాయ్ ప్రారంభించారు. రాష్ట్ర వ్యాప్తంగా 108 సంస్థలో పనిచేస్తున్న కాంట్రాక్టు, అవుట్ సోర్సింగ్ ఉద్యోగులకు పని భద్రత కల్పించి రెగ్యులర్ చేయాలని డిమాండ్ చేశారు. ఏలూరు కలెక్టరేట్ వద్ద ఆందోళనలో యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు కె.మృత్యుంజయరావు పాల్గొన్నారు. ఉద్యోగుల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని కోరారు. ఒంగోలులో దీక్షలను ఆర్‌టిసి ఎస్‌డబ్ల్యుఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం.అయ్యప్పరెడ్డి ప్రారంభించి మాట్లాడుతూ అరబిందో యాజమాన్యం 108 ఉద్యోగులకు కనీస వేతనాలు అమలు చేయాలని డిమాండ్ చేశారు.

గుంటూరు కలెక్టరేట్ ఎదుట రిలే దీక్షలను కాంట్రాక్ట్, అవుట్ సోర్సింగ్ ఉద్యోగుల జెఎసి సెక్రెటరీ జనరల్ బి.ముత్యాలరావు ప్రారంభించారు. దీక్షలకు ఆలిండియా రోడ్ ట్రాన్స్‌పోర్ట్ వర్కర్స్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు నన్నపనేని శివాజీ, సిఐటియు నాయకులు మద్దతు తెలిపారు. విశాఖలోని జివిఎంసి గాంధీ విగ్రహం వద్ద, చిత్తూరు కలెక్టరేట్ వద్ద రిలే నిరాహార దీక్షలు చేపట్టారు. తూర్పుగోదావరి జిల్లా రాజమహేంద్రవరంలోని కలెక్టరేట్ వద్ద ధర్నా నిర్వహించారు. శ్రీకాకుళం కలెక్టరేట్ వద్ద 108 సిబ్బంది చేపట్టిన రిలే నిరాహార దీక్షలు సోమవారం మూడో రోజూ కొనసాగాయి. జడ్‌పి సమావేశ మందిరంలో నిర్వహించిన స్పందన కార్యక్రమంలో కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు.

యుఎస్‌లో భారత టెకీలకు గడ్డుకాలం

- కోల్పోతున్న ఉద్యోగాలు
- కొత్త జాబ్‌ల కోసం తంటాలు
- దగ్గర పడుతున్న వీసా గడువు

న్యూఢిల్లీ : అమెరికాలో పని చేస్తున్న భారత టెకీలు తీవ్ర ఆందోళనలో ఉన్నారు. అక్కడి ఐటి కంపెనీలు వరుసగా ఉద్యోగులను తొలగించడం వారిని తీవ్ర వేదనకు గురి చేస్తుందని వాషింగ్టన్ పోస్ట్ ఓ కథనాన్ని ప్రచురించింది. యుఎస్‌లో ఉద్యోగాలు పోగొట్టుకున్న భారతీయుల పరిస్థితి వర్ణనాతీంగా ఉందని ఇందులో పేర్కొంది. ఆ దేశంలో పని చేస్తున్న వేలాది మంది భారతీయ ఐటి ఉద్యోగులు ఉద్వాసనకు గురైతున్నారు. ఇప్పటికే తొలగింపులకు గురైన వారు తీవ్ర ఆందోళనలో ఉండగా.. ఉన్న ఉద్యోగులు ఎప్పుడు తమను ఇంటికి పంపుతారో అనే భయాందోళనలో గడుపుతున్నారు. ఆర్థిక అనిశ్చిత్తుల నేపథ్యంలో ఖర్చులను తగ్గించుకునేందుకు అమెరికాలోని టెక్ కంపెనీలు కోతలకు దిగిన విషయం తెలిసిందే. గూగుల్, మైక్రోసాఫ్ట్, ఫేస్‌బుక్, అమెజాన్ లాంటి దిగ్గజ సంస్థలు సహా అనేక టెక్ కంపెనీలు ఇటీవల వేలాది మంది ఉద్యోగులను ఇంటికి పంపిస్తున్నాయి. గతేడాది నవంబరు నుంచి ఇప్పటివరకు దాదాపు 2లక్షల మంది ఐటి సిబ్బంది ఉద్యోగాలు కోల్పోయారని అంచనా. ఇందులో 30 నుంచి 40శాతం మంది భారత ఐటి నిపుణులే కావడం గమనార్హం. వీరిలో మెజార్టీ ఉద్యోగులు హెచ్-1బి, ఎల్1 వీసాలతో అమెరికాలో నివసిస్తున్నారు. దీంతో అమెరికాలో ఉండటానికి వీరంతా కొత్త ఉద్యోగాల కోసం వేట ప్రారంభించారు. గడువులోగా కొత్త ఉద్యోగం వెతుక్కోవాలి.. లేదా వీసా స్టేటస్‌ను మార్చుకోవాల్సి ఉంటుంది. భారత టెకీల పరిస్థితి దారుణంగా ఉందని, చాలా కష్టంగా గడుస్తోందని ఉద్యోగులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారని వాషింగ్టన్ పోస్ట్ తెలిపింది. "ముఖ్యంగా హెచ్-1బి వీసాదారులకు మరిన్ని సవాళ్లు ఎదురవుతున్నాయి. వీరు విధుల నుంచి తొలగిపోయిన 60 రోజుల్లోగా కొత్త ఉద్యోగాన్ని సంపాదించాలి. అలాంటి వీసాదారులకు టెక్ కంపెనీలు కొన్ని మినహాయింపులు ఇస్తే బాగుంటుంది. ప్రస్తుతం ఉద్యోగ మార్కెట్లో ఉన్న సమస్యల కారణంగా వీరి వీసా రద్దు తేదీని కొన్ని నెలలు పొడిగించాలి." అని సిలికాన్ వ్యాలీకి చెందిన ఔత్సాహికవేత్త అజయ్ జైన్ భుటోరియా పేర్కొన్నారు

ధర్నాలో ప్రసంగిస్తున్న వి.రాంభూపాల్

544-డి రోడ్డు నిర్వాసితుల ధర్నా

- 2023 ధరల ప్రకారం పరిహారం చెల్లించాలని డిమాండ్

ప్రజాశక్తి- అనంతపురం కలెక్టరేట్

544-డి జాతీయ రహదారి విస్తరణలో భాగంగా భూములు, ఇళ్లు కోల్పోతున్న తమకు 2023 ధరల ప్రకారం పరిహారం చెల్లించాలని డిమాండ్ చేస్తూ సోమవారం అనంతపురం కలెక్టరేట్ వద్ద నిర్వాసితులు ధర్నా చేశారు. 544 డి రోడ్డు నిర్వాసితుల సంఘం, రైతు సంఘం ఆధ్వర్యాన ఈ కార్యక్రమం చేపట్టారు. భూ నిర్వాసితుల సంఘం అధ్యక్షులు వి.శివారెడ్డి అధ్యక్షతన నిర్వహించిన ధర్నాలో ఎపి రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు వి.రాంభూపాల్, ఎపి రైతు సంఘం జిల్లా కార్యదర్శి ఆర్.చంద్రశేఖర్‌రెడ్డి, ఎపి కౌలు రైతుల సంఘం జిల్లా కార్యదర్శి ఎం.బాలరంగయ్య, కెవిపిఎస్ రాష్ట్ర అధ్యక్షులు ఓ.నల్లప్ప మాట్లాడుతూ... 544 డి జాతీయ రహదారి అనంతపురంలోని పాములాయి నుంచి గుంటూరు వరకు 417 కిలో మీటర్ల మేర నిర్మాణ జరుగుతోందని తెలిపారు. ఇందులో భాగంగా అనంతపురం జిల్లాలో భోగసముద్రం వరకు 69 కిలోమీటర్ల మేర జరుగుతున్న రోడ్డు నిర్మాణంలో 65 ఎకరాల భూమి, 400 ఇళ్లను ప్రజలు నష్టపోతున్నారని పేర్కొన్నారు. ఈ పనుల కోసం 2017లో నోటిఫికేషన్ విడుదల చేసిందన్నారు. 2019లో భూములు, ఇళ్లకు నష్టపరిహారం ప్రకటించి చెల్లించలేదని తెలిపారు. ప్రస్తుతం 2019 నాటి ధరల ప్రకారం పరిహారం ఇస్తామంటూ ప్రభుత్వం ప్రకటించడం విడ్డూరంగా ఉందన్నారు. 2019లో సెంటు భూమి రూ.60 వేలు ఉండేదని, ఇప్పుడు రూ.3 లక్షలకుపైబడి పెరిగిందని తెలిపారు. పెరిగిన ధరలను పరిగణలోకి తీసుకోకుండా పాత ధరలతోనే పరిహారం ఇస్తామనడం సరికాదన్నారు. అధికారులు, ప్రభుత్వం దీనిని గుర్తించి రోడ్డు విస్తరణలో ఇళ్లు, భూములు కోల్పోయిన ప్రజలకు 2023 ధరల ప్రకారం న్యాయమైన నష్టపరిహారం చెల్లించాకే పనులు చేపట్టాలని డిమాండ్ చేశారు. పరిహారంతో పాటు ఐదు సెంట్ల స్థలం ఇచ్చి ప్రభుత్వమే ఇళ్లు నిర్మించి ఇవ్వాలని కోరారు. అనంతరం ఆర్‌డిఓ మధుసూదన్‌కు వినతిపత్రం అందజేశారు. సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి న్యాయం జరిగే విధంగా చర్యలు తీకుంటామని ఆయన హామీ ఇచ్చారు.

జి - 20 పేరిట చెంచులపై దౌర్జన్యం సరికాదు

- సిఎస్‌కు కేంద్ర ప్రభుత్వ మాజీ కార్యదర్శి ఇఎఎస్.శర్మ లేఖ

ప్రజాశక్తి - ఎంవిపి.కాలనీ (విశాఖపట్నం)

విశాఖలో మార్చి నెలలో జరిగే జి - 20 సమావేశాలకు హాజరయ్యే ప్రతినిధులను ఆకట్టుకునేందుకు ప్రభుత్వం విశాఖలోని ఎఎస్ఆర్.నగర్‌లో ఉంటున్న చెంచులను తరిమికొట్టాలని చూడడం, దౌర్జన్యాలకు దిగడం సరికాదని కేంద్ర ప్రభుత్వ మాజీ కార్యదర్శి ఇఎఎస్.శర్మ పేర్కొన్నారు. ఈ మేరకు ఆయన సోమవారం ఎపి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డాక్టర్ కెఎస్.జవహర్ రెడ్డికి లేఖ రాశారు. విఐపిలు నగరానికి వచ్చినప్పుడల్లా పేద కుటుంబాలను నిర్దాక్షిణ్యంగా తరిమికొట్టడం దారుణమని పేర్కొన్నారు. ఇది ఒక రకంగా మానవ హక్కుల ఉల్లంఘనే అవుతుందని తెలిపారు. ఇప్పటికైనా ప్రభుత్వం తీరు మార్చుకుని చెంచులు, పేదలను ఇబ్బందులకు గురి చేయొద్దని కోరారు.

